[illegible]
ప్రవేశ సం.
తేది



THE
Heroes of - -
- - Vidyanagar.

PART I.

BY

SEERIPI ANJANEYULU
Telugu Pandit
Govt Secondary & Training School for Women,
&
Secretary, Upadhyaya Panditha Parishath, *for Anantapur Dt.*
ANANTAPUR.

---

with a preface by
BRAHMASREE
PRAYAGA VENKATARAMA SASTRULU GARU,
Telugu Pandit
Ceded Districts College, Anantapur.

5781

Published by
Vijnanavallika Grandhamala
ANANTAPUR.
1928.

Printed at Sri 'Sadhana' Press- Anantapur.

All rights Reserved] PRICE As. 12.

—• పీఠిక •—

నే నింతవఱకుఁ బ్రాథమిక మాధ్యమికోన్నత పాఠశాలలలోని క్రిందిఫారముల బాలకుల నుద్దేశించి, పెక్కు-జీవితచరిత్రముల నాంధ్రభాషలో సులభశైలిని వ్రాసితిని. అందు కాళిదాసుచరిత్ర, కబీరుదాసు చరిత్ర, గౌతమబుద్ధ చరిత్ర యిట్టివి కొన్ని. వానిలో ముద్రితములయిన వన్నియుఁ జెన్నపుర బర్మా పఠనీయ గ్రంథ నిర్ణాయక సంఘము (Madras Burma Text Book Committee)ల వారిచేఁ బఠ్య పుస్తకములుగ నామోదింపఁబడి, విరివిగ వ్యాప్తిలో నున్నవి. గ్రంథ నిర్ణాయకసభలవారియు నాంధ్రపండితులయు నీ యమూదరాతిశయమే, నైదాఱు ఫారముల బాలకుల కుపకరించు చరిత్రములఁగూడ రచియింపవలయునను నుత్సాహము నాకుఁ గల్గించినది.

౧౪–౧౫ శతాబ్దములలో దక్షిణదేశ మంతయు నాక్రమించి, తత్సామ్రాజ్యము నాదర్శప్రాయములగు పద్ధతులపై జగత్ప్రసిద్ధిగఁ బాలించిన, బుక్క-రాయ దేవరాయ నరసింహరాయ కృష్ణరాయాది మహాసమ్రాట్టులయు, వారిసామ్రాజ్యమును ముంచివేయు నుద్దేశమున నెడయిడక వెల్లువచున్న శాత్రవ మహావాహిని ననేకశతాబ్దముల కాలమునకుఁ బమరాష్ట్రులు నాల్గు చెరుగుల యానలనే యడ్డగించి, జాతీయ[illegible] - ము

స్వాతంత్ర్యమును దేశగౌరవమును గాపాడుటకై నెత్తుటి వఱదలను నెలార్చి, విద్యానగరమున కాత్మార్పణము గావించిన వీరయోధులును, నట్టివారి ప్రతిభాభాగ్యులగు విద్యారణ్యులవంటి మహామంత్రిశేఖరులును మున్నగు మహాపురుషులును, పెద్దనాది కవిపుంగవులయుం బవిత్ర చరిత్రములు, మీయందరకు తెలుసుకొనుట కోరదగినవి; కాని యవి నాటకోచితముగావు. అట్టి దేశోద్ధారకుల చరిత్రములను మనవిద్యార్థుల కను వగుభాషలో వ్రాసియియ్యనిలోపము, మన కుండేకిలదు. నే నిది గుర్తించి తెలుగు పుష్పమంజరులఁ గూర్చి భాషా సేవను పాదసన్నిధి నుంచుచున్నాఁడను.

ఇంకను. విద్యానగరసామ్రాజ్యమునకు ఉపరూ-పముగనుండిన 'కుంజరకోన'కు (ఆనెగొందికి) సంబం-ధించిన నవలకు మూలపురుషులయొక్క కథాంశములను, విద్యానగర నిర్మాణమునకు మూలములు తెల్లిగోటలు వృత్తాంతము ననుక వెలసిన రెండున్నర శతాబ్దములకాలపు సామ్రాజ్య విశేషములను, సమగ్రముగను-సంగ్రహముగను, యువకుల మనోదర్పణమునఁ బ్రతిబింబింపఁజేయుటకై, రమారమి యాఱువందలయొక్క చరిత్ర నిరంతరభాగములలోఁ, బాడెత్రింపఁగురు మహాసామ్రాట్టుల పవిత్ర జీవితముల యందు దిద్దిచ్చి, తుదిదాఁక విశుద్ధమైన యాకర్షకమగు శైలినే పాటింపఁజూచితిని. నాయీప్రయత్న మెంత వఱకు ఫలకారియైనదో కనుఁగొనవలసినపని మహాశీయు

లకు వదలిపెట్టుచున్నాఁడను. దీని నుదారభావమునఁ బరిశీలించి యుపోద్ఘాతము వ్రాసియొసఁగిన, బ్రహ్మశ్రీ ప్రయాగ వేంకటరామశాస్త్రులవారియెడఁ గడుఁ గృతజ్ఞుఁడనై యున్నాఁడను.

ఈనాపరిశ్రమ మాంధ్రవిద్యార్థిప్రపంచము నెడఁ గొంతవఱకైనఁ బ్రయోజనకారియగునేని నాయుద్దేశము నాంధ్రదేశ పండితలోకము ఫలవంతముగ నొనర్చునుగాకయని విశ్వసించుచున్నాను.

గ్రంథకర్త.

విషయసూచిక :—

—ప్రథమభాగము—

ఉపోద్ఘాతము V
తళ్ళాప్పుఁపట్టి VIII
౧. జంబుకేశ్వరుఁడు. ౩
౨. మొదటి హరిహరుఁడు ౧౭
౩. మొదటి బుక్కరాయఁడు ౪౧
౪. రెండవ హరిహరరాయఁడు ౬౧
౫. రెండవ బుక్కరాయఁడు ౮౧
౬. రెండవ దేవరాయఁడు ౮౩

శ్రీ

ఉపోద్ఘాతము.

విద్యానగర సామ్రాజ్యమువంటి గొప్పరాజ్యపుఁజరిత్ర యిప్పటిదాఁక యాంధ్రలోకమున కర్పింపబడి. విజయనగరచరిత్రము నింతకుముందుఁ బలువురు బహుభాషల-యందు రచియించియున్నారు; కాని, విషయవిపులముల-య్యు నందుఁ బెక్కు లన్యభాషానిబద్ధము లగుటంబట్టి తెలుఁగువారల కందఱకు నందుబాటునందు లేకున్నవి. కొన్ని చాలనఱకు రచయితల యూహాకల్పితములగుట నాకాశహర్మ్యము లనఁదగియున్నవి. ఇంకఁగొన్ని పక్ష-పాత నీరదావృతములయి సత్యచంద్రికా ప్రసారమున కెడమీయకున్నవి. ఇట్టి లోపముల కొఱఁతల నెల్ల నీ చరి-త్రము తొలఁగించుచున్న దనుట యథార్థకథనము.

శ్రీయుతులు సాహిత్యసరస్వతి సీరిపి ఆంజనేయులు గారు సమగ్రముగు సామగ్రిని సేకరించి సందిగ్ధవిషయముల పట్ల సునిశితమగు తమ హేతువాదశక్తి నుపయోగించి, యుక్తియుక్తముగ సిద్ధాంతముల నేర్పఱచుచు రసోత్త-రమగు నట్టిచరిత్రమును రచించిరి. ఇయ్యది సామా-న్య దేశచరిత్రములవలె రాజకీయ సంస్థలు, యుద్ధకారణములు, యుద్ధములు, యుద్ధరంగములు, పాల్గొన్న సైన్యములు, నాయుద్ధముల కాలములు, తత్పర్యవ-

యములు మున్నగువానిని మాత్రము వర్ణింపక, విద్యానగర సామ్రాజ్యమును బాలించిన రాజవంశ చతుష్టయమునందలి యొక్కొక్క వీరవరుని కాలమున సామ్రాజ్యమునందు గల్గిన విశేష విషయములు, ఒక్కొక్క వీరవరేణ్యుని విక్రమ విలసితములు, సాహస కార్యములు, విద్యాప్రోత్సాహము, స్వాతంత్ర్య రక్షణము, స్వార్థత్యాగము మున్నగు సద్గుణగణముల వెల్లడించుచున్నది.

'మహాపురుషుల జీవితములును, దేశచరిత్రములును పరస్పరావలంబనములు' ని యభిజ్ఞులు వచింతురు. ఈ సూత్రము ననుసరించి శ్రీ ఆంజనేయులుగారు విద్యానగర వీరుల చరిత్రములతో సామ్రాజ్య చరిత్రమును సంశోధించి యతిహ్రస్వముగ నీ చరిత్రమును సంతరించిరి. దేశాభివృద్ధికి స్వదేశవీరుల చరిత్రముల పఠన మత్యావశ్యకము. జపాను మున్నగు నితర దేశములందెల్ల స్వదేశ వీర చరిత్రములు విద్యార్థుల కాదినుండియు నభ్యసనీయములగ నుండును. మొన్న మొన్న శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు 'ఆంధ్రవీరుల చరిత్రము' రచించు నంతవరకు నాంధ్రదేశవీరుల సమాచారమే యాంధ్రులలో ననేకులకుఁ దెలియకుండె ననుట సత్యదూరము కాదు. స్వదేశ వీరవిక్రమ విలసితంబులగు నిట్టి పుస్తకములను జదివించుటచే నాంధ్రవిద్యార్థుల మనముల నూతనోత్తేజము గలుగఁగలదనుటకు సందియము లేదు.

ఒక్క చిరవరుస పరిశోధించుటయేకాక, ఆయాయి రాజేంద్రుల కాలమున విలసిల్లిన పండితులయు, కవులయు, చరిత్రములు నిందు మనోహరముగ వివరింపఁబడియున్నవి. విద్యానగర సామ్రాజ్య కర్ణాట చక్రవర్తుల చరిత్రమును రచించి ప్రఖ్యాతివహించిన ఒక్క నవపైకము చేర్చుటయు నైజము.

ఇందలి భాష సలక్షణమై, మార్జితమై, సుమనోహరమై, జాతీయములతో నిండి, గంగాప్రవాహమువలె నవర్గళ ప్రవాహమై కలదివిల్లుచున్నది. ఇయ్యది సర్వవిధముల విద్యార్థుల కనఃకరణీయమని చెప్పనగును.

విద్యాశాఖాధికారులు ఈపుస్తకము నవశ్యపాఠ్యముగా నియమించి గ్రంథకర్త యుద్యమమును సార్థకపఱుతురుగాక.

ఇట్లు సజ్జనవిధేయుఁడు,

ప్రయాగ వేంకటరామశాస్త్రి,

పత్తిగుంటపల్లి కళాశాల ఆంధ్రోపాధ్యాయుఁడు.

తప్పొప్పుల పట్టీ.

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
౧౨	౯	భస్మీపటలము	భస్మీభూతము
౧౩	౧౪	వేదసూక్తిని	సూక్తిని
౧౪	౧౧	జరిగి కానలేనని	జరిగితీరవలయునని
,,	౧౯	జీవగ్రాహులుగ	జీవగ్రాహముగ
౨౭	౧౧	సార్థకము	సార్థకత
,,	౧౭	అజేయుఁడు	అజయ్యుఁడు
,,	౨౧	నీసామ్రాట్టు	నీసమ్రాట్టు
౨౮	౫	నా ని	నాతని
౨౯	౨౨	నమ్రమహాసామ్రాట్టు	నమ్రమహాసమ్రాట్టు
౩౫	౧౪	మహాగణసతి స్తవము	మహాగణపతి స్తవము
౩౬	౮	మాధవ్యము	మాధవీయము
౪౧	౧౪	ఓఘ్రకళింగ దేశములను	ఉత్కళకళింగ దేశములను
౪౨	,,	గ్రహించుటనువలె	గ్రహించుటవలె
౪౭	౨౦	నిస్సందియము.	నిస్సందేహము
౫౦	౧౯	దండహ్యా	దండహ్యామాన
౬౦	౧౫	పైననే	పైనే
౬౧	౨౦	సామ్రాజ్యముకు	సామ్రాజ్యమునకు
౬౪	౭, ౮	జీవగ్రాహులనుగ	జీవగ్రాహముగ
౬౬	౮	యూధము	బలము
౬౮	౮	పారవశ్యుని	పరవశుని
౭౪	౧౬	దిశయందున్నశ్లే	దిశయందున్నప్పుడే
౮౩	౧౬, ౧౭	జీవగ్రాహులనుగ	జీవగ్రాహముగ
౮౮	౯	ఫప్పలావికలయు	ఫుప్పలావికలయు
౯౨	౧౧	ఉదయాస్తమాన	ఉదయాస్తమయ
౧౦౧	౫	గొనుకొని	గొనకొని
,,	౨౩	యరుణగిరిమధు	యరుణగిరినాథుని

విద్యానగర వీరులు

ప్రథమభాగము

౧౫ వ శతాబ్దములోని
దక్షిణ హిందూదేశము

విద్యానగర వీరులు

ప్రథమభాగము

జంబుకేశ్వరుఁడు

1. ఆనెగొంది పూర్వ రాజుల వృత్తాంతము.

జంబుకేశ్వరుని చరిత్రము గ్రహించుటకు ముందుగ నాతని పూర్వులనుగూర్చియు వారితో ముఖ్యముగ సంబంధముగల మహమ్మదీయుల దక్షిణాదేశ మాక్రమణమును గుఱించియుఁ దెలిసికొనుట యావశ్యకము.

క్రీస్తుశక మేడవశతాబ్దమునుండియే యానెగొంది యొక రాజాశ్రయస్థానమై వెలయుచుండెనని పారసీక దేశస్థుఁడగు ఫెరిస్తా తెల్పుచున్నాఁడు. నేఁటికి రమారమి తొమ్మిదివందల యేండ్లనుండి హిందూప్రభువులానెగొందికి పాలకులుగ నున్నారు. మొన్నమొన్నటిదాఁక నానెగొందీశ్వరుఁడుగ నుండి, యావలఁ గీర్తిశేషుఁడైన రాజా రంగదేవరాయఁడు మా కొసఁగియుండిన రాయ వంశావళిని బట్టి, యానెగొంది పూర్వరాజుల వృత్తాంతమిందు వివరించెదము.

2. మూఁడువందలయేండ్ల చరిత్ర.

౧. నందుఁడు— రాయలవంశము నందమహారాజుతోఁ బ్రారంభము నొందినది. ఇతఁడు క్రీ. శ. ౧౦౧౪ నుండి ౧౦౭౬ (శా. శ. ౯౩౬ నుండి ౯౯౮) వఱకు రమారమి యఱువదిమూఁడుసంవత్సరముల కాల మవిచ్ఛిన్నముగ రాజ్యపాలనము చేసెను. ఈతఁడు రాజ్యమును విస్తరముగావించి ధన మపరిమితముగఁ గూర్చుచుఁ,దనపేర 'నందగిరి'యను నొక నవీనపట్టణము నయితమునిర్మించెను.

౨. చాళుక్యుఁడు— నందరాజు కుమారుఁడగు చాళుక్యుఁడు మహాసమర్థుఁడై, క్రీ. శ. ౧౦౭౬ నుండి ౧౧౧౭ వఱకు నలువది సంవత్సరములకాలము నిరపాయముగఁ బ్రజలఁ బాలించెను. ఈపార్థివునకుఁ దన దేవేరివలన ముగ్గురుకుమారులు గల్గిరి. కల్యాణపురము నాక్రమించి, దానిని రాజధానిగ నొనర్చికొని రాజ్య మేలుచు, 'కల్యాణబిజ్జలుఁ'డని బిరుదుఁగాంచి, యచ్చట నొకవంశమునకుఁ గర్తయైన బిజ్జలమహారాజీ చాళుక్యుని ప్రథమపుత్త్రుఁడే.

౩. విజయధ్వజుఁడు—ద్వితీయుఁడు తండ్రియనంతర మానెగొంది సింహాసనాసీనుఁడయి, ౧౧౧౭ నుండి ౧౧౫౬ వఱకు రాజ్యవ్యవహారములను మిగుల నేర్పుతో నిర్వహించిన విజయధ్వజుఁడు. మహమ్మదీయుల దండయాత్ర తఱచు సంభవ మగుచుండుటచే నీనృపుఁడు

౧౧౫౦ వ సంవత్సర ప్రాంతమున, తుంగభద్రానదికి దక్షిణపుటొడ్డున నవీననగరమొకటి నిర్మించి, దానికిఁ జుట్టు నావరించియున్న పర్వతమాలికలతో బలాఢ్యములును బరిపంథిరాజుల కభేద్యములును నగు నున్నతప్రాకారములను గట్టించి, యానూతన నగరమునకు 'విజయపట్టణ'మని పేరుపెట్టి దానిని రాజధానిగ నొనర్చుకొనెను. ఈపురికి తుంగభద్రానది యుత్తరపు టెల్లగ నేర్పడుట వలన, నుత్తర హిందూస్థానమునుండివచ్చు సుల్తానులకది యవిలంఘ్యమయ్యెను. ౧౧౫౦ లోఁ బుట్టిన యీ పుటభేదనము చాలఁ జిన్నదైనను, ౧౩౩౬ వఱకుఁ గొంచె కొంతగఁ గ్రమాభివృద్ధి నొందుచునేయుండెను. విజయధ్వజుఁ డద్వితీయ పరాక్రమాన్వితుఁడై ముప్పదితొమ్మిదేండ్లు రాజ్యపాలనముచేసెను. చాళుక్యుని మూఁడవ కుమారుఁడగు విష్ణు వర్ధనునిఁ గూర్చి రాయవంశావళి యందేమియుఁ గన్పడదు; కాని యాతఁడు తనజీవితకాలమున నగ్రజులవలన ధనరూపమగు సాహాయ్యముఁ గొంత పొందుచుండినట్లు, సూవెల్ - పెయిస్ - మెకంజి మున్నగు వారు నుడువుచున్నారు.

౪. నరసింహరాయుఁడు— విజయధ్వజునకుఁ బిమ్మట నాతనిపుత్త్రుఁ డనవేమన సింహాసనమునకువచ్చి, ౧౧౫౬ నుండి ౧౧౭౯ వఱకు రాజ్యపాలకుఁడుగ నుండెను. అనంతర మాతని తనయుఁడు నరసింహదేవరాయుఁడు ౧౧౭౯ వ యేఁట మూర్ధాభిషిక్తుఁడయి, ౧౨౪౬ వ సం

వత్సరములవఱకు నలువదియేడేండ్లు నిరంతరాయముగఁ బ్రజాపరిపాలనముఁ గావించెను. ఈతండు దప్రతిమాన విక్రముఁడై పోయినచోట్లనెల్ల విజయలక్ష్మినే వరించుచు, బహుకాలము రాజ్యమేలుటవలనను, నప్పటిరాజ్యాంగ నియమములు క్రమపద్ధతి నుండుటంజేసియు, నీతని కాలమున రాజ్యము మిగులవిస్తరించెను. ఈతఁడు నూతన రాజధాని నన్నివిధముల వృద్ధినొందించి, దాని నత్యంత శోభాయమానముగ నొనర్చిన ఘనుఁడు. ఈ రాజసింహుఁడు ప్రచండప్రతాపుఁడును ప్రతిభటభయంకరుఁడును నయి, యెదురులేని మగంటిమిచేఁ దనసామ్రాజ్యము నన్నికడల సమానముగ వ్యాప్తినొందించి, మింటనుంచిన దివ్వెవలె వెలింగెను. ఈ హేతువున నాతని రాష్ట్రము 'నరసింగరాష్ట్ర' మని పేర్వడసెను. ఇది కారణముగ ఖండాంతరవాసులు దీనికిఁబిమ్మట వెలసిన విద్యానగర సామ్రాజ్యమును గూడ నరసింగరాష్ట్ర మనియే పేర్కొనిరి. అనుక్షణమిట్లు పెంపెసలారుచున్న యీ నరసింహరాష్ట్రాభివృద్ధినిఁ గూర్చియు, దాని వైభవ గాంభీర్యసమృద్ధినిగుఱించియు, నన్యదేశీయులగు తురుష్కులత్యద్భుతసరణినిఁ గథలుగఁ జెప్పుకొనఁ దొడఁగిరి. ఇట్లు విశేషప్రాభవమునను నైశ్వర్యమునను, విజ్ఞానమునను శోభిల్లుచున్న విజయపురీరాజ్యరమను దురుష్కరాజులుగాంచి, కనుకమునొంది, యెప్పుడెప్పుడు దాని కించుక యొత్తిడిని గల్గింప దొరఁకొనిరి.

౩. దక్షిణదేశ విభాగములు.

సుమారుఁ బదునాల్గు శతాబ్దముల మధ్యదినములలో దక్షిణహిందూస్థానమంతయు నెనిమిది ఖండములుగ విభజింపఁబడియుండెను. అవి, మహారాష్ట్రము-త్రిలింగ(కాకతీయాంధ్ర) సామ్రాజ్యము — హొయిసల (మైసూరు)దేశము - కర్ణాటకము(కుంతలము) — కటక రాజ్యము - తూర్పుతీరప్రాంతము — చోళపాండ్యరాష్ట్రములు. వీనికి వరుసగ దేవగిరి, ఓరుగల్లు, ద్వారసముద్రము, ఆనెగొంది, కటకము, ఉదయగిరి, కాంచీపురము, మధురాపురములు రాజధానులై యుండెను. ఆ సామ్రాజ్యములలో మహారాష్ట్రమును రామదేవుఁడును, త్రిలింగమును ప్రతాపరుద్రదేవ చక్రవర్తియు, హొయిసలదేశమును బళ్ళాలరాజులును, కర్ణాటకము (కుంతలము)ను రాయవంశజులును, కటకమును గజపతులును, తూర్పుతీరప్రాంతమును రెడ్డిరాజులును, చోళపాండ్యరాష్ట్రములను చోళరాజులు పాండ్యనృపతులును పాలించుచుఁ, బెక్కేండ్లు మహమ్మదీయ చక్రవర్తులను నర్మదానది కావలివైపుననే యడ్డగల్గిరి.

4. మహమ్మదీయాక్రమణము.

౧. ముసల్మానుల పోవడి—రమారమి ౧౩౧౦వ సంవత్సరప్రాంతమున దక్షిణహిందూదేశమునం దపూర్వమును నత్యంతవిస్మయావహమునునగు పరిణామముగల్గెను. ఇది దక్షిణాపథచరిత్రమునఁ బ్రధానములగు విషయ

ములలోఁ జాలఁ బ్రాముఖ్యముఁగన్నది. తత్పూర్వమే పెక్కేండ్లనుండి యుత్తరహిందూస్థానమునందు నానా ప్రదేశములనాక్రమించి, వానిని మహావిప్లవకరస్థితికి గురిచేసి, కలవరము నొందించుచుండిన మహమ్మదీయు లాకాలముననే, దక్షిణదేశమునఁగల హిందూ రాజ్యములపై దాడివెడలి, యందు మహా దారుణకృత్యములఁ గావించి, హైందవుల ధనధాన్యాది సంపదలను సర్వస్వమును జూఱలాడఁజొచ్చిరి.

౨. అల్లాయుద్దీను ప్రయత్నప్రాబల్యము — ముసల్మానుల ప్రవేశము ధూమకేతుసందర్శనమువలె, దక్షిణాపథమునందలి హైందవరాష్ట్రములకెల్ల మిగుల నరిష్టసూచకమయి, యత్యంత సంతాపప్రదాయక మయ్యెను. ఢిల్లీశ్వరుఁడును ఖిల్జీవంశజుఁడును నగు నల్లాయుద్దీనుని పంపున, నాతని సేనానాయకుఁడు 'మల్లికాఫూ'రను వాఁడు ౧౩౦౩ వ సంవత్సరమున నొక్కపర్యాయ మేఁబదివేల సైన్యముతో నోరుగంటి నెదిరించి పరాభూతుఁడై పఱచెను. అట్లు పరుగిడినవాఁడు మరలనచిరకాలముననే యసంఖ్య సేనతో వెడలి, తొలుత దేవగిరిని ముట్టడించి, తన్నగరాధీశుఁడగు రామచంద్రదేవుఁ జెఱపట్టి ఢిల్లీకిఁబంపెను. వెనువెంటనే యోరుగంటి నెదుర్కొనినను రెండవమాఱుఁగూడ నగరప్రవేశము నసాధ్యమగుటచే, మాలికాఫూరు స్వసైన్యముతో నింటదారిఁ బట్టెను. అయినను యవనుల ప్రయత్న

సంపత్తితో నాఁగినది కాదు. అల్లాయుద్దీ నపరిమిత మగు సైన్యమును సమకూర్చి, మాలిక్కాఫూరునకు 'ఖ్వాజాహాజీ' యను సేనాని తోడిచ్చి, యెటులైన నాంధ్రసామ్రాజ్యము హరించిరావలెనని యాదేశించి, మూఁడవసారి యాతని దక్కనునకుఁ బంపెను. మహమ్మదీయు లాతరుణమునఁ దమకు గోచరించు శ్రీలనెల్లఁ గొల్లవెట్టుచుఁజని, మార్గమధ్యమునందున్న శ్రీపురదుర్గముఁ బట్టుకొని, తన్నగరాధిపతిని సంహరించిరి. సేనాపతియగు మాలిక్కాఫూరు తన సైన్యము నటనుండి మెల్లఁగ నడుపుచు, వర్ధమానపురమున మహాత్మునిగ నోరుగంటినిఁ బరివేష్టించి, యందుఁ బరాకుననున్న సర్వసేనలను సమయించి, నగరము నువ్వెత్తు కబళించెను. ఈ పర్యాయము మాయావి సేనాని యోరుగంటినుండి ౩౧౨ ఏనుఁగులను నిరువదివేల గుఱ్ఱములను తొంబదియాఱు వేల మణుఁగుల బంగారమును గొల్లలుగ రత్నములను హరించెను. హొయిసల రాజ్యమునకు రాజధానియగు ద్వారసముద్రమును ముట్టడించి, కోట భగ్నముగావించి, యందలి, సమస్తసంపదలను గొల్లలాడెను. హొయిసలులును యాదవులును బేరులేక నశించిరి.

3. ముబారక్ దురాగతము— ముసల్మానులు దక్షిణదేశముపై నడుగిడుటకుఁ బ్రారంభించిన పిమ్మటఁ బెక్కుపర్యాయము లందలి రాష్ట్రములఁ జెనకి, వాని నొక్కటొక్కటిగఁ గబళించి, రాజ్యపాలకులను జతి

హింసలకు గురిచేయుచుఁ, జివరకు దక్షిణాపథమంతయు నాక్రమింపఁ దివిరిరి. అల్లాయుద్దీను ౧౩౧౬ లో మరణింపఁగా నాతని నాల్గవకుమారుఁడు 'ముబారక్'అను నతఁడు ఢిల్లీసింహాసనమునకై పొంచియుండిన మాలికాఫూరును దన సోదరులనందఱనుజంపి తాను చక్రవర్తియై, దక్షిణదేశముపై దాడిసాగించెను. ఈ ఘోరకార్యప్రియుఁడు, దేవగిరి ప్రభుఁడును రామదేవుని యల్లుఁడునునైన హరిపాలదేవునిఁ బట్టుకొని, ప్రాణములుండఁగనే నిలువున నతనిచర్మమొలిపించి, యాతనితల నగరద్వారమున వ్రేలాడఁగట్టించెను. హృదయవిదారణమగు నట్టి దారుణవిజృంభణముఁ గనఁజాలక, మూఁడవ బళ్ళాలదేవుఁడు తిరువన్నామలకుఁ బాఱిపోయెను.

౪. గ్యాస్‌ఉద్దీన్ దృక్పథము—దక్కనుపై దాడి సాగించిన తురుష్కులలో తుఘులకు వంశజుఁడగు గ్యాస ఉద్దీను ప్రాతీయుఁడు. ఈతఁడు ౧౩౨౧ లో సింహాసనమునకు వచ్చినతోడనే తనదృక్పథము నోరుగంటివంక మరల్చి, తనకుమారుఁడగు నలూఘ్ఖానుని నాంధ్రసామ్రాజ్యముపై దండయాత్రసాగింప నియోగించెను. అలూఘ్ఖానుఁడు తొలుత పరాజితుఁడయ్యెఁ, దరువాత రెండు నెలలకే, యపరిమితసేనతో నాకస్మికముగ నోరుగంటిపైఁబడి దాని నాక్రమించి, ప్రతాపరుద్రునిఁ జెఱపట్టి ఢిల్లీకిఁగొంపోవుచు, నగరమును సంపూర్ణముగ విధ్వంసమొనర్పఁ దనసేన కానతియిచ్చెను. అంతటితోఁ

కాకతీయ సామ్రాజ్యము రూపుమాసినది. సర్వ సంప దలకును స్థానమై, శోభాన్వితమై అలరారుచుండిన ఓరుగల్లు, యవనుల సంపూర్ణాక్రమణమునకే గహన సన్నిహితమయ్యెను. ఢిల్లీప్రభుఁ డీసుమాంగల్యనగరికి 'సుల్తానుపుర'మను నామకరణ మొనరించెను.

౪. మహమ్మదుసుల్తాను— గ్యాసుద్దీనునియొక్క పుత్త్రుఁడగు నాలఫ్ఖానుఁడు (మహమ్మదుతుఘలక్) ౧౩౨౫లో రాజ్యసింహాసనస్థుఁడై దక్షిణమునకై దాడి వెడలెను. సుల్తానుని ప్రతాపాగ్నికీలలచే దేవగిరియు, ౧౩౨౭న ద్వారసముద్రమును గూలిపోయెను. వారసత్వహీనయుక్త మగు నిపాదుషా పాలనమున సర్వదేశములన్నియును పాడుపడి, శ్మశానములు కాజొచ్చెను.

5. స్వాతంత్ర్య తృష్ణ.

౧. జంబుకేశ్వరుని పాలన—భయానక తీక్ష్ణాతపమే కుంతలమునందంతట వ్యాపించి, యానెగొందిం గూడ గందించెను. ఆవిషయమీ దిగువ వర్ణింపఁబడును. నాఁటి దురదృష్టదేవతకు బలియైనవాఁడు, జంబుకేశ్వరుఁడు. ఈతఁడు పైనఁజేరొక్కనిన నరసింహరాయని పౌత్త్రుఁడు. నరసింహదేవరాయనికిఁ దరువాత నాతని తనూజుఁడు రామదేవరాయఁడు ౧౨౮౪ నుండి ౧౨౯౧ వఱకును, ననంతర మాతనిసుతుఁడగు ప్రతాపరాయఁడు ౧౨౯౧ నుండి ౧౩౨౮ వఱకును రాజ్యమేలిరి. ప్రతాపరాయని మరణానంతరము ౧౩౨౮వ సంవత్సర

మున సింహాసనమునకు వచ్చినయాతఁడే ప్రతాపరాయని పుత్రుఁడగు జంబుకేశ్వరుఁడు. ఈతఁ డానెగొంది ప్రభువులలోఁ గడపటిరాజు. కేవల స్వాతంత్ర్యవ్రతానలం బకుఁడై, ధర్మదీక్షాధురీణుఁడై, యేకాతపత్రముగ రాజ్య పాలనము గావించిన నృపవతంసము.

౨. ఆశ్రితావనదీక్ష—ఉత్తర హిందూస్థానము నను బాకిఁబిమ్మట దక్షిణదేశమునను మహమ్మదీయ సుల్తానుల నిష్కారణక్రోధదావానలమునకుఁ బయిం బయి గుఱియై, సామ్రాజ్యములు భస్మీపటలము లగు చుండుటవలన, నాప్రాంతవాసులగు జను లాయుఃవనదురంతములకాఁగలేక, ప్రాణాకాంక్షచే నందుండి దక్షిణ దిగ్భాగమునకుఁ బరుగువాఱఁ జొచ్చిరి. ఇట్లు పరుగిడి వచ్చెడు హిందువుల కానెగొంది పెక్కుశతాబ్దములకాల ముండయ్యె, నిలువనీడనొసంగుచు, నార్తులను సంరక్షింపఁ జాలియుండెను. నాఁటిరాజులు నుదారహృదయులై యాశ్రితుల ననురాగాతిశయమున భరింపఁజాలియుండిరి. ఇట్టి యాశ్రితావనదీక్ష నత్యంతానురక్త హృదయమున సాగించిన నృపవర్యులలో జంబుకేశ్వరుఁడు మేటి. ధర్మాభి నిరతిఁబూని రాజ్యపాలన మొనరించిన యానెగొంది రాజులలో నెల్ల నీతఁ డద్వితీయఁ డగు ఖ్యాతిని గడించి, ప్రజాహృదయమును నాకర్షింపఁజాలిన మహనీయుఁడు.

౩. సమాదరణము—మోగల్ చక్రవర్తియగు మహమ్మదుతుఘలకు దక్షిణాపథమున నట్లు సాధించిన

రాష్ట్రవిభాగములకెల్లఁ దన మేనల్లుఁడగు 'బహాఉద్దీను' అనువానిని బ్రతినిధిగ నియోగించియుండెను. ఈరాజప్రతినిధి చక్రవర్తికి లోఁబడియుండక యాతని యాజ్ఞల ధిక్కరించుచు స్వేచ్ఛ వహించెను. అందుచే మొగల్ ప్రభుఁడు క్రుద్ధుఁడై యావిద్రోహిని గడతేర్పవలసినదని తన సామంతుఁడగు 'ఖాజాజహా' యను ఘూర్జరనాయకుని నియమించెను. చక్రవర్తి యాదేశానుసార మా సామంతరాజు విస్తారసైన్యముతో బహాఉద్దీనుని దాఁకెను. బహాఉద్దీనుఁడు ఖాజాహాను నెదిరింపఁజాలక, సంభవింపనుండు నుపద్రవమునుండి తప్పించుకొనుటకై రణరంగము విడిచి పాఱిపోయి, యానెగొందిరాజు శరణుజొచ్చెను. శరణాగతుఁడు ఢిల్లీప్రభుని ద్రోహియని తెలిసియు, జంబుకేశ్వరుఁ డావంతయును శంకింపక, 'స్వాశ్రితావన సమో నహి ధర్మః' యను వేదసూక్తి నాదరించి, యాదీనున కభయప్రదాన మొసఁగి యాదరించెను.

౮. న్యాయధీరత — తత్పూర్వ మేపండ్రెండేండ్లుగ నానెగొందిపైఁ గన్నువైచి, దాని వశపఱచుకొనఁ బలుమాఱు తలపడుచు, తనపట్టు వట్టిగొడ్డుతాకట్టగుటకు విచారాతిశయమున మాలిపోవుచు, సమయము నిరీక్షించియుండిన ఢిల్లీశ్వరుఁ డిందుచేఁ దోఁకత్రొక్కిన కాలాహి వోలెఁ గ్రోధవివశుఁడై, యానెగొంది నెటులైన సాధింప నిశ్చయించుకొని, మహాసేనతో బయలువెడలెను. ౧౩౩౨ వ సంవత్సరమున నుభయ సైన్యములకును

గాంపిల్యనగరసమీపమున ఘోరయుద్ధము జరిగెను. అప్పుడైనను దనకు జయముగల్గునను నమ్మకము లేనందునను, దనయల్లుని నొసంగినచోఁ దొరలిపోవనున్నట్లు ఢిల్లీశ్వరుఁ డానెగొందిప్రభునకుఁ దెలియఁజేసెను; కాని శరణాగతరక్షణధర్మమునకుఁ బిమ్మట సామ్రాజ్యమును సయితము తృణప్రాయముగనైనఁ దలంపని జంబుకేశ్వరుఁడు, మహమ్మదు కోరిక నిరాకరించి, శరీరమునఁ బ్రాణములున్నంతవఱకు యుద్ధమే చేసెదనని వర్తమాన మంపెను.

౫. సుల్తానుని విజయము—మహమ్మదు రోషోద్దీపితస్వాంతుఁడై, జయముఁగొనుటయో లేక సమరాంగణమున మ్రగ్గుటయో జరిగికావలయునని, తన సైన్యమును దీవ్రశాసనమునకు గుఱిచేసెను. తురుష్కసేన హైందవవీరులతోఁ బ్రాణములకుఁ దెగించి పోరఁజొచ్చినను. ఎంత ప్రయత్నించినను మొగల్ ప్రభున కున్నతప్రాకారవేష్టితమగు నగరము ప్రవేశసాధ్యముకాలేదు. ఆతనిసేన యపారముగనుండి తెక్కముక్కాడనీయక పెనఁగుచు, స్వసైన్యము నుక్కడంచుచుండుటచే, నానెగొందిరాజు స్థానమువిడిచి, 'యార్యనుమతదుర్గము' ప్రవేశించెను. జంబుకేశ్వరుఁ డపాయమును శంకించుచుఁ దనకు జయాకాంక్ష సిక్కముగలేదని నిశ్చయించుకొని, భార్యాపుత్త్రిలను దనకృపాణమునకు బలియొసఁగి, రాజధానియందు నిలువయున్న యేఁబదివేలసంఖ్యగల సేనలో నుక్కుతుక్కులఁబోలు నైదువేల వీరులతోఁ గోటవెలు

పడి, యూరోప్నుండి కూలమునందలోనలె యుద్ధభూమినిఁ గల సుసుష్మైన్య సమూహమునఁ జొరఁబడి. చెండి చకచకలాడుచు నసంఖ్యాకులగు పోటరులఁ బొలియించి, తానును రణరంగమున వీరమరణముఁ బొందెను. ఆనెగొంది రాజతల్లియుఁ జెల్లెలి తన నాయకుని ధర్మమే యనుసరించుచుఁ, దమ యాంధ్రకీర్తి మునవెలయ స్వీయ రక్తధారలచే వెల్లువలు పారించి, కుంతలరాష్ట్ర మాత కాత్మార్పణముఁ గావించిరి. హతశేషులగు వృద్ధులార్వురు ఢిల్లీశ్వరుని యంగీకారముఁ బడసి, నరు జేని కళేబరము నగరిలోనికిఁ గొనిపోయి, పరమభక్తితోఁ బారలౌకిక క్రియ లాచరించిరి. ఆనెగొంది, మొగల్ ప్రభుని యధీనమయ్యెను. అంతనాతఁడు నెల్లూరుపై బండిగఁ బురముసొచ్చి, రెండేండ్లకాల మందువసించి, పొదుగుఁగోసి పాలుదాగినట్లు పట్టణముఁ బెక్కుం డ్రను వధించి, యంజలి సర్వస్వముఁ గొల్లగొనెను.

4. మహమ్మదీయ ప్రతినిధి.

ఢిల్లీశ్వరుఁ డానెగొందికి 'మల్లిక్నబి' యను పేరు గల ప్రతినిధిని నియోగించి, హతశేషులగు సర్దారుల నార్వురను జీవగ్రాహులుగఁ గొని, తనబలగముతో ౧౩౩౮ వ సంవత్సరమున నిజరాజధాని కేఁగెను. సుల్తాను స్వారాజ్యమునకు మరలఁగానే యానెగొంది ప్రజయును - కుంతలరాష్ట్ర జనులును - నాయకులును - మహమ్మదీయ ప్రభు పాలనమునొల్లక చెలరేఁగిరి. ప్రతినిధి, ప్రజల

స్వాతంత్ర్యేచ్ఛను గ్రహించి, యువరాజు పరిపాలన మిచ్చుట సాగనేరదని నిశ్చయించుకొని, యావిషయము వివరించుచుఁ జక్రవర్తి కొకయుత్తరము వ్రాసి పంపెను.

6. ప్రతిక్రియ.

మొగల్ ప్రభుఁడు, మల్లిక్ నబి పంపిన సందేశపత్రి మందికొని, తోడనే తనప్రధానులతో నావిషయమై యోజించెను. మండలాంతరమున మహమ్మదీయ ప్రతినిధులతోఁ బనిసాగించుట దుష్కరమనియు, నానెగొంది రాజవంశజులలో నొక్కనిని ప్రభునిగ నేర్పఱచుట కార్యసాధనమున కుచితమార్గ మనియు మంత్రులు సుల్తానుకుఁ దెల్పిరి. తానంతదనుకఁ జెఱలో నుంచియుండిన సర్దారులనార్వురను సుల్తానురప్పించి, యందు రాయలవంశమునకుఁ జెందినవా రెవ్వరు లేనందున, నావఱకు నానెగొందియందమాత్యపదవిలో నుండిన 'హరియప్ప'ను రాజుగను నాసంస్థానమునఁ గోశాధికారిగనుండిన 'బుక్కప్ప'ను మంత్రిగను, దక్కిన నలువురను గొప్పనాయకులుగను నియోగించి, వారు తనకంకితులై వర్తింపనట్లు కట్టడఁగావించుకొని పంపి, మల్లిక్ నబీని వెనుకకుఁ బిలిపించికొనెను. నాయకు లార్వురు నానెగొంది చేరునప్పటి కది చాలవఱకుఁ బాడువడియుండెను. ప్రజాసంఖ్యయు మిగుల క్షీణించియుండినది. ఉన్నవారు సారమెడలి దైన్యదశ ననుభవించు చుండిరి. పట్టణమెంతయును గళావిహీనముగఁ గన్పట్టుచుండెను.

ఆంధ్రభోజుఁడును రాజపరమేశ్వరుఁడునునగు శ్రీకృష్ణదేవరాయఁడు.

మొదటి హరిహరరాయలు: క్రీ. శ. ౧౩౩౬—౧౩౫౬

1 హరిహరాదుల సామ్రాజ్యస్థాపన పటిమ

బంధవిముక్తులై ఢిల్లీనుండివచ్చిన నరవాహులలో ప్రాముఖ్యముగనున్న 'హరియప్ప' 'బుక్కప్ప' యనెడు నాయకులిరువురును సోదరులు. సుప్రసిద్ధ నగరమునకు నిర్మాతలై యొకానొక మహాసామ్రాజ్యమున కంకురార్పణముగావించిన కార్యశూరులు. వీరే చరిత్రలోకమున హరిహరరాయలు బుక్కరాయలు నన విలసిల్లి, కర్ణాటాంధ్రప్రపంచములం బ్రబలతర విఖ్యాతినిగాంచిన మాన్యచరిత్రులు. ఈయన్నదమ్ములు తొలుత నోరుగంటిసామ్రాజ్యమునం గోశాధ్యక్షులుగ నుండిరి. మహమ్మదీయు లోరుగంటిని విధ్వంస మొనర్చిన పిమ్మట నానెగొందిప్రభువు నాశ్రయించి యా యిరువురు నాసంస్థానాధీశునికడ నమాత్యకోశాధికార పదవులనంది తమ బుద్ధివైభవమునను గార్యకౌశలమునను జేసి ప్రీతివిశ్వాసములకుం బాత్రులైరి. తదుపరి తురుష్క ప్రభుచండాంశుం డానెగొందినగర ప్రాభవచంద్రికను మాయించి, యుద్ధరంగమునని లిచిన యోధులనార్వురను బంధీకృతులనుగ ఢిల్లీకిం గొంపోవుటయు. నానెగొంది ప్రజలు తిరుగుబాటుసల్పంగ మొగల్ చక్రవర్తి చెఱ

లోని నాయకులను విడిచిపుచ్చుటయు, గత ప్రకరణ విషయములవలనఁ దేలినసారము. ఢిల్లీనుండి వచ్చిన యనంతరము హరిహరుఁ డానెగొంది సింహాసనమున బుక్కరాయఁడు మంత్రిపదమును నలంకరించిరి.

2. నగరనిర్మాణావసరము.

ఈ సందర్భముననే ప్రాచీన రాజవంశమునకుఁ జెందిన సుల్తానులును, ప్రతినిధులును, సర్దారులును, సామ్రాజ్యాధిపత్యమునకయి యొండొరులతోఁ బోరుచుండ, నుత్తరహిందూస్థానమున నరాజకస్థితి యేర్పడెను. సేనానులును సైనికులును బద్ధీణములైఁబడి, మదోద్వృత్తి వలనను ధనాశచేతను నందలిజనులఁ జిత్రహింసలపాల్గావించుచు, స్వేచ్ఛగ వారి ధనమాన ప్రాణములను హరింపఁజొచ్చిరి. ఈ హేతువున జనపదము లనేకములు సర్వశూన్యములైన యరణ్యములుగఁ బరిణమించినవి. ఈ భయంకరసంక్షోభము నోర్వలేక తండోపతండములుగఁ బాఱివచ్చెడు జనవితానమునకెల్ల నానెగొంది యాశ్రయస్థాన మయ్యెను. ఇట్లది దిన దినాభివృద్ధి నొందుచుండుటచే, రాజధానికయి సువిశాల ప్రదేశమున నూతననగరనిర్మాణమున కవసర మేర్పడినది. ఉత్తరహిందూస్థానమునందు మహమ్మదీయ ప్రభువుల వలనిహానివడి నానాఁటికినతిశయించి దుస్సహమగుటయు, దానితో నాయుపద్రవ దవానలము క్రమక్రమముగ నుత్తరదేశమంతయు నావరించి దక్షిణాపథమునుగూడ

సహింపఁ విద్యారణ్యుల [illegible] హరిహర
రాయలు బుక్కరాయలకు దక్షిణదేశమున నెలకొనెడి స్వ
తంత్రరాజ్యస్థాపన [illegible] ముఖ్యము [illegible]
[illegible]
ఇట్లు [illegible] కూడిన, [illegible] ముతైన
[illegible] తీర్థములతోడను [illegible] గావి
వానోదయములు [illegible] అనుకూలస్థానమున
నన్వేషించుచును, దక్షిణదేశ భాగములను మెల్లమెల్లఁగ
లోఁగొనుచును, స్వాతంత్ర్య సంస్థాపనకు [illegible] రాజ్యబలమును
కోశబలమును [illegible].

3. వేట—విద్యారణ్యుల యాదేశము.

నూతననగరస్థాపనమున కర్హప్రదేశముల నారయుచు, హరిహరరాయఁ డొకనాఁడు తనయనుజుఁడగు బుక్కరాయని వెంటఁగొని, మృగయావిహారార్థమునఁ దుంగభద్రానదిని దాఁటి, దక్షిణపు టొడ్డునఁగల కాంతారముఁ బ్రవేశింపఁగాఁ, జుట్టును బర్వతమాలికలచే నావృతమయిన విశాల సుమనోజ్ఞప్రదేశ మొండు గోచరింపఁ, దానందు వనసత్త్వములను వేఁటాడుచుండ, నందలి కుందేళ్ళుకొన్ని దర్పాతిశయమున వేఁటకుక్కలనే మార్కొనుట సందర్శించినది. అంతఁ నన్నదమ్ము లియపూర్వ విచిత్రసంఘటనముఁగాంచి కొంతవడి రాపడి నిలిచిపోయిరి. వారచ్చటనుండి వెనుదిరిగి పోవుచు, విరూపాక్షేశ్వరాలయ సమీపమునఁ బడమటఁ బ్రసన్నుఁ

పైన విద్యారణ్యయతీంద్రుని కెఱఁగి, జరిగినయుదంత మంతయు నాయతిరాజునకు విన్నవించిరి. 'అస్పృష్టోపి శుభంభూయాత్' అనుట శకునోక్తుల మహిమగాన, విద్యారణ్యులందులకు సమాధానమొసఁగుచు, నయ్యది వీరక్షేత్రమనియు,నూతనరాజధాని సంస్థాపనమున కదియే యోగ్యమగుస్థానమనియు, నందు నగరనిర్మాణ మొనర్చి నచో నది చిరకాలము బహువిజయోపేతముగ వర్ధిల్లఁ గలదనియుఁ జెప్పెను. ఈ కథాంశములు నెల్లూరి మండల దానశాసనముల ద్వితీయభాగమున ౧౧౯ వ పుటయందు కాపలూరు శాసనమునఁ వర్ణింపఁ బడినవి.

4 నగర నిర్మాణము.

౧. నిర్మాణక్రమము — తరువాత హరిహరుఁడు విద్యారణ్యునిచే శంకుస్థాపనము గావింపించి, శా. శ. ౧౨౫౮ వ ధాతృనామసంవత్సర వైశాఖశుక్ల సప్తమీ తిథిని పుష్యమీనక్షత్రమున సింహలగ్నమునందు, విద్యాచక్రానుసార మహాయతిసత్తముఁడు నిరూపించిన మేర నతిక్రమింపక, బలసత్తమములగు నున్నతప్రాకారముల నేడింటిని నిర్మించెను; నొండియు నంబాయోగివర్యుఁడు నిర్ణయించిన స్థానములలో రాజభవనముల నసభారంగము లను రత్నకోశాలయములను దుర్గముల నెలకొల్పి, విస్తృతములగు నంగడిములను వీథులను నమర్చెను. హరిహరుఁడిమ్మెయి నాదుర్గమాలిన్యసీమ నప్పటికాలముననే మహాపుటభేదనముగ మార్చివైచి, విద్యారణ్యుని సంకల్ప

నే త్రికిం పసరిస్మారా త్రి గొల్లామునిం షురిషు.ఆకినాన. ఇట్టి గాను శ్రీవిద్యారణ్యుని పాదత్రాణము నను స్త్రీంపం బడి, 'విద్యానగర' మని ప్రఖ్యాతిం జెందెను.

౨. నామకారణము— మహా మహాపురుష సంస్కృతభాషాకారుణముగ సుప్రసిద్ధుడై, సస్స్వరసాంగభాష్యములవాటికి మునుపటి కాలమునందుం గొప్ప పోరులివచ్చుచున్న సమాప్తుడైరు సనాతనహిందూమునకుం జెందినవైష్ణవులు తన కెను తెలిసిన సమస్త సామ్రాజ్య స్థాపనము గావించి, విద్యారణ్య మహాముని పాదారవిందసంబంధ ప్రభావమున పట్టణమున నందిన ప్రతిభేదన మీవిద్యానగరము.

౩. నగరవైశాల్యము: వర్ణనము— పదునాల్గవ శతాబ్దారంభమున నానెనాటికి నాలుగుసంగనుండిన విజయధ్వజుండు, క్రీ. శ. ౧౧౫౦ వ సంవత్సరప్రాంతమున నెలకొల్పిన విజయపట్టణము, విరూపాక్షేశ్వరాలయ స మీపమున వ్యాప్తిజెందియుండి విద్యానగరమునం గలి యుటచే, నయ్యది ౨౫౬ చదరపుమైళ్ళ వైశాల్యముగల మహానగరముగ మారిపోయినది. సంగీతసూర్యోదయ మున నీనగరవర్ణన మీవిధముగం గలదు.

శ్లో॥ కాన్తాటూహ్వాయ దేశ సౌఖ్యజననీ । శ్రీతుంగభద్రావృతా
మాతిం గోస్పతి మాల్యవత్ క్షితి ధర । శ్రీ హేమ కూటాన్వితా
పంపాదీశ్వర విట్ఠలేశ్వరకృపా : దృష్టి పరిభామండితా
శ్రీవిద్యానగరీ : భాతి ధరణీ । ధమ్మిల్ల మాణిక్యవత్ ।

5. సంగముని సంతతి.

శా. శ. ౧౨౫౮ (క్రీ. శ. ౧౩౩౬-౩౭) వ సంవత్సరపు దానశాసనమున హరిహరుని వంశాదికములను గూర్చి విశదముగఁ గలదు. చంద్రవంశమున యదువు మొదలగువారు గల్గిరనియు, నావంశమున నుద్భవించిన బుక్కరాజునకు మంగాంబికవలన సంగముఁడు జన్మించె ననియు నది తెల్పెడిని. ఈసంగమునకు మేళాంబిక వలన హరిహరుఁడు కంపఁడు బుక్కరాయమహీపతి మారప్ప ముద్దప్ప యను కుమారులైదుగురు పుట్టిరనియు, నందుఁ బ్రథముఁడగు హరిహరుఁడు కళింగాది రాష్ట్రములను జయించి 'కుంజరకోన' (ఆనెగొంది)లో రాజ్యపాలనము సేయుచుండె ననియు, నాశాసనము సూచింగఁ బల్కుచున్నది. ఎపిగ్రాఫికా కర్ణాటికా జి. డి. ౪౬ వ తామ్రశాసనముఁ జూడుఁడు.

హరిహరుఁడును నాతనిసోదరులు నలువురును వారి జీవితకాలమంతయుఁ బంచపాండవులవలెఁ బరస్పరము ప్రాణముగాప్రాణముగ నుండిరనియు, తమ్ములు సంగ్రామశూరులును విశ్వసనీయులును నయి, జ్యేష్ఠభ్రాతను బితృసదృశునిగ నెంచి, యాతనియడుగులకు మడుఁగులొత్తుచు, నాభ్రాతృవత్సలుని కనుసన్నలలో మెలఁగుచుండిరనియు, శాసనములవలనఁ దెలియవచ్చెడిని. సంగముని పుత్త్రపంచకమున మధ్యముఁడైన బుక్కభూపతి, ప్రచండవిక్రముఁడును పాండవమధ్యముఁడునగు నర్జునునివలెఁ,

త్రిబలవిఖ్యాతి నందెనని నా తామ్రశాసనము మూలమున వ్యక్తమగుచున్నది.

పంచానాం మధ్యగ స్తేషాం ప్రఖ్యాతో బుక్కభూపతిః,
ప్రచండవిక్రమో మధ్యే పాండవానా మివార్జునః.

౪ సామ్రాజ్యస్థాపనము—పాలనము.

ఆనెగొందిరాజు లంపరించిన యనంతరము మహమ్మదీయప్రతినిధి పరిపాలనమువలనఁ గుంతలరాష్ట్రమునఁ గలుగుచున్న నరాజకము ప్రబలినను. నది యెంతో కాలము నిలిచియుండలేదు. సంగమ భూపతిక్షత్రియవంశసంభవుఁ డగు హరిహరుఁ డనతికాలముననే యానెగొంది సింహాసనమునకు వచ్చుటచే, రాష్ట్రమునఁ గొంత శాంతి చేకూరెను. ద్వారసముద్రాధీశుఁడగు బల్లాలదేవుని స్థానభ్రంశమును హొయిసలులు చరిత్రరంగము నుండి నిష్క్రమించినపిమ్మట, నానెగొందిప్రజలు ధర్మస్వాతంత్ర్యమునకై విజృంభించియుండని యెడల, దక్షిణహిందూదేశ మచిరకాలముననే తురుష్కసామ్రాజ్యముగఁ బరిణమించియుండవలసినది. హరిహరుఁ డానెగొందిలో నడుగిడిన పిమ్మటఁ దమ్ముఁడు బుక్కఁడు తోడునీడయై యుండఁ, బరిసరప్రదేశములనున్న చిన్నచిన్న రాజ్యముల నన్నింటిని గ్రమక్రమముగ లోఁగొని, రాజధాని నానెగొందినుండి విద్యానగరమునకుమార్చి, క్రీ. శ. ౧౩౩౬ నఁ దానందు పట్టాభిషిక్తుఁ డయ్యెను.

అష్టపంచయుగశైక సంఖ్యయా సంయుతే నృపశకస్యవత్సరే అత

౨౩

పట్టాభిషేకోత్సవతః పరస్తాత్ పంపావిరూపాక్ష మహేశ్వరస్య
— నెల్లూరిమండల గ్రామశాసనముల మొదటిభాగము ౧౦. పుట

హరిహరుండు విద్యానగర పీఠమునకుం బ్రథమ ప్రభుండే కాదు; దక్షిణదేశమునందలి యద్వితీయమగు నేక హిందూ సామ్రాజ్యమునకుం గర్తయును. ఈ యధిపుండు బల్లిదుండగుట ఢిల్లీశ్వరున కింకిలుంచఁగనుండ నిష్టుండక యచిరకాలముననే స్వతంత్రుఁ డయ్యెను. ఈతని రాష్ట్రము ఈతిబాధా రహితముగ వెలసినది. జనులు పరరాజభయముడిగి సిరిపూలు చుట్టిరి.

7. సోదరుల జైత్రయాత్ర.

హరిహరునితమ్ములారంభమున విద్యానగర సామ్రాజ్యమునకుఁ గోశాధిపతులుగను దండనాయకులుగను మంత్రులుగను నుండిరి. కొంతకాలమైనపిమ్మట హరిహరుండు తన సోదరులలో నొక్కొక్కనికిని విశేష సైన్యము నొసంగి, సామ్రాజ్యమింకను విస్తరింపఁజేయుటకును, రాష్ట్రభాగములు సంస్థాపించి వానికిఁ బాలనాధిపతులుగ నుండుటకును, వారలను నలుగడలకుఁబంపెను. ప్రథమసోదరుఁడగు కంపభూపతి తూర్పుమండలమును జయించి, యాభాగమునకెల్ల నుదయగిరిని రాజధానిగఁ జేసికొని, విద్యారణ్యసోదరుఁడును వేదములకు భాష్యకర్తయు నగు సాయన మంత్రిత్వమున, నుదయగిరి రాజ్యమునకు పాలకుండై, సుకరముగ దానిఁ బాలింపఁ దొడఁగెను. సామ్రాజ్య ముఖ్య సేనానాయకుఁడును,

మంత్రియు, యుగంధరుఁడు, ననఁ దగిన మాధవమంత్రి
రాజ్యభాగములకుఁ బ్రతినిధియు నయి పేర్కొనఁబడెను.
ద్వితీయుఁడగు బుక్కరాయఁడు. కంపన్న మైసూరు
ప్రాంతములకు గవర్నరు. మొట్టమొదట నతఁడు కడ
మొగ్గ, యుద్ధానికిన్న ములు మొదలగు మండలముల నక్రమిం
చిని నాక్రమించెను. ఇతనికి అనంతశాస్త్రి
ముని నామకుఁడు నొసఁగెను. ముద్దప్ప రాజ్యము
నకు రాజధానిగ నుండిన పెనుగొండ దుర్గములగు
చంద్రగిరికోటయు (చంద్రగుత్తి) గోపాలన సామంతరాష్ట్ర
ములతోఁ జేర్చికొని, గాఢ బ్రాహ్మణుఁడగు మాధవ
మంత్రి సాయమున బాలెంగి సివాణమునఁ బాలించిన
మనుమఁడు. ముమ్మడిపాలుఁడు నను భూతలము
నెల్లూరు దెక్కలినాఁడు (మొలవాయి) రాజ్యము
నాక్రమించి యందుల కేర్పడిన పాలనకర్త. ఈసోదరుల
వలుగురివశమునున్న రాష్ట్రములు నాల్గునుగాక విద్యా
నగర సామ్రాజ్యమునకుఁ జెందిన మఱి రెండు ఖండము
లలో, బరకూరు మంగళూరు భాగములు చేరిన తుళువ
రాజ్యము హరిహరగౌడరాజు పరిపాలనమునను, రాజ
గంభీరరాజ్యము కుమారకంపరాయుని (బుక్కరాయుని
కొడుకు) ప్రాతినిధ్యమునను నుండెను.

౩ సామ్రాజ్యాభివృద్ధి.

హరిహరుఁడు పదేశగజారోహణాధిప ప్రభుఁడు.
... తన ప్రజకుం బట్టాభిషేకమునఁ గలెను నాక

స్వకీయోపద్రవముల నెఱిఁగి, వానిఁదొలఁగించుటకై తొలు పొల్త సైనికబలము విశేషముగ హెచ్చించెను. ఆతఁడు శత్రురాజులవలన దేశమునకుఁగల్గెడు నొత్తిడులను వారించి, విస్తారముగ నైశ్వర్యము గడింపఁగల్గుట దాని మూలముననే. ఉత్తరహిందూస్థానపు నవాబులవలె దక్షిణదేశమునందలి హిందూరాజులుఁగూడ నొండొరులతోఁ గలహించుకొని రాష్ట్రభాగములను విప్లవకర స్థితికిఁ దేఁబూనిరి. అట్టిపాలకులను లోఁగొని, వారి రాష్ట్రముల నాక్రమించుటకయి ఢిల్లీశ్వరుఁడు యత్నించియు, నప్పటికే విద్యానగరసామ్రాజ్యము బలవత్తమ దశకు వచ్చియున్నందున నంతటితో నుడిగెను. హరిహరుఁ డాహిందూప్రభువులను జేరఁదీసి వారిలో నైకమత్యభావము పాదుకొల్పి, వారిరాజ్యముల యందెల్లెడల నతిశయించియున్న యరాజకత్వముఁ దొలంగి, యారాష్ట్రములఁ గ్రమపథమున నునిచెను. ఆతఁడు సింహాసనమునకు వచ్చిన రెండేండ్లకు ననఁగా ౧౩౩౮ వ సంవత్సరమునాఁటికే విద్యానగరరాజ్యము పశ్చిమ సముద్రతీరమువఱకు విస్తరించినది. పడమటి సముద్రతీర ప్రాంతమున నున్న కదంబవంశమునకుఁ జెంది, హోన్నావరుపుర నాయకుఁడుగనుండిన యొక పాదుషా, హరిహరునకుఁ బాదాక్రాంతుఁ డయ్యెను. ఆతీరమునందలి మండలేశ్వరులు మఱికొందఱు హరిహరునకు లొంగిపోయిరని యెపిగ్రాఫికా కర్ణాటిక (సం, ౯— పుట ౩౯) తెల్పెడిని.

కర్ణాటకసామ్రాజ్యమునందలి కైవారము ప్రసిద్ధ్యానగర పశ్చి
మ తీర సంకీర్ణమైరి. ఆసముద్రకోట శ్రీశైలముదాకా వ్యా
పిన దీపశిఖుండే. హరిహరుని మహాదేశానుసారి మహాన
మగు కర్ణాటకమునఁ నాల్గుండ్రు సామ్రాజ్యాలుగ నిర్ణ
యించెనను టయుండియున్నాటికేర్పెట (సం ౧౩-పుట ౬౩)
మహిమమును. బంగారమును మొనగలుగొని చేసిన్నదు జనుంగల
శాశ్వతీర మంగారము సాధనమ్మరి పశ్చిమమెన్నను.
దక్కనున ననేకరాజ్యములును ఓరుగల్లు చేరి వ్యా
సముద్రము కొంకణము మున్నగు రాష్ట్రములభాగములు
స్వాధీనమగుటచే, 'అర్థశాస్త్ర అర్థశక్తి ఫల:' మనువచనము
హరిహరునియెడ సార్థకమునొందినది. ఇంతటి సామ్రా
జ్యమున కధినాయకుఁడగుటచేతనే యీ నృపచంద్రుఁడు
'పూర్వపశ్చిమ సముద్రాధీశ్వరుఁడను ఖ్యాతిఁ బడసెను.

౨. గుణశీలము.

౧. ధర్మపరిరక్షణము — ఈ రాజనరేంద్రుఁడు తన
సామంత ప్రభువులపైఁ దఱచువిజృంభింపవచ్చెడు విరోధు
లగు సుల్తానులనుదాఁకి, వారికజేయుఁడై మెలఁగుచు,
సామ్రాజ్యమునందలి పాలకులయుఁ బాలితులయు నార్ష
ధర్మములఁ బరిరక్షింపఁ దివిరెను. స్థానబలమును ధన
బలమును సైనికబలమును నపరిమితముగఁ బొందె. మిగుల
బలాఢ్యుఁడగుటచే నీసామ్రాజ్య మన్నిదరించిన
వాఁడగు శత్రులకుని వెన్నుకొడవ లోడించి, పెనుకొ
ప్రత్యాయ మాతని సేనను రెండేండ్లకాలము కోటవెలుపల

నే యడ్డగించి, చివరకుఁ బరాభూతముగ నొనర్చెను.

౨. తుఘలకుని యున్మత్తచేష్టలు — మహమ్మదు దక్షిణదేశమునుండి యట్లు తిరిగిపోయిన తర్వాత, సుల్తాను హిందూస్థానమున నాతని స్వేచ్ఛాచరణమును జిత్రచర్యలును ఘోరరూపముఁ దాల్చినవి. ధనార్జనమునకై యాతఁడు పలుదెగల పన్నులువిధించి ప్రజలను బాధించెను. బీదసేద్దలలోఁ బసులు మేపుకొనుటకును పూవులమ్ముటకును బత్తియేకుటకును జవరకు వంటచేయుటకునుగూడఁ బన్నులేర్పఱచెను. కొన్నియెడల నేలపన్నువిలువ వెనుకటికంటెఁ బదిరెట్లు నిరువదిరెట్లు సహితము హెచ్చించెను. రైతు లీపన్నులభారము మోయలేక సేద్యము చాలించుకొని, పంటభూములను గాఁపురమున్నయిండ్లను గొడ్డుగోదలను విడిచి, దక్షిణమునకుఁ బరుగువారిరి. చక్రవర్తి, మహమ్మదీయ మతప్రవిష్టులుకండని హిందువులను నిర్బంధించుచు, నందులకుఁ దప్పెడువారిని బహుభంగుల బాధింపఁజొచ్చెను. అత్యల్పమైన తప్పిదమునకుఁగూడఁ గనుగ్రుడ్లు పెఱికించుట, కాలుసేతులు నఱికించుట, శూలములపై దగవేయుట, ప్రాణములుండఁగనే చర్మములొలిపించుట మున్నగు ఘోరశిక్షలకుఁ బ్రజలను గురిచేయసాగెను. బీదలనెందఱనో నిష్కారణముగ వేటాడించిచంపెను. ఈభయంకరయాతనలకుఁ దాళలేక వేలకొలఁది జనులు దక్కనుకుఁ బాఱచి, యుం దలి యాంధ్ర కర్ణాట విద్యానగరరాజ్యములలోఁ దల

దాఁచుకొనఁగోరెను. ఈ [illegible] సామ్రాజ్యమునుగూర్చి యిట్లు [illegible] జనులకు [illegible] ఫెరిష్టా [illegible] మహమ్మదీయుల [illegible] [illegible] యాలిని, పాండ్యరాజుల [illegible] రాజ్యములను [illegible] హరించుచు [illegible] [illegible] దక్షిణదేశ ములనెల్ల [illegible] [illegible] [illegible] రాజ్యములనన్నిటి [illegible] [illegible] దేశములకు [illegible] తొలుదొల్త [illegible] క్రీ. శ. [illegible] గణనాతీతమగు సైన్యముతో గదలెను.

౩. ఆతని కడపటిదండయాత్ర — తెలుఁగు ప్రతాప రుద్రుని యనంతర మోరుగంటి సింహాసనముఁబొంది, యాంధ్ర త్రిలింగరాజ్యములను పాలించుచుండిన ప్రతాప రుద్రుని కుమారుఁడగు కృష్ణరాజు, ఢిల్లీశ్వరుఁడు తనపై నెత్తివచ్చుచున్నాఁడను పిడుగువంటివార్త విని, హరిహరుని సాయము వేఁడెను. హరిహరుఁడావఱకె తుఘులకు దురాగతములను దురాశయములను నెఱింగినవాఁడగుటచేత, నెటులైన మహమ్మదుసుల్తానులనుండియు వారిమతమునుండియు దక్షిణదేశజనులను - వారి సనాతనాచారధర్మములను - హిందూజాతీయతను - స్వాతంత్ర్యమును - గాపాడి, దేశసౌభాగ్యము నెల్లవిధములఁ బెంపొందించుటకు దీక్షవహించియున్నవాఁడగుటచేతను, నమ్మహాసామ్రాజ్య తమ్ముఁడగు బుక్కరాయని తోడను విస్తారసైన్యము

తోడను విత్తముతోడను వెళ్ళి, కృష్ణరాజు - బళ్ళాల దేవుఁడును - బెక్కంపుర్రి రెడ్డిరాజులు - బాసటయైనిలువ యవనసైన్యమును మార్కొనెను. తన భుజాటోప గరిమం బరిపూర్ణముగ నెఱుఁగదగి చక్కనితఱి తనకు లభించినందులకై బుక్కరాయఁ డుప్పొంగి, తురుష్కసేనఁజొచ్చి, రణోత్సాహముచే జయజయ నాదములు సలుపుచు, వీరావేశమున నున్మత్తునిమాడ్కి దుష్ట సురాకల నెల్ల దునుమాడి, వాని క్రొన్నెత్తుటివాఁకలచే సమరాంగణముఁ జిత్రవిచిత్రసరణిని గయిసేసెను. అంత హతశేషులగు ముసలిమానులు పరువులు వెట్టుటఁ దిలకించి, బుక్కరాయఁడు వెనుదగిలి వారిఁ దఱిమితఱిమి వధించెను. కర్ణాటక మంతయును హిందువుల వశమైనది. ఓరుగల్లు పర్తిగను - నాప్రాంతమునందలి మిగిలినభాగము లన్నియును - మహమ్మదీయుల యాధిపత్యమునుండి తొలఁగెను. దక్కనున నొక్క దేవగిరి తప్ప మఱెద్దియును మహమ్మదీయులకుదక్క లేదు.

అలాయుద్దీన హసను - బహమనుఁడు

విద్యానగరసామ్రాజ్య మిట్లు సక్రమాభివృద్ధి నొందుచుండఁ, గొంతకాలములోనే దానికిఁబ్రత్యర్థి నుత్తరమున భామినీ రాజ్యమొకటి నెలకొనెను. దాని సంస్థాపకుఁడు 'హసన్ గంగూ భామినీ' యను తురుష్క రాజు. తొలుత నితఁడు ఢిల్లీ సుల్తానునికడ పళవాయిగ నుండిన శూరుఁడు. అందు వీరావతంసమని పేరొంది

కొంతదికాలములోనే చక్రవర్తుల జాఫరుఖాను
సామ్రాజ్యమునకు విరోధముఁ జేసిన కొందరిని. ఇతఁడు ఢిల్లీ
చక్రవర్తికి విరోధియై యుండినట్లు యావజ్జీవము తిరుగఁ
బడి, చక్రవర్తి యొద్దనుండు 'ఇమాద్ ఉల్ ముల్క్'
అనువానిని వధించి, జాఫరుఖాను వలీ గుల్బర్గా
పట్టణమును రాజధానిఁ జేసికొని, దాని పాలింపనారం
భించిన స్వాతంత్ర్యరాజ్యము. గుల్బర్గా యందిట్లు
క్రీ. శ. ౧౩౪౭లో నిర్మించబడి దక్షిణమున నెలకొల్పఁబడిన
రాష్ట్రమే బహమనీ రాజ్యము. ఆ రాజ్యమును స్థాపించిన
మీఁదజేరుఁడు నూతనముగ ధరించిన నామము 'అల్లా
యుద్దీనుషాహా' యనునది. ఈ యల్లాయుద్దీనుషాహా
యనతికాలముననే దక్షిణమునఁ గృష్ణానదివఱకుఁ దన
రాజ్యమును విస్తరింపఁజేసి, మెల్లమెల్లఁగ విద్యానగర
సామ్రాజ్యము సమీపించి నిలిచిన, నిక్కలోని
బల్లెము. ఆ సామ్రాజ్యాభివృద్ధి గాంచి కనుగుట్టుటచే
సితురుష్కపాలకుఁడేమి లేని దానిని హరింప నువ్విళులూరఁ
జొచ్చెను. విద్యానగరాధీశుఁడగు హరిహరుఁడును, నాతని
సోదరులును, సామ్రాజ్యాధిపత్యమునకై నిరంతరకలహ
మున కేమాత్ర మవకాశ మొసఁగియుండినను, నందువలన
నీ నవాబునకు మహత్తర ప్రయోజనమే పొసఁగియుండె
డిది. ఆసుల్తాను క్రమక్రమముగ విద్యానగర రాజుల
గొప్పగొప్ప రాష్ట్రములను నగరమునుగూడ నాక్రమించి
తదీయ సామ్రాజ్యవృద్ధి కొక్కమరణప్రహారము వైచి

యుండెను. హరిహరరాదు లోకనైపుణ నల్లాయుద్ధ
సాహసములతోఁ బోరాడుచుండియు, నిరంకుశవంశ నిరుర
రాజ్యములనుగెలిచి సామ్రాజ్యము వృద్ధినొందింపఁగల్గు
టకు, వారిలోని ప్రగాఢమగు నైకమత్య దీక్షయు సన్యో
న్య భక్తివిశ్వాసములునే ప్రబలతరకారణములు. హరి
హరుఁడు రాష్ట్రపుఁ గొలిమేరలను శౌర్యధనులగు నీసా
భటుల సంరక్షణమునకునిచ్చి, యూపార్శ్వముల శత్రు
వులు తలయెత్తకుండునట్లొనర్చెను.

11. అభివృద్ధికిఁ గారణములు.

దండయాత్రలలో సోదరులు నలువురు శౌర్య
నిధులగు నళియబొల్లప్పయు నన్నెలగు రెడ్డిరాజులు
నిశేషించి తోడ్పడినను, ముఖ్యముగ రెండవతమ్ముఁడగు
బుక్కరాయని బలపర్వమే హరిహరుని సర్వజయముల
కు. కేంద్రస్తంభమువలె నాధారభూతమైన దన
వచ్చును. ఈబుక్కరాయఁడు ద్వాదశముద్రము మొ
దలు సాలుపట్టు ములను శత్రుముఖమునుండి తప్పించి,
తమరాజ్యములోఁ జేర్చెను. సామ్రాజ్య సంపాదయు
నారుఖండములుగ విభజించి, వానిని కేంద్రప్రభుత్వముతో
సంబంధముచుటకుఁగావించిన యాతని ప్రయత్న మత్యధిక
మైనది. బుక్కరాయఁడింకటి భౌగోళికపరిచయమున
శాస్త్రనిష్ణుఁడును నగుట, హరిహరు సింహాసనారోహణము ద్వితీ
యుఁడగు సంపద్ఘనుఁడు. తాను న్యాయమార్గమున సామ్రాజ్య
మునకు జక్కని కీర్తిగావలసియుండినను, సర్వసైన్య యాధిపత్యము

శిథిలములనున్న నైఋతింగనుబడు దృశ్యము

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

౭. సామ్రాజ్యసూత్రధారి

హరిహరుఁడు [illegible]
[illegible]
[illegible]
[illegible] ముఖ్యములు
కెల్లఁ బ్రధానసరిహద్దు [illegible] అనఁదగిన [illegible]ము–
[illegible]ము–[illegible] కోటలు–
వీరభట సురక్షితములైన దుర్గములు–ననుకూలపడుటకును,
సోదరులయు దండనాథపతులయు శౌర్యవిస్ఫూర్తి ప్ర
ధానకారణమనుట నిస్సంశయము; కాని యీవిధమన్నింటి
కిని మూలశక్తియగుచు మహామేధావిశారదుఁడై, హరిహరు
నకుఁ గులగురుఁడును నమాత్యపుంగవుఁడును నయి,
ముఖ్యములగు రాజ్యవ్యవహారములలో నెల్లఁ బ్రవేశము
గల్గించుకొని, రాజున కన్నివేళల సత్క్రియాలోచనలఁ
దెల్పుచు, విద్యానగరసామ్రాజ్యాభివృద్ధికొఱకు కర్తవ్యాం
తము పరిశ్రమించి, క్రమపథమున దానిని నడిపింపఁ
జాలిన సూత్రధారి యొకఁడుండెను. అతఁడే—

విద్యారణ్యస్వామి

౧. జననము—సంబంధులు— ఇతనిది బోధాయన సూత్రము; యజుశ్శాఖ; భారద్వాజ గోత్రము. తండ్రి మాయణాచార్యుఁడు; తల్లి శ్రీమతి. ఎనిమిదవ శతాబ్దమునందియుఁ బ్రసిద్ధి వహించిన శంకరాచార్య పీఠమునకుఁ జెందిన పురుషుఁడీతఁడు.

"శ్రీమతీ జననీ యస్య సుకీర్తి ర్మాయణః పితా;
సాయణో భోగనాథశ్చ మనోబుద్ధీ సహోదరౌ
యస్య బోధాయనం సూత్రం శాఖా యస్య చ యాజుషీ;
భారద్వాజకులం యస్య సర్వజ్ఞః సహి మాధవః."

—పరాశరమాధవీయము.

పూర్వాశ్రమమున నితని పేరు మాధవుఁడు. సన్న్యాసము పొందినపిదప 'విద్యారణ్యు'లను పేరు వచ్చెను.

విద్యారణ్యుని సోదరులలోఁ బ్రథముఁడు సాయణుఁడు, ద్వితీయుఁడు భోగనాథుఁడును. సాయణుఁడు సాహిత్యాదుల రచించుచు కంపభూపతికడను పిమ్మట రెండవ సంగమునియొద్దను ముఖ్యామాత్యుఁడుగ నుండియున్నవాఁడు. భోగనాథుఁడు క్రీ. శ. ౧౩౩౦వ సంవత్సరమున శ్రీవిద్యాతీర్థస్వామిచే శృంగేరీపీఠమునకు నియమింపఁబడి, నాఁటిమొదలు 'భారతీతీర్థ' యనఁబడి, తన జీవితకాల మంతయు సరస్వత్యారాధనమునే గడపి, నూఁబది సంవత్సరములకుఁ బిమ్మట ౧౩౮౦వ యేఁట స్వర్గస్థుఁడాయెను.

౩. గురుభక్తియము— మాధవ విద్యారణ్యులు '[illegible] విద్యాతీర్థ మహేశ్వరం' అని తమ [illegible] చెప్పినట్లు [illegible] విద్యాతీర్థస్వాములు [illegible] అని స్పష్టమగుచున్నది. [illegible] శ్రీకంఠుడు [illegible] [illegible] [illegible] [illegible] వాస్తవములు [illegible]

(శ్రీభారతీతీర్థులు)

విద్యాతీర్థ మహాశ్రీయుక్త హృదిస్థిత శ్రీకంఠ మన్యాహతమ్
'సభావ్యాప్త్యాపతీ తీర్థ యతీంద్ర చతురాననామ్' —భారతీతీర్థ.
'శ్రీకంఠస్య గురుః పతిర్నటి గుండౌ శోకత్రయీ సమదృశః'
—మహాగణపతి స్తవము.

ఇట్టి శ్రీకంఠుడు మాధవవిద్యారణ్యులకేకాక యితని సోదరులగు సాయనభోగనాథులకుగూడ నాచార్యుడయి యుండెనని తెలియుచున్నది. మాధవుని ప్రథమ గురుడగు విద్యాతీర్థస్వామి గతించిన యేండ్లు సిద్ధి నొందెను.

౪. భాషాసేవ— యవనుల లోకవైపునుండియు జైనులింగాయత వైపునుండియు స్వమతవ్యాప్తిగావించుచు, నాస్తికధర్మక్షయమునకు హారితీయుచుండుటచే సి యాఖాండ ధిషణాధురంధరుడు, పూర్వపరాశ్రమముల

యుండెఁ దన జ్యేష్ఠానుజుఁడగు సాయన సాయమునను, ననేకవిషయములలో లోకోత్తరములగు గ్రంథములను బెక్కింటిని రచించి, వైదికధర్మాభివృద్ధికి మిక్కుటముగఁ దోడ్పడెను. ఇందుచేఁ గీర్వాణభాషాయోషకు నయిత మిమ్మహనీయుఁ డత్యనుపమానమైన సేవ యొనర్పఁగలిగెను. ఈతఁడు వేదభాష్యకర్తయు పరాశర మను స్మృతులకు వ్యాఖ్యాతయును; వెండియు కాలమాధవ్యము-వ్యవహార మాధవ్యము-నిత్యాది గ్రంథసంగ్రాహక విద్యాసాగరుఁడు నిత. ఈతని వేదాంతగ్రంథములలో జీవన్ముక్తిప్రకాశము- పంచదశి- సుప్రసిద్ధములు.

౪. నగరనిర్మాణము— శ్రీమాధవవిద్యారణ్యుని కాలము నేనుకటి యానెగొంది రాయవంశ వినాశము నకుఁ గారణమయ్యెనని కొందఱుచరిత్రకారులు నుడివెదరు. జంబుకేశ్వరుని యనంతర మారాష్ట్రమున నరాజకము ప్రబలుటవలన నీయతీంద్రుఁడు విరూపాక్షక్షేత్రమునకు విజయముచేసి నవీన నగరనిర్మాణమునకు హరిహరునిఁ బ్రోత్సాహపఱిచెననుట సువ్యక్తము. తరువాత నూతన సామ్రాజ్యమున కా రాజోత్తముని నాయకునిగ నభిషిక్తునిఁ జేసి, తదభివృద్ధికిఁ బెక్కుభంగులఁ దోడ్పడెను.

౫. తపశ్చర్య— నగర నిర్మాణకాలమునాఁటికే యీమహాపురుషుఁడు సన్న్యాసాశ్రమమును స్వీకరించి పదునేనేండ్లయియుండెను. ఈనిష్ఠతోడియుఁ గేవల సాత్త్వికోన్నతిచేఁ బెక్కేండ్లు తపస్సుచేసి, లక్ష్మీసాక్షాత్కా-

రమును ... గా ... సేనను ... వర్ణ ... సహాయుల
సహాయమున ... ముల ... రాజులను ...
గలిగియుండె ...

తే॥ "సకల విద్యాప్రవీణుండు ప్రౌఢ జనవరేణ్య
యమ్మగామాని శ్రీలక్ష్మి ♦ వసుసరించ
మహిత చింతామణి మంత్రి ♦ ...
సాత్వికోన్నతిఁ బ్రత్యేకంక్షాం ♦ జపముఁ జేసె.

క॥ అమ్మనిందిరా మందిరండు...... వసుకు నమ్మగారాని
తోడు గావలయు నని... ..

తే॥ అమ్మహాదేవతోత్తమ ♦ ట్లనియె నపుడు
వేడ్క మీనాంక నాశేరి ♦ వెలయుచున్న
పురిముంగాళంపవళయుం ద ♦ త్పుట్టుమున...
జెలఁగి సంతతమును నీవు ♦ నిలువఁదగును.

చం॥ అనవిని యాదవాంకమణి ♦ యమ్మని చంద్రునితోఁ దఁబల్కె నో
వినుత గుణాఢ్య! నేను వెను ♦ వెంటనె వచ్చెదఁ బొమ్ము
ముంగలన్......" —కృష్ణరాయవిజయము.

౬. మంత్రిత్వము—విరూపాక్షరాయనకు విద్యానగరసామ్రాజ్యమునకుఁ గిరీటధారియగు పర్యంతము విద్యానగరరాజులయొద్ద మాధవవిద్యారణ్యుఁ డమాత్యశేఖరుఁడుగనుండి, రాజకీయ వ్యవహారముల ననాయాసముగ నిర్వహించెను. ఈ మహామహుని దివ్యసామర్థ్యతయుఁ బ్రతిభాప్రకర్షయునే విద్యానగరాభివృద్ధికి ముఖ్యహేతువులుగ నుండినవి. ఈ యతీంద్రుఁడు తన యేనుబదవయేఁట శృంగేరీపీఠము నధిష్ఠించి, ౧౩౮౬ లోఁ దన యెనుబదియైదవ సంవత్సరమున సిద్ధినొందెను.

13. సామ్రాజ్యపాలకులు.

అనేకశతాబ్దములవఱకు బలాఢ్యులగు హైందవ ప్రభువులే విద్యానగర సామ్రాజ్యమును బరిపాలించుట సంభవించెను. ఈహేతువున నుత్తరహిందూస్థానము నందలి సుల్తానులధికారముకొఱకును రాష్ట్రసమాక్రమణార్థమును రెండుశతాబ్దములకాలము దక్షిణాపథము వంకఁ దలయెత్తి చూచుటకుఁగూడ సాహసింపరైరి. విద్యానగరపాలకులు ధనరాసుల నపరిమితముగఁగూర్చి, వానిని బర్వతబిలములలో దాఁచుచుండెడివారు. ఈ విషయ మారాజులకును వారియాప్తులగు నమాత్య మండలికిని దప్ప, నన్యులకుఁ దెలియుచుండలేదు. ఆ రాజుల యిలువేలుపు విరూపాక్షేశ్వరుఁడు. మత సహనము విద్యానగర ప్రభువుల కొక స్వభావగుణ మయి యొప్పెను. చాళుక్యులకువలె నాన్నృపతులకుఁ గూడ వరాహరూపము సామ్రాజ్యచిహ్నము. విద్యా నగర రాజధాని కర్ణాటకదేశమున నెలకొనినను తదీయ సామ్రాజ్యాధినాథు లాంధ్రులగుటచే మాతృభాషాభి మాన తత్పరులై యాంధ్రకవులను పండితులను జేరఁదీసి గౌరవించుచుఁ, దన్మూలమునఁ ద్రిలింగభాషను బోషించిరి. ఈవిషయము మున్ముందు విపులముగ వివరింపఁబడును.

14. హరిహరుని దానశాసనములు.

విద్యానగరమునకు వందలకొలఁదిమైళ్ళ దూర ముననున్న శృంగేరికి సమీపమునందలి 'కాపలూ'రను

నామాంతరములుగల మహావ్యక్తులు [illegible]
[illegible] [illegible] [illegible]
[illegible] ౧౪౦౩ [illegible]
[illegible] [illegible] [illegible]
[illegible] [illegible] (సోమనాథ)
[illegible] [illegible]
[illegible] [illegible]
[illegible] [illegible]
చేసినట్లు క్రీ.శ. ౧౪౦౩ [illegible]
[illegible] [illegible]
[illegible] [illegible]
మున [illegible] [illegible]
[illegible] [illegible]
రాజుల [illegible] హరిహరరాయల 'పెదకోమటి' [illegible]
సర్వజ్ఞ [illegible] (౧౪౦౩-) [illegible].
హరిహరరాయలను, నాతని సామంతులు [illegible] [illegible]
[illegible] [illegible]. [illegible] [illegible]
[illegible], రాజ్యపాలనము సేయుచున్న కాలమున, [illegible]
మయమునందే [illegible] [illegible]
[illegible] జయించి, యవనులకు [illegible]
భారతీతీర్థ శ్రీపాదుల వారి శిష్యుడు [illegible]
[illegible] - హరిహరరాయల [illegible] [illegible]
పూర్వకముగ సమర్పించినట్లు, క్రి. శ. ౧౪౦౫ (శా.

౧౨౬౭ పార్థివసంవత్సర ఫాల్గుణబహుళపంచమి) నాటి శృంగేరి శాసనము నిరూపించుచున్నది. హరిహరుని తమ్ముఁడగు బుక్కరాయఁడు అప్పటికే విద్యానగర సామ్రాజ్యమునకు యువరాజయి యున్నట్లు కూడ, నీ దాన శాసనములవలనఁ దెలియనగును. ఈ దానశాసనములు హరిహరుని దిగ్విజయమునుగూర్చి చాటుచుండుటతో, నాతఁడు మైసూరురాష్ట్రమంతయు నాక్రమించినవిషయమును, ప్రభువియెడఁ బ్రజకును బ్రజయెడఁ బ్రభువునకును గల భక్తి విశ్వాసాతిశయములను, రూఢిపఱచుచున్నవి.

హరిహరుఁడు విశేషవిత్తముతో మహాసామ్రాజ్యమును బుక్కరాయని యధీనముచేసి, క్రీ. శ. ౧౩౫౦ వ సంవత్సరమునఁ గీర్తిశేషుఁడయ్యెను.

[illegible]





[illegible]



[illegible]

[illegible] స్వాతంత్ర్యవాదులు శ్రీ యం. కే. [illegible]

౮

మొదటి బుక్కరాయలు (క్రీ.శ. ౧౩౫౬-౧౩౭౭).

1. శ్రావిశితరాజుల పరిత్రాణము.

హరిహరరాయని కాలమున ... బుక్క రాయలు సింహాసనము నధిష్ఠించెను ... సామ్రాజ్య నిర్మాణమున హరిహరరాయలు పరిశ్రమము వహించియున్నను, దానిని నిలిపి పెట్టుటయందును — సామ్రాజ్యమును విస్తరింపజేసి రాష్ట్రముల నొక త్రాటిలోను — బుక్కరాయడు పరిశ్రమించి వహించియున్నందున, నితడు కీర్తిశాలి యగుచున్నటికి విజయనగరసామ్రాజ్య మత్యంత బలపత్తనస్థితి నందియుండెను. రాయడు శౌర్యధనుడగు రాజగుటచే నగ్రజనియొలుబడి సమయముననే యాతడు తురుష్కులను వధించి, తుంగభద్రానదికి దక్షిణముననున్న రాష్ట్రమంతయును, దూరముననున్న దేశములను జయింపంగ్లెనని పాఠకులు గ్రహించియున్నారు. రాయడు బళ్ళాలరాజులకును నోరుగంటి ప్రభువులకును దక్కిన సామంత నృపతులకును నాదర్శమై, వారి యున్నతిని కోరించి నన్నివిషయములం బ్రియమొందుచుండెను. దక్షిణదేశమునందలి రాజు లందఱును గల్పకమువలెం దనుకు

రక్షకముగనుండెడి యీ విద్యానగరపాలకుని పురోభివృద్ధి
యే నిరంతరము నభిలషించుచుండిరి. బుక్కరాయని
సమయమున నుత్తరహిందూస్థానము 'ఫిరోజు' అను
వాని పరిపాలనమున నుండెను. ఆపాదుషా తనపినతండ్రి
(మహమ్మదుతుఘులకు) నిర్మించిన కఠోరశాసనముల నెల్లఁ
దొలఁగించి, ప్రజాహితమున కత్యవసరములగు కైంకర్య
ముల నెన్నింటినో కావించి దొడ్డరాజని పేరొందినను,
నాతని మతవిద్వేషము మాత్రము హిందువులకు దుస్సహ
మయ్యెను. హిందువుల మతగ్రంథములను వారి దేవ
సదనములను విగ్రహములను ఫిరోజు పాడొనర్చుటయే
కాక, ముసల్మానుఁడు కాని హిందువునకును జుట్టుపన్ను విధిం
చెను. దానిఁ జెల్లింపలేక యెందఱో ప్రాణములను గో
ల్పోయిరి; కాని పాదుషా పన్ను గ్రహించుట మాత్రము
మానఁడయ్యెను. నాస్తికమును నవలంబించుట లంచ
ములు గ్రహించుటయునవలె నపరాధముక్రిందఁ బరిగణించి,
యట్టివారికి శిక్షవిధించుచుంటినని, ఫిరోజు స్వీయచరిత్ర
మున వ్రాసికొనెను. హిందువులు నాస్తికు (కాఫరు)
లనుట మహమ్మదీయుల భావము. ఇట్టి నిరంకుశాజ్ఞ
కారము తీవ్రబాధాకరమగుటచే, మతాభిమాన నిరతు
లగు హిందువులనేకు లభిజనము వీడి, శాంతికర జీవనము
నకై బుక్కరాయని కాలమునను విద్యానగరము
నకు జేరఁదొడఁగిరి. వైదికమతావలంబులకు మాత్ర
మేకాక మతాంతరుల సుస్థిర సుఖజీవనమునకును విద్యా

నగర మహాద్వారమై వెలసెను. ఒకనాఁడు [illegible]
సామ్రాజ్యమెల్ల ప్రసిద్ధి గాంచెను, [illegible] భామినీ
రాజు [illegible] [illegible]
ప్రబలతర ప్రయత్నములు గావించుచు, [illegible] కల
హములఁ గల్పించుకొని, తమను విద్యానగరముపై [illegible]
యెత్తుచుండిరి. భామినీసుల్తానుల [illegible] ద్వేషము [illegible]
[illegible] సంవత్సరముల కాలము [illegible] కొనసాగినది.

2. మహమ్మదుషాతో యుద్ధము.

బుక్కరాయఁడు భామినీ సుల్తానులతో రెండు పర్యాయములు పోరవలసి వచ్చినది. ఇందు మొదటి పోరాటము ౧౩౬౬లో మహమ్మదుషాతోను, రెండవది ౧౩౭౫లో ముజాహిదుషాతోను, సంభవించెను. భామినీ రాజులు విద్యానగరముతో జగడము పెట్టుకొనిన యీ రెండు తడవలును బొందిన ప్రయోజనము కానుపింపకుని గలుగదయ్యెను. వారు విస్తారమగు సైన్యముఁ గోల్పోయి విశేష వ్యయప్రయాసములకుఁ గూడ లోనైరి. రెండవవాఁడగు ముజాహిదుషా రెండుమాసములును దన తెగువకుఁదగిన పరిభవమే పొందెను. ఈయుద్ధములను రెండింటిని గూర్చి ఫెరస్తావిషయభాగములను బట్టియిట్లు సంగ్రహించెదము.

౧. బుక్కరాయనిఁజెనకుట — ఒకనాఁటి సాయంకాలమున నానం దారామము నుండి, యపుడపుడే బహిర్గతమగు నూత్న వసంతసమయ సాంధ్యరాగప్రభ

లు గండభాగములఁ జుంబించి, సుల్తానుని వదన బింబ
మున కొంకనవీన తేజముఁ గూర్చుచుండ, నాతఁడు తన
విశ్రామ భవనముననున్న మెత్తపై సుఖోపవిష్టుఁడై
యిరుగడల నంగనామణు లొసంగెడు నాసవమందుకొని
దాని మనసార సేవించుచు, సంతోషసాగరమగ్నుఁడై
మనోన్మత్తతచే నొడలెఱుఁగకయున్న తఱి నిరువురుగా
యకు లరుదెంచి, తత్కాలోచితములును మానసోల్లాస
సంజనకములును నగు గీతముల శ్రవణపేయముగ గాన
మొనర్చి, ప్రభుని బ్రహ్మానందపరవశునిఁ గావించిరి.
తోడనే మహమ్మదుషా యా గానకళాధురంధరులకుఁ
బారితోషిక ద్రవ్యము విద్యానగర ధనాగారము నుండి
యీయవలసినదని, యాప్రభున కుత్తరువుచేసెను. ఒడ
లెఱుఁగక పాదుషా పంపిన యాసందేశపత్రము నిండు
కొలువులోనున్న బుక్కరాయుని కందినది. ఆతఁడు
దానిఁగాంచినంతనే క్రోధఘూర్ణితనయనుఁడై, యాలేఖఁ
గొనివచ్చిన తురుష్కభటుని నొకగార్దభముపై నునిచి,
విద్యానగరమునం దంతటను నూరేగించి యహమద్ నగ
రమునకు సాగనంపి విడిచెను. అంతియకాక రాయఁ
డాగ్రహావేశమునఁ ముందు వెనుక లాలోచింపక, విశేష
సైన్యముఁ గూర్చికొని కృష్ణాతుంగభద్రా సంగమస్థలము
నకుఁ బశ్చిమమునఁగల రాయచూరి మండలములోని
ముద్గల్లుప్రవేశించి, యాపురవాసులను దననిశితాసి
ధార కాహుతిచేసెను.

౩. హిందూసేనల యుద్ధోత్సాహము — ఈ వృత్తాంతమును విని మహమ్మదుషా విశేషరోష పరీతాక్రాంత స్వాంతుండై, యా దుష్కార్యమొనర్చిన నిజనవకుని నాయుత్తరక్షణమే తన కాతిథ్యమునకు బలియొసఁగెను. హైందవులొనర్చిన యీ ఘోరావమానమునకుఁ బ్రతీకారముగ నొక లక్షసంఖ్యగల కాల్బలమును గజసైన్యమునుఁ గత్తినొరలనుంచుట కేవలదని పాదుషా ప్రతిజ్ఞసల్పి, తన సేనతోఁ గృష్ణానదిని దాఁటి, విద్యానగర ప్రాంతమును బాలబాలి, ఇట్లు పదివేలమంది పురుషులను స్త్రీలను పశువులను విశసనమొనర్చెను. పిమ్మటఁ గొన్ని నెలలు తాఁ యొంటనే బళ్ళారి తాలూకాయందున్న సిరిగుప్ప మీఁదుగ తుంగభద్రానదిని గడచి, మహమ్మదుషా విద్యానగరమును ముట్టడింపనేఁగెను. అతఁడిట్లు దండెత్తి వచ్చుచున్నవార్తవిని, బుక్కరాయఁడా మహమ్మదీయప్రభుని దారిలో నడ్డగించుటకై, తన సేనానాయకులలోఁ బేరొందిన మల్లినాథుని ౧౩౬౬వ సంవత్సరము జూలై నెల ౨౩వ తేది మహావాహినితోడిచ్చి పంపెను. ఆదవని తాలూకా కౌతాలము నొద్దనున్న విశాలమైన నల్లరేగడ బయలులో, హిందూమహమ్మదీయ సేనలు తారసిల్లినవి. ఇరువంకలవారి ఫౌజులు తెల్లవాఱినది మొదలు సాయంకాలము నాల్గుగంటలవఱకు, సముద్రతరంగములవలె నేకముఖముగ నొండొంటిని డీకొనుచుఁ, బెల్లుగఁ బోరుసల్పెను. మొట్టమొదట విద్యానగరవీరులు మిగుల

విజృంభించి, మహమ్మదీయ భటుల వేఁడినెత్తుటి ప్రవాహమును వెడలించిరి. తురుష్కదళము ఛిన్నాభిన్నమై దశదిశలఁ బరుగువాఱఁదొడఁగెను. జయలక్ష్మి విజయనగరయోధవర్గమునే వరించెనని యెల్లరును విశ్వసించిరి; కాని యదృష్టదేవత మాఱ్మోగమునైచెను.

3. మహమ్మదీయుల విజృంభణము— ఒకవంక నుండి మహమ్మదుషా పాఱిపోవుచున్న బలఁగముఁ బురికొల్పికొని మూఁడువేల సంఖ్యగల గుఱ్ఱపురౌతులతో వచ్చుచుఁ, గొంతమూలబలము నొసఁగి ముక్రిబుఖానుని ఫిరంగులను గాల్చుటకై వేఱొకవెసఁగా రాఁబనిచెను. ముక్రిబుఖానుఁడు హైందవానీకముపై నగ్నిగోళప్రవర్షముఁ గుంభద్రోణముగఁ గురియించి, శత్రువాహినిని జీకాకుపఱుపఁజొచ్చెను. ఇంతలో మహమ్మదీయ సేనలోని సమరమదపకుంజర మొక్కటి ఘీంకారము సల్పుచు హిందూసేనాసరోవరముఁ జొచ్చి, స్వేచ్ఛగ దానిఁగలఁపఁగడంగెను. ఈభీకరసంక్షోభదశలో విద్యానగరపు గమి కడుంగడుఁజలించి చెల్లాచెదరైపోయెను. ఇంతలో మల్లి దండనాథుఁడు గాఢమగు ఘాతమునొంది సమరస్థలినుండి నిర్గమించెను. యవనుల సైన్య మదిగని, ద్విగుణీకృతోత్సాహమునఁజెలరేఁగి విద్యానగర యోధవర్గమును నేలకుఁ గోలకుఁజొచ్చెను. తురుష్కవీరనిచయము హృదయవిదారణమగు మారణకర్మమున నుపక్రమించి, తల్లియురమునఁ బాల్గుడుచు శిశువులను, నానిసుఁగులకై చేతులఁ

జాగుచు మాతలను, సింహాచలాంద్రిసీమ, కొలకొండపల్లిపరి పాలింపఁదివిరెను. ఆ సమయమున, మహమ్మదుషా బుక్క-భూపతినిఁగదిసి, ససైన్యముగ వచ్చి, సోతిచోటునుండి వేఱొక్కచోటికిఁ దఱుముచుఁ, ఒకనెలదినముల హిందువుల నెల్ల సంహారముచేయుచు వెంబడించఁగా, బుక్కరాయఁడు విద్యానగరముఁ జొచ్చెను. మహమ్మదుషా విద్యానగర మును ముట్టడించి నగరప్రవేశ మొనర్చుటకై నెలదిన ములు ప్రయత్నించెను; కాని యది సాధ్యముకాలేదు. చివరకాతఁడు హతాశుఁడై వెనుదిరిగిపోయెను.

౮. ఫెరిస్తా నిరాధారపు వ్రాఁతలు—విద్యానగర సైన్యము లాసమయమున భామినీ సుల్తానుల మరల వెంబడించెననియు, మహమ్మదుషా యాసనను గ్రమ్మఱ వెనుకకుఁ దఱుముకొని వెళ్ళి, సైన్యములతోఁ హిందువులను వధించెననియు ఫెరిస్తావ్రాసెను. ఇంతటి విద్యానగరము కలిగిన హిమ్మత్‌ఖాను నాయకులకుఁ బారితోషిక ద్రవ్యమొసఁగినచో మరలిపోయెదననియు, మఱెన్నఁడు యుద్ధప్రయత్నములు చేయననియు మహమ్మదుషా బుక్కరాయని కెఱింగించెనఁట! బుక్కరాయఁ డాయొ డంబడిక ననుసరించి సంధిగావించుకొనెనఁట! మహమ్మ దుషా హిందువులకుఁ బ్రబలవిరోధియనుట నిస్సందియ ము. ఆ హేతువుననే యాతఁడోరుగంటి పైఁబడి, యందలి రాజులను దఱుముకాఱియ వెట్టుట పాటసమగుచుండెను. ఓరుగంటిప్రభుఁడగు వినాయకదేవుఁడతని సాష్ట్యములకాఁ

గలేక విస్తారధనమును-మూడుకోట్ల రూప్యముల విలువ గల రత్నఖచితమగు కనకాసనమును-గోల్కొండదుర్గమును-నిచ్చివేచెనట! ఆయోరుగంటి ప్రభునకు బుక్కరాయఁ డాశ్రయము నొసఁగుటకై, మహమ్మదుషాను నిగ్రహించి యాతనితో సంధిపడవలసి వచ్చినది. అట్టి సమయములలో హిందువులు తురకలను తురుష్కులు హిందువులను బరస్పరము కసిదీఱ వధించుకొనియుండవచ్చును; కాని మహమ్మదుషా బుక్కరాయని నాతని సేనతో నొకచోటనుండి వేఱొకచోటికిఁ బలుమఱు తఱిమెననియు, నైదులక్షలమంది హిందువులనొక్కమ్మడి వధించెననియు, నింతటి ప్రయాసవహించియు రాష్ట్రసంపాదన దాహ బాధితుఁడై జయోపేతుఁడైన యాతురుష్కరాజు, పరాభూతుఁడైన హిందూప్రభువునుండి గాయకుల బహుమతికాన్కలఁ గొనుటతోడనే తృప్తినొంది, విద్యానగరముతో నిఁకెప్పటికిని బోరు సలుపుట లేదని దివ్యమెత్తి వెళ్ళెననియు నుడివిన నుడువులెంత సత్యబద్ధములో యూహించుట సులభము. ఫెరిస్తా తురుష్కుఁడై మహమ్మదీయుల ప్రోద్బలమునఁ గట్టివంకఁబొయ్యి దీర్చినట్లు చరిత్రవ్రాసినవాఁడగుటవలన, విద్యానగర ప్రభువులు మహమ్మదీయ సుల్తానులతో యుద్ధముచేసిన పట్టులు వివరించిన సందర్భములయందెల్ల, నాతఁడిట్టిలేతకవికలు సేసియున్నాఁడు. దక్షిణాపథము నందలి వీరాధివీరులలోనెల్ల నొక్కఁడై, వీరబుక్కమహీపతియన



[illegible] మద్వారము.

విరాజిల్లిన యీమహారాజును, ఫెరిస్తా పరమశివభక్తునిఁగను సేవలమెచ్చు హృదయునిఁగను గీర్తించెను.

౩. ముజాహిదుషాతో యుద్ధము

౧. ముజాహిదుషా తమకము — మహమ్మదుషా ౧౩౭౫వ యేఁటఁ గతించెను. అతనియనంతరము రాజ్యారూఢుఁడైనవాఁ డాతని కుమారుఁడగు ముజాహిదుషా. ఫెరిస్తానుడివినట్టి యొడంబడిక నీతఁడుఁ బాటుఁబుచ్చి, రాజ్యపు మేరలఁ గూర్చినవివాద ముకమిషగ నెంచికొని, విద్యానగరముపై యుద్ధము ప్రకటించెను. అదుపరి నాతఁ డపారబలముఁ గొని నదిని దాఁటి సేన నాదోనిముద్గలము వఱకు నడపెను; కాని బుక్కరాయఁడు నగరమున లేఁడనియు స్వసైన్యముగ సొండూరు కొండలకు వచ్చెననియు గ్రహించి, యాతని వెంబడించుటమాని, విద్యానగరమును స్వాధీనముగావించుకొను నాసచే నుత్సాహలేక ముట్టడముఁ దొడఁగఁ బ్రయత్నించెను.

౨. బుక్కరాయఁ డాతనిఁ జిక్కులఁ బెట్టుట — ముజాహిదుషా విద్యానగరపు ముట్టడివలన నిష్ఫలమునొందుఁడై, వేఱొండుపాయముఁ గానక బుక్కరాయని నిర్బంధించు తలంపునఁ, దనసేనను సొండూరి కొండలవంకఁ మరల్చెను. అందలిచిక్కుత్రోవలు వహాబునకుఁ దెలియనివగుటచే, నాతని నాపర్వత సానుతటములలో వలయింపనెంచి, బుక్కరాయఁడు శత్రుసేన కగపడకుండ, నా సొండూరిదుర్గమ కాంతార ప్రదేశములలో, నొక

యడవినుండి వేఱొక యరణ్యమునకును, నొకగుట్టనుండి మఱొక గుట్టకును, నొకలోయనుండి యింకొకలోయకును ద్రిప్పి, రమారమి యాఱునెలలకాలము సుల్తానని నాతని సేనను మిగులఁ జీకాకునొందించి, చివరకు రాజధానిఁ బ్రవేశించెను. తురుష్కప్రభుఁడా భూధర మాలికావళులలో నమ్మహాటవీప్రదేశములనడుమఁ దిమ్మదిరిగి యసురసురయ్యె, నాతిరిప్పటవలనఁ దనకును దనసైన్యమునకును గలుగుచున్న దుస్సహమగు కష్టమును నష్టమును విధిలేక సైచి, బుక్కరాయుని వెన్నంటి తిరుగుచునే విద్యానగరమును దాఁకి, కొండపిండిగొట్టఁ దివిరెను. హైందవయోధు లల్పసంఖ్యాకులయ్యును బెట్టనికోటలై మార్తురఁ జెండిచెండాడిరి. సుల్తానుని యోధవర్గ మపారమగు నష్టమునకు గుఱియైనది. చివరముసలిమానుషేని పూన్కి యండనిమాత్రిని పంష్ల కట్టులుసాఁచుట యయ్యెను.

౩. విపరీత విషయములు—సుల్తాను యుద్ధము చాలించుకొని యంతటితో నూరకుండక, తనసైన్యము నాదవసముద్రమువంక మరల్చి, దానినాక్రమించుటకై తొమ్మిదిమాసము లెడతెగక ప్రయత్నించి, యచ్చటను ముక్కకోఁతలకు లోనయ్యెను. పరాభవానల దందహ్యహృదయుఁడగు నాపాదుషా ముట్టడినివదలి, మార్గమునఁ జిక్కినవారినెల్లఁ జెఱఁగొని స్వదేశమునకుఁ బోయెను. బుక్కరాయఁ డీరెండుదండయాత్రలలోను మిగులగాసిఁ జెందెనని ఫెరిస్తా తెల్పెను. కాని యట్లుబాధ నొందఁ

చేసిన ప్రమేయమెట్టిదియును బుక్కరాయునకుఁ గలుగ లేదు.

౮. శాసనము లేమి చెప్పుచున్నవి — ... శా
స్త్రాగారా (ఆర్కి. సర్వే-రిపోర్టు) మూలముగా ...
శ. శ. ౧౨౮౮ సంవత్సరపు తామ్రశాసనము ...
బుక్కరాయని విక్రమమునుగూర్చి యిట్లు చెప్పుచున్నది.

"బుక్కరాజో ... ,
మేదినీవ ప్రభారాజ ... .. ౧.
రాజరాజభుజంగో ... ,
హిందూరాయ సురత్రాణ ... ." ..౨.

హిందూరాజ శిరోమణియనియు, తీవ్రశాసనుఁ
డనియు, శత్రురాజ సంహారకుఁ డనియు, ననత్యాచారములపట్ల
యసహ్యకుఁడగు నాయకుఁ డనియు, ప్రశస్తమౌ
దక్షిణ మహాసముద్రాధీశుఁడనియుఁ, బ్రాచీన శాసనములు
ప్రతాపశాలినిఁ గూర్చి నుడువుచున్నవి.

మఱియు నీతఁడు సప్రతిబద్ధమగు ధైర్యసాహసౌ
దార్యనిధియనియు, సంగ్రామరంగమున రోషాధీన మాన
సుఁడై యకుంఠితబాహువిక్రమము నెఱపు వీరాధివీరుఁ
డనియు, సాహసక్షోణిఁ గాలాంతకుని వోలె విజృంభించు
పరపక్షయోధుల నెదుర్కొనినపు డాతని తీక్ష్ణప్ర
తాపాగ్నికిఁ దురుష్కసుల్తానుల వదనాబ్జములు వాడినట్టె
లగుచుండుననియు, విరోధిరాజులు ముఖావలోకన మా
త్రముననే వడఁకిపోవుచుండిరనియుఁ జెల్పు నాధారము
లెన్నియో గలవు. అందొక్కటి—

భంగాం కళింగా మిత శౌర్యవృత్తే,
వంగా విభిన్నాంగ విభూషణేత్రాః,
ఆంధ్రాశ్చ రంధ్రాణి విశంతి యస్య
బాహాగ్రఖడ్గేన విశీర్యమాణాః॥ ౧౧.

సురత్రాణోత్కృష్టపదనాః పాండ్యభూపాః పలాయితాః
స్వభుజార్జితవీర్యేణ తస్మిన్ రాజ్యం ప్రశాసతి. ౧౨.

ఇట్టి వీరవతంసమునకు, ఫెరస్తారచించిన భామినీ సుల్తానుల చరిత్రమున, శూరులకన్న నెనగోటఁ దావులేక పోవుట విపరీతవిషయముగాకుండునా? బుక్కరాయఁ డాంధ్ర కాంభోజ కొంకణ ఘూర్జర తురుష్క రాజులకు పోటుబల్లెమై యుండెను; కళింగరాజు నోడించెను.

4. మంత్రులు.

బుక్కరాయునికడఁ గేవలము సూక్ష్మబుద్ధిగల సమర్థులైన మాధవాచార్యుఁడు - మాధవమంత్రి - బచ్చరాజు - ముద్దప్ప - బసవదండనాథుఁడు - అనంతసాగరుఁడు మొదలగు మంత్రులు పలువురుండిరి.

౧. మాధవమంత్రి—విద్యారణ్యస్వామియని ప్రసిద్ధిఁగాంచిన మాధవాచార్యుఁడు నీమాధవమంత్రియు నొక్కరేయని యెంచుటయు నేకుల భ్రమ; కాని మాధవాచార్యుఁడు వేఱు. మాధవమంత్రి వేఱు. ఇరువురకును దండ్రులు వేఱు. వారి శాఖలును గోత్రములును వేర్వేఱు. మాధవమంత్రియు విద్వాంసుఁడే యైనను మాధవాచార్యునకుఁ దుల్యుఁడు గాక రెండవతరగతిలోని వాఁడై కన్పట్టును. మాధవ మంత్రి సారస్వత బ్రాహ్మణుఁడని తెలియుచున్నది.

ఈతఁడు క్రియాశక్తిపండితుని శిష్యుఁడు. ఇతఁడు మారభూపతి యొద్దసహితము మంత్రిగ నుండినవాఁడు. ఈయమాత్యవరుఁడు చంద్రగోటమును (చంద్రగుత్తి) రాజధానిగఁ జేసికొని, వనవాసిమండలమును రాష్ట్రముగను నాగరఖండమును, రాజప్రతినిధిగాఁ బరిపాలించెను. ౧౩౮౭వ సంవత్సర ప్రాంతమున ఈతఁడు గోవానగరమును (మహమ్మదీయులను గెలిచి) వశపఱచుకొనెను. కేవలము రాజ్యాంగ వ్యవహారముల యందే కాక యాతఁ డాధ్యాత్మిక విషయములయందును నిపుణుఁడు; కావుననే యుపనిషద్ధర్మపాలన కుశలుఁడైన వేదపండితుఁడన విలసిల్లెను. ఈయకోవంతునకు భువనైక వీరుఁడనియు, నుపనిషన్మార్గ ప్రవర్తకాచార్యుఁడనియు బిరుదములున్నట్లు, ఎపిగ్రాఫియా కర్ణాటికా (సం.౮ సంఖ్య ౮౬గల) తీర్థహళ్ళి శాసనము నుడువుచున్నది. ఈతని శైవామ్నాయసారము-మాధవనిదానము - నేఁటికిని మనదృక్పథమునఁ బడుచున్నవి.

౨. అనంతసాగరుఁడు — ఈతఁడును పేరొందిన ప్రధాని. పెనుగొండకు బలాఢ్యమైన దుర్గమును నిర్మించినవాఁడు. బుక్కరాయని యాఱవకుమారుఁడగు భాస్కరరాయఁ డీమహాప్రధానిపేరుననే యనంతసాగరమను తటాకమును త్రవ్వించెను.

౩. బచ్చరాజు — మంత్రులలో నత్యంత ప్రభుభక్తిగలిగి స్వామికార్యనిరతుఁడును భగవదారాధన త

త్పరుఁడునునయి కీర్తిసంతముగ దేశసేవయొనరించిన ఘనుఁ డీబచ్చరాజు. ఈమహాభాగుఁడు, బుక్కరాయసముద్రము కీర్తిసముద్రము మాలవ్వచెఱువు నాగవ్వచెఱువు బచ్చప్పచెఱువు మొదలగు తటాకములనునిర్మించి, చౌడప్పకాలువనుద్రవ్వించెను. ఇట్టి ఘనకార్యముల ఫలనను, 'బచ్చన్న' 'కంపన్న' యనునామములతో నారామములు వేయించివాని నభివృద్ధినొందించుటచేతను, నీతఁడు మిగులఁ బ్రసిద్ధినొందెను. ఈయశోధనుఁడు మల్లికార్జునస్వామి ప్రతిష్ఠ చేయించి, రెండవహరిహరుని కాలమున ౧౩౮౨లోఁ, దనధర్మపత్నితోడ తుంగభద్రానదీతటమున స్వర్గారోహణ మొనరించినట్లు తెలియుచున్నది.

దూరదృష్టిగలిగి స్వధర్మములను జాలఁ బాటవముతోనిర్వహించుచు, వాసికెక్కిన మంత్రులలో ముద్దప్పయొక్కఁడు. అంతటిలోను బ్రముఖుఁడు మాధవాచార్యుఁడు. రాయఁడు, రాజకీయ సారస్వత విజ్ఞాన విషయములందును, బరిపాలన వ్యవహారములయందును, ముఖ్యముగ నీమాధవ విద్యారణ్యుని యభిప్రాయమే శిరసావహించుచుండెను.

5. బుక్కరాయని రాజ్యవ్యాప్తి.

ఫెరిస్తా రాయనిసంతతిని సత్త్వహీనునిగఁ జిత్రించినను, రాయఁడు తనరాజ్యము నలుదెసలకు వ్యాపింపఁజేసెననియు, నాఁటికాలమున విద్యానగరరాజ్యము భామినీరాజ్యముకంటె సర్వవిధముల నుత్కృష్టదశయందుండె

ననియు నాతఁడంగీకరించుచున్నాఁడు; వెండియు నొరి
స్సా కొలంబొ మలబారు రాష్ట్రములయు సింహళము
మొదలగు ద్వీపములయు న్నృపు లీప్రభున కనర్ఘములైన
కానుక లేటేటఁ బంపుచుండిరని కూడ నాతఁడు వ్యక్త
పఱుచుచున్నాఁడు. సమకాలికులగు ప్రభువులందఱిలోను
బుక్కరాయఁడెల్ల విధముల నద్వితీయుఁడై విలసిల్లెను.

6. రాజ్యాంగపద్ధతులు.

బుక్కరాయఁడు దక్షిణదేశమునందలి కలహ
శీలురగు రాజుల నెల్లరఁ దొలఁగించుచు, నారాష్ట్రము
లను గ్రామపట్టణసమూహముతోఁ జేర్చికొనుచు, సామంత
ప్రభువులఁ గ్రమస్థితిలోఁ ద్రిప్పుచుండెను. ఈతఁడు
తనపాలెగాండ్రను — సేనాధిపతులను — మంత్రులను — సమీప
బంధువులను మాత్రమే ప్రధానోద్యోగములకు నియోగిం
చుచుండెను. రాజ్యపరిపాలనమున కొక సుస్థిరవ్యవహారమే
ర్పడినది యీప్రభుని కాలముననే. ప్రజాపాలనమును
స్వసైన్య వ్యవహారములను మిగుల సమర్థతతో నిర్వ
హించుటలోఁ బేరొంది, యావిషయమున భారతప్రపంచ
మునకే యాదర్శప్రాయుఁడైన నాయకుఁడీతఁడు. ఈ
తని దొరతనమున సామ్రాజ్యమునందంతటను బావులు
చెఱువులు గొప్పగొప్ప కాలువలు వంతెనలు ననంఖ్యా
కములుగ విస్తరిల్లెను. ఎందుఁజూచినను వ్యవసాయాభి
వృద్ధికిఁదగిన సౌకర్యములను విరివిగఁగల్పించి, కృషిని
సర్వవిధముల వృద్ధినొందించి కాఁపులకెల్ల నోముపంటయై

యీ మహారాజు విలసిల్లెను. ఉత్తరహిందూస్థానమునఁ బెక్కుతటాకములను కాలువలను వెలయించి, వానిసాయమున నచ్చటివ్యవసాయమును బెంపొందించుటలో, ఢిల్లీశ్వరుఁడగు ఫిరోజుతుఘలకునకు, విద్యానగరాంధ్ర రాజ్యములయందలి తటాకములు కాలువలు వానివలని యుపయోగములునే మార్గదర్శకములయ్యెను. తత్పూర్వము ఢిల్లీప్రాంతమునఁ గాలువల నిర్మాణపద్ధతియే లేకుండినది. అందుమూలమున వ్యవసాయమునకుఁగలుగు ప్రయోజన మచ్చటివారు బొత్తిగ నెఱుంగకుండిరి. విద్యానగర సామ్రాజ్యమునఁ బంటనేలలకు భూస్వభావము ననుసరించి, 'తరము' లేర్పఱుపఁబడినవి. రైతులు శ్రమ లేశమేనిలేక పన్నులనొసఁగుచుండిరి. సామ్రాజ్యమునఁ బ్రజాసంఖ్య సమృద్ధిగ వెలసెను. జనులందఱు నిత్యకల్యాణముఁ బచ్చతోరణమునై తామరతంపరగా నుల్లసిల్లుచుండిరనియు, వారు సక్రమ న్యాయపరిపాలనమునకులోనై, యేవేళను దలపూవాడక యానందకరజీవనమున సంతృప్తులై మెలఁగుచుండిరనియు, న్యూనిజ్ ఫెరస్తా మున్నగు చరిత్రకారుల వ్రాఁతలు తెలుపుచున్నవి. రాజుపేరను నాతని సన్నిహితబంధువులలో నొక్కొక్కరి పేరునను సర్వసాధారణ

నసంఖ్యాక ౹గు కుంటలు

ములు పట్టణములు హెచ్చెను. రాయుని యేలుబడియందాతనిరాష్ట్రమున నైహిక విద్యకేకాక, యాధ్యా



విద్యానగర రాజుల కాలమునాఁటి యొక గ్రామతటాకము.

త్మిక విద్యకుఁగూడఁ బెక్కుపాఠశాలలు నెలకొనెను. విద్యానగరము గణనాతీతములైనసౌధముల కిక్కయై, హిందూదేశమునఁ గేంద్రివర్తకస్థానమై, వాణిజ్యమున నన్నిరాజ్యములతోడను మిక్కుటమగు సంబంధముఁగలిగించుకొని, మహత్తరాభివృద్ధినిఁ బొందెను. మఱియు నది సమస్తవస్తువులకును స్థానమై, సర్వసంపదలకును సదనమై, భరతఖండమున నన్నివిధముల సిగబంతియై చెలువారుచు, ముఖ్యముగ మహమ్మదీయ సుల్తానుల దృష్టిని సమాకర్షించెను.

7. మతము.

బుక్కరాయఁడు వైదికసిద్ధాంతములయెడఁ గేవల విశ్వాసతత్పరుఁడైనను మతాంతరులను సమదృష్టి నారసెను. తాను శైవుఁడయ్యుఁ, దన రాష్ట్రమున వైష్ణవులయు జైనులయు మతవ్యాప్తికి, ధారాళముగ నవకాశమొసఁగెను. తన్నాశ్రయించిన మహమ్మదీయుల నందఱను బరమాదరభావమునఁ జేరఁదీయుచు, వారిని స్నేహభావమునఁ గాంచుచుండెను. క్రీ. శ. ౧౩౬౮ లో జైనులకును వైష్ణవులకును గలిగిన మతవివాద సందర్భమున నీప్రభుఁడు మతనాయకులనెల్లర నాహ్వానించి, వారి చక్కట్లుదిద్ది, తన హితోపదేశమువలన వారిని శాంతశీలురనుగనొనర్చి, సామ్రాజ్యమున నెవ్వరును జాతిస్పర్థల కెడమీయక వర్తింపవలసినదని శాసించెను.

8. సాహిత్యము.

బుక్కరాయని సంస్కృతాంధ్ర భాషలకు రెంటికిని సమానముగ నాదరణముండినది. ఈమహారాజు సాయనమాధవులను బ్రోత్సహించి, స్వీయనామాంకితముగ వారిచే వేదములకు భాష్యములు వ్రాయించెను. ఇవి సాయనవేదభాష్యము లను పేరున భారతలోకమున మిగుల విఖ్యాతిగాంచినవి. మాధవమంత్రియు నీభూజాని యాదరణమువలననే పెక్కు కృతులు రచించుట.

బుక్కరాయనికాలమున సుప్రసిద్ధాంధ్రకవియగు నాచనసోముడు విద్యానగరమునుండి యనేకాంధ్ర ప్రబంధములను విరచించెను. పెంచుకలదిన్నె దాన శాసనమునందు నీకవి యాపస్తంబసూత్రుడనియు, భారద్వాజ గోత్రుడనియు యజుశ్శాఖీయుడనియు, సకలాగమ వేదియనియు, అష్టాదశ పురాణాభిజ్ఞా తార్థ వేదియనియు, భాషాకవిత్వనిర్మాణ ధౌరేయుడనియుఁ దెలియుచున్నది.

"పంపాయాం భాస్కరక్షేత్రే విరూపాక్షస్య సన్నిధౌ,
ఆపస్తంబ సూత్రాయ భారద్వాజాన్వవాయినే. ౧౯.
యాజుషాణాం వరేణ్యాయ సకలాగమ వేదినే,
అష్టాదశ పురాణానా మభిజ్ఞాతార్థ వేదినే ౨౦.
అష్టభాషాకవిత్వ శ్రీవాణీ విజిత సంపదే.
సోమాయ నాచనాంభోధేః సోమయామిత తేజసే." ౨౧.

ఈతడు నియోగి బ్రాహ్మణుడగు నాచన

కుమారుడు. సోమనాథుని శాసనము 'నెల్లూరి మండలమునందలి మోపూరనుక గ్రామమును దోచుచున్న' దని శ్రీ వీరేశలింగము పంతులు వ్రాసెను; కాని బుక్కరాయనివలన నాచనసోమునకు పొందిన అగ్రహారము లనంతపుర మండలమునందలి గుత్తి పెనుగొండభాగములకు సంబంధించిన వగుటచే, నీకవి నెల్లూరిమండలమునకుఁ జెందినవాఁ డనుటకంటె, ననంతపురమండల వాస్తవ్యుఁ డగు ననుటకు యుక్తులు చాల కనబడుచున్నవి. బుక్కరాయలు గుత్తి ప్రాంతమునందలి 'పెంచుకల దిన్నె' యను గ్రామమునకు 'బుక్కరాయపురము' అని పేరుపెట్టి, దానిని సోమకవికిని మరికొందరకును బ్రాహ్మణులకును దానమిచ్చినట్లు పై దాన శాసనము నిరూపించుచున్నది.

“గుత్తి దుర్గాధికే రాజ్యే సోమనాథాఖ్యమహీతలే,
పెన్నమాగాణి విఖ్యాతే సర్వసస్యప్రపోషణే. ౨౨.
కోపనాం నాగమల్లాఖ్యరన్నాభ్యామపి పశ్చిమం,
గ్రామోత్తమాద్వేషుమింకూగం ప్రాచ్యాదిశి సమన్వితం, ౨౩.
ఊరచింతలనామ్నశ్చ గ్రామాద్దక్షిణసంస్థితం,
వంగలూగొ్కడు తాళాభ్య ముత్తరాశాముపాశ్రితం. ౨౪.
సినాకినీతటే పెంచుకలదిన్నాహ్వయం పురా,
బుక్కరాయపురాఖ్యాత ప్రతినామ్నా చ శోభితం, ౨౫.
నిధినిక్షేప సంయుక్తం జలపాషాణ సంయుతం,
అక్షిణ్యాగామి సహితం సిద్ధసాధ్యసమన్వితం.
అష్టభోగమిదం సర్వస్వామ్య మాచంద్రతారకం,
సహిరణ్య పయోధారాపూర్వకం దత్త వాన్ముదా. ౨౬.
శ్రీమన్నాచన సోమాఖ్య మహాకవి వరో ప్యథ,
రాజాన మాశిషం చైవ చిరజీవీ భవత్వితి. ౨౭.

సాయనన, కవితాపటిమ తళుకొత్త, నుత్తరహరి వంశము ప్రౌఢశైలిని రచించెను. వసంతవిలాసాది ప్రబంధచంద్రికలనునయితే మీకవినామమును వెలయించి నదని తెలియుచున్నది. 'సర్వజ్ఞు'డను బిరుద మీ బుధ వర్యునకుఁ గలదు. ఉత్తరహరివంశమునుండి శైలికి—

శా॥ ఓకీచాసవధూర్త! నీకు వచనో♦ద్యోగంబు లెక్కింగెరా
రారా! ఇంకిట నేమి సేసెదవురా♦క్రౌర్యంబు శౌర్యంబు స
త్యోత్త్వంబును గర్గ నేని దనుజా♦తెల్లంబుగాఁజూపు మం
చా రాజీవ విలోచనుండు పనక♦వ్యాపార పారీణతన్.

9. చరమదశ.

క్రీ. శ. ౧౩౩౬లో విద్యానగరము పునరుద్ధరింపఁ బడిన సమయమున బుక్కరాయఁడు కౌమారదశలో నుండి, సేనానాయకత్వము వహించి, శౌర్యనిధియై, సామ్రాజ్యసంస్థాపనానంతరము నలువది సంవత్సరములకుఁబైననే వీరవరుల కుచితమగు నుత్కృష్టజీవనముఁ బొందెను. స్వర్గస్థుఁడగునప్పటికీ నృపాలుఁడు కడు వృద్ధుఁడు. ఈదీర్ఘకాలములో నీతఁడొక దండనాథుఁడుగనుండి, తొల్లి చిన్నరాష్ట్రముగనుండిన విద్యానగరము నేఁటేఁట వృద్ధినొందించి, కోటానకోట్లద్రవ్యమాదాయమువచ్చు మహాసామ్రాజ్యముగ మార్చివైచెను. ఈప్రభుచంద్రుఁడు క్రీ. శ. ౧౩౭౭ వ యేఁట ఫిబ్రవరినెల చివరనో, మార్చినెల మొదటనో యస్తంగతుండయి యుండవలయును.

౬

రెండవ హరిహరరాయలు: ౧౩౭౭-౧౪౦౪.

1. హరిహరుఁడు నాతని సోదరులు.

బుక్కరాయనికి వేర్వేఱుభార్యలవలన హరిహర రాయఁడు, కుమారకంపరాయఁడు, చిన్నకంపరాయఁడు, సంగముఁడు, విరూపణ్ణ, భాస్కరుఁడు, మల్లినాథుఁడు ననుకుమారులు ఏడ్గురుండిరి. ఇందు కుమారకంపరాయఁడు ప్రసిద్ధుఁడు. బుక్కరాయని కిరియ దేవాంబిక యను భార్యవలనఁగలిగిన కుమారులలోఁ జ్యేష్ఠుఁడుఁను. ఈతఁడు తెక్కలినాటికిఁ బ్రతినిధియైయుండెను, తండ్రి గారాదే శానునాథము ౧౩౬౦ వ సంవత్సరమున దక్షిణదేశమున దండు వెడలి తురుష్కరాజ్యములను జయించెను. ఆ ప్రాంతమున మధురైతురుష్కులమునకు నాయకుఁడై చండ బలుఁడని ప్రసిద్ధిగాంచిన సాంబరాయని, విరించిపురము నొద్ద జరిగినయుద్ధములోఁ జంపియుంచి, వానిరాజధాని యగు రాజగంభీరమన్నెముఁ బట్టుకొనెను. ఈ కుమార కంపఁడు తండ్రిప్రవించియుండఁగనే స్వర్గారోహణ మొనరించెను. బుక్కరాయనికి, గౌరాంబికవలనఁగలిగిన పుత్త్రుఁ డగు హరిహరుఁడు తండ్రి గతానంతరము విద్యానగర సామ్రాజ్యమునకుఁ జక్రవర్తియయ్యెను. ఈహరిహరుని సోదరులలో విరూపణ్ణ పశ్చిమ భాగమునకును, మల్లి

నాథుండు మైసూరికిం బ్రాగ్దిశనున్న రాష్ట్రములకును, చిన్ననాడన్న మైసూరికి దక్షిణప్రాంతమునందలి రాజ్యమునకును పాలనాధికారియయ్యెను.

2. సేనానులు - యుద్ధములు.

హరిహరునకు, దండనాథులయు సమర్థులైన మంత్రులయుం దోడ్పాటు మెండుగనుండెను. అతని వాహినీపతులు, శౌర్యధనులన వెలసిన ముద్దప్ప ఇరుగప్ప సాయప్ప విఠ్ఠణ్ణ మొదలియాండు మొదలగువారు. ఇందు నిరుగప్ప ముఖ్యుండు. ఇరుగప్ప, మహాప్రధానియనియు రాజ్యశ్రీపాలకుండనియు బిరుదావళులం గొన్నవాడు. ఈ సుధావి జైనసేనానిపుత్రుండు; జైనుండు; నానార్థరత్నమాలా నిఘంటు రచయిత.

“ఇతి జగదుపకారిణ్యా ఇరుగపదండనాథవిరచితాయామ్,
అవ్యయపదకాండోయం పూర్ణో నానార్థరత్నమాలాయామ్”

అని తన గ్రంథాంతమునం జెప్పికొనెను. విద్యానగరమున 'గాణిగిత్తి'యను జైనాలయము నిర్మించెను. దీనిని నగర యుత్తరభాగమునం గననగును.

రాయని యమాత్యవర్గమున సాయణాచార్యుండు, మాధవమంత్రి, ప్రసిద్ధులు. ౧౩౮౦ వ సంవత్సరమునం దురుష్కసేనయొకటి హఠాత్తుగ నాదవనికోట ముట్టడింపంగా, మల్లిదండనాథుని కుమారుండగు చెన్నప్పయొడయండా తురకమూకనుదఱిమి, యాదవని దుర్గమును ప్రభునకు సమర్పించెను. విద్యానగరసైన్యము ౧౩౮౮

లో నోరుగంటికి వెళ్ళియుండఁగాఁ ముసల్మానులు అది యెఱిఁగి ననితలఁచి, కొన్ని [illegible] ముట్టడించి [illegible] [illegible]. 'విక్రమకేసరి' యను [illegible] [illegible]లోఁ దన విక్రమప్రతాపములచే ముసల్మానుల నాంధ్రులను [illegible] [illegible]ంచెను. [illegible] తానివ [illegible] కాంధ్రుల [illegible]ంచి, [illegible] గాని విభునకు నివేదించిన [illegible]. [illegible] హిందూస్థానములోని [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]బడెను. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] డగు విరూపాక్షరాయలు [illegible], పాండ్య చోళాదిరాష్ట్రములను గెలిచి, వానిని తండ్రికి సమర్పించెను.

3. రాయని విక్రమము—రాజ్యవ్యాప్తి.

ఇట్లు హరిహరుఁడు దక్షిణదేశవిజయములనేపొందుచు, రాజ్యపరిపాలన సౌకర్యమున కనువగు మార్గములను పెంపొందించెను. గూఢచారులవలన నన్యనృపతుల, శత్రురాజుల మాయమర్మములనుగ్రహించి, యందులకుఁదగిన ప్రతీకార ములొనర్చుటలోఁ గడుంగడు దక్షుఁడు. అత్యున్నత దశయందుండిన భామినీసుల్తానులతోఁ గత్తికట్టి, యుద్ధం

విజయము పొందఁబడసిన శూరవరుఁ డీహరిహరుఁడు. తాను రాజ్యమునకు వచ్చిన యచిరకాలముననే, గర్వగ్రంథులై మన్నమిన్నఁగానక వర్తించుచుండిన మహమ్మదీయ పాలకులను గోవానుండి శిక్షించి, బచ్చప్పయొడయరను తన యమాత్యపుంగవుని నచటఁ బ్రతినిధిగ నియోగించెను. ఈ విక్రమసంపన్నుఁడు తురుష్కులను బరిపూర్ణముగఁ బరాజయము నొందించి, యందు బలువురను జీవగ్రాహులనుగఁ గొని, యరిభీకరుఁడై యొసఁగెను. ఓరుగంటి పాలకుఁడగు రాచసింగమనాయఁ డీరాజేంద్రుని పాదాక్రాంతులలో నొక్కఁడు. పరరాష్ట్రములనుండియు స్వరాజ్యమునుండియు హరిహరునకు వచ్చెడు సిరి నిరవధికముగ నుండెను. ఈతఁ డదృష్టవంతుఁడగు చక్రవర్తి యనవచ్చును.

ఇంతవఱకు విద్యానగరమును బాలించిన ప్రభువులందఱును 'ఒడయఁడు' 'మహామండలేశ్వరుఁడు' అను సామాన్యబిరుదములను మాత్రమే వహించియుండిరి; కాని రెండవహరిహరుఁడు 'రాజాధిరాజ' 'రాజపరమేశ్వర' 'మహారాజాధిరాజ' యను సముత్కృష్టగౌరవచిహ్నములనుగూడ ధరించెను. ఇందువలన నీతఁడు రాజాధిరాజై నట్లు వ్యక్తమగుచున్నది. మైసూరు ధార్వాడ కాంచీనగరము చెంగల్పట్టు తిరుచినాపల్లి మున్నగు ప్రదేశములలోఁగల యీతని శాసనముల మూలమున నీరాజన్యుని రాజ్యవైశాల్యము గ్రహింపవచ్చును.

4. మతము-భాష.

కమలాపుర సమీపమునంగల గాణిగిత్తి దేవాలయమునందలి జైనస్తూపముమీఁది హరిహరుని శాసనము వలన, సర్వమతములయెడ నిష్పక్షభావముగల సమదృష్టి విదితము కాఁగలదు. ఈతని పాలనమునఁ బ్రజలు మనశ్శాంతియు, సంతోషమును, సౌఖ్యమును, ధనధాన్యవృద్ధి నొందినవి. శాంతియుత రాష్ట్రములలో హరిహరుని సామ్రాజ్యము మిన్నయనఁ బరఁగియుండెను. ఇతఁడు పుణ్యక్షేత్రములలో నెల్ల షోడశమహాదానముల నిరవిగ నొనరించిన భక్తుఁడు. హొయిసలుల రాష్ట్రమునందున్న 'సంబూ'గ్రామము సోమనాథదేవప్రీత్యర్థమై బ్రాహ్మణులకొసఁగెను. దీనిని, నిట్టిశాసనముల మఱికొన్నింటిని బట్టిచూడ, హరిహరునిరాజ్యము కందనోలుమండలమునందలి కృష్ణానదిమొదలు, తంజావూరు మండలములోని కుంభకోణమున కింకను గ్రిందిభాగమునకుఁగూడ విస్తరించి యుండెనని గ్రాహ్యమగుచున్నది. హరిహరుఁడు కర్ణాటాంధ్ర సాహిత్యములకుఁ బోషణకర్త. సంగీతవిద్యయం దీనృపుఁడు కడుఁగుశలుఁడు.

5. వృద్ధదశ.

౧. భామినీసుల్తాను నెదుర్కొనుట—హరిహరుఁడు తనవృద్ధదశలో కుమారుఁడగు రెండవ బుక్కరాయని సామ్రాజ్యాధీశునిగఁ జేసెనని ఫెరిస్తా తెల్పుచున్నాఁడు. భామినీరాజ్యపు సరిహద్దులలోఁ బ్రాముఖ్యము గడించి

యున్న రాయచూరు, ముద్గల్లు దుర్గముల నెటులైనను బోఁగొని, యాసుల్తానులవలని యకారణ కలహములకుఁ దావులేకుండఁ జేయువలయునను తీవ్రసంకల్పము వృద్ధదశలో నాతనికిఁ బొడమినది. ఇట్లుండ కలుబరిగియందంతః కలహములు రేఁగినవి. హరిహరుఁ డదిసందుచేసికొని, క్రీ.శ. ౧౩౯౮ వ సంవత్సరము హేమంతర్తు ప్రారంభమునఁ దనకుమారులలో నొక్కఁడగు దేవరాయని వెంటఁగొని, మదమాతంగ తురంగ సంకులమగు యూధముతోడను, నసంఖ్యేయములగు కాల్బలములతోడను వెడలి, మహోచ్చాత్తుంగ తరంగాకులమై దుస్తరవేగమునఁ బ్రవహించుచుండు, కృష్ణానదికి దక్షిణపుటొడ్డునవిడిసెను. భామినీరాష్ట్రాధీశుఁడగు ఫిరోజిషా యీవృత్తాంతమువిని, పరిపంథిసైన్యము నెదుర్కొనుటకై పరిమిత పరివారముతో కలుబరిగినుండికదలి, కృష్ణానది కావలిదరిని నిలిచెను.

౨. ఫిరోజిషా సమాలోచనము—కృష్ణానదీ దక్షిణతటమునఁ, గనుచూపుమేరదాఁటి మైళ్ళకొలఁది నెంతో దవ్వు, నేలయీనినచందమునఁ దండోపతండములుగఁ గ్రిక్కిరిసి విస్తరించియున్న, రాయలసేనా మహార్ణవముఁ గాంచి, ఫిరోజిషా జడిసి, రాయనిసేనను మార్కొను విషయమై యోజించెను. అపారముగనున్న రాయని సైన్యమును న్యాయపథమున నెదురించుట యసాధ్యమనియు, నేదేని మాయోపాయమువలన దానిఁ దరలించుట యుచితమనియు, దండనాథులు పాదుషాకెఱింగించిరి. ఫిరోజి

కడ 'సిరాంజి' యనుఁబను చతురుఁడగు ఖోజీ యొకఁ డుండెను. పాదుషా యాతనితో రహస్యాలోచనము సలిపి, రాయనిశిబిరమున కాతనిఁబంపెను. తురుష్క సైన్యము నదీతరణమునకై యసంఖ్యాకములైన పడవలను సిద్ధముచేయుచుమాత్ర ముండెను.

3. సిరాంజీ కపటజాలము—సిరాంజీ తన యార్వురుమిత్రులతో ఋషివేషముఁదాల్చి, నదినిదాఁటి, సైన్యపరివాహముఁదరించి, సాయంసమయమున హరిహరుని పుత్త్రుఁడగు దేవరాయని శిబిరముఁజేరెను. అటనాతఁడు రాయనినాట్యాంగన యొకతెతోఁ దన నేర్పువలన గాఢమగు చెలిమిసలిపెను. ఆ సుందరి యాసమయముననే యమూల్యాంబరాభరణాదులు ధరించి రాజనందనునిదరికి వెడల సంసిద్ధయై యుండెను. అదిగని సిరాంజీ తమ్ముఁబాసి చనవలదని యావరాలిని బ్రార్థించెను; కాని తానురాకుమారుని సభ కరుగక తీరదనియు, గానకళావిదులకుఁదక్క నన్యులకందుఁబ్రవేశింప వీలులేదనియు, నాప్రోడ నిర్వచించెను. తదుపరి సిరాంజీయు, నాతనియనుచరులును దమసంగీతకళాభిజ్ఞత నామె యెదుటఁ బ్రకటించి, యాయువతియామోదము వడసి, యామెసాయమున స్త్రీవేషములతో దేవరాయనివిడిదిఁ జొచ్చిరి. అచ్చట నటశేఖరులు పెక్కండ్రు తమతమ యభినయకౌశలముఁ బ్రదర్శించుచుండిరి. నాట్యాంగన తానును, దన నెచ్చెలులలో నిరువురును, విద్యా

ప్రతిభఁ గనఁబఱుచుటకై, రాజసూనుని యంగీకారము వడసెను. స్త్రీవేషధరులై యున్న సిరాంజీయు, నాతని మిత్రులును, మనోజ్ఞదరహాసచంద్రికలు వదనమండలములనుండి నలుగడలఁబర్వ ముందునకువచ్చి, తమసమ్మోహనన్మృత్యాలమున దేవరాయనినలరించి, లలిత మధురమగు తమపంచమస్వరమును వీణాశ్రుతితోడ లీనమొనరించి, నృత్యగీతాభినయ విలాస విశేషమున రాజతనూజుని నానందపారవశ్యునిఁ గావించుచు, నడుమఁ గటారుల దూసి దక్షిణదేశపుఁ బెల్లాటకత్తియల చందమున, హాంయలుమీఱఁ దమతమ చిత్రవిద్యాప్రౌఢిమ వెలయించుచు నల్లనల్లన నృపసూనునిసమీపించి, చివాలున దేవరాయనిపైఁబడి, తమకటారులచే నాతనిఁబొడిచి చంపిరి. అనంతర మా టాఁకోటుకాంపుర వెల్గుచున్న దీపికల నార్పి, యందున్న కతిపయపరివారముపైనుఱికి, చిక్కిన వారినెల్లఁజక్కాడి తక్కిన సంగడీండ్రతోఁ బలాయనులైరి.

౪. శిబిరమున నలబలము—శిబిరమం దెచ్చటను వల్లరులుఁ గేకలు హెచ్చెను. శత్రుసేన శిబిరమధ్యముఁజొచ్చి యెల్లరఁ దెగటార్పఁ దివురుచున్నదని, యొక వైపునుండి ఘోషపుట్టెను. సుల్తానుని సేనానాయకుఁ డొకఁడు, పండ్రెండువేల సంఖ్యగల వీరభటులతో హఠాత్తుగ నదినిదాఁటి, రాయని నాతనిపుత్త్రునిఁ దునిమెనని, వేఱొకవంకనుండి అంపు హెచ్చెను. ఆనిశీథరాత్రిమున రమారమి పదిమైళ్ళనలుకు విస్తరించియున్న రాయని

వాహినీమధ్యమున నెచ్చట నేమిజరిగినదియు, జరుగుచున్నదియు, నెవ్వరికిని దెలియుచుండలేదు. సైనికులలోని యార్తనాదములుమాత్ర మాకసమంటుచుండెను. వేర్వేఱు స్థానములనున్న సేనాధిపు లా కాళరాత్రిలో నియలబలమునకు వాస్తవమగు కారణము నెఱుఁగఁజాలక యాయుధపాణులై, యెవ్వరెవ్వరిశత్రులో వారు కాపుండుటతోఁ దనివినొందిరి. ఈసంఘర్షమున నాల్గువేల సంఖ్యకు మించిన సుల్తానునిబల మతిశీఘ్రముగ నదిని దాఁటి శిబిరముఁజొచ్చెను; కాని యందుఱేఁగుచున్న పెనుసందడికిఁ దురుష్కులఫౌఁజు భయపడి నానాముఖములఁజెదరి పాఱిపోయెను.

౫. ఫిరోజిషాయుద్ధము-సంధి—ఫిరోజిషా సూర్యోదయాత్పూర్వమే సమస్తపరివారముతోడను రాయని సైన్యముపైఁ గవిసెను. శతవృద్ధుఁడగు హరిహరుఁడు దుర్భరమగు పుత్రశోకమున నుత్సాహముసెడి, కేవలము నీరసహృదయుఁడై శయనముంగుపట్టి మృతకళేబరముఁగొని, యటనుండితొలఁగెను. సుల్తాను, విడిదియందున్న సర్వస్వముహరించి, యాతనిసేనను విద్యానగరము వఱకుఁ దఱిమెను. మార్గమధ్యమునఁ దురుష్కవీరులు వివిధవిధ చిత్రసంఘటనములఁ గావించిరి. విద్యానగర సామ్రాజ్యమునఁగల దక్షిణమండలములఁ గొల్లగొని, వానిని నాశనమొనర్చుటకై, ఫిరోజిషా తనతమ్ముఁడగు నహమ్మదునుబంపెను. అహమ్మదుషా యాభాగములను

దోఁచి, బ్రాహ్మణుల ననేకులను జెఱఁగొనెను. ఆ నిర్బంధితులను విడిపించుటకై హరిహరుఁడు ఫిరోజిషాకుఁ గొంత రొక్కము మీఁయవలసి వచ్చెను. ఈ రెండు రాజ్యముల యొండొంటి పరిస్థితులలో నీ సందర్భమున నింతకంటె నెట్టి విశేష పరిణామమును బొడఁగలేదు. పొలిమేరల వివాద మెప్పటియట్లే నిలిచిపోవుటవలన, నాయుభయ రాష్ట్రాధిపతులకును వైరము తనంతఁ గాలుద్రొక్కుకొనుచునే వచ్చుచుండెను.

౬. కడపటి యుద్ధము—ఫిరోజిసుల్తాను మరల ౧౩౯౮ వ సంవత్సరమున విద్యానగరముపై యుద్ధమునకు వెడలెననియు, రాయఁ డపార సేనతో నాతనిఁ దాఁకుటచే సుల్తాను తనకుఁ బరాజయప్రాప్తి సిద్ధమని తలంచి, యేఁటేఁట రాజునకుఁ గొంతకప్పము చెల్లించునట్లొడంబడిక చేసికొని సంధిగావించుకొనెననియు, 'బర్హానే మాసిర్' తెలుపుచున్నాఁడు. ఈసంధి కార్యము నడచిన యల్పకాలముననే, యనఁగా ౧౩౯౮ వ యేఁట అక్టోబరు నెల యిరువదవ తేది, హరిహరుఁడు పరమపదించెనని సూవెల్ నుడివెను. ౧౪౦౧లో నాప్రభుఁడు మృతి నొందినట్లు 'డాక్టర్ బర్నెల్' వచించుచున్నాఁడు; కాని చరిత్ర ప్రపంచమునకుఁ బ్రబలాధారములగు శాసనములు, క్రీ. శ. ౧౪౦౪ వ సంవత్సరము సెప్టెంబరు నెల చివర హరిహరుఁడు స్వర్గారోహణ మొనర్చెనని, ఘోషిగఁ బల్కుచున్నవి.

౫

రెండవ బుక్కరాయలు ౧౪౦౫-౧౪౦౬.

1. బుక్కరాయఁడును సోదరులును.

హరిహరునిపుత్త్రులలోఁ ద్వితీయుఁడు బుక్కరాయఁడు. తక్కినవారు చిక్కరాయఁడు విరూపాక్షరాయఁడు దేవరాయఁడు సదాశివరాయఁడు చిక్కదేవరాయఁడు ననువారు. తండ్రిచనిపోయిన సమయమున బుక్కరాయఁడు రాజ్యాంగవ్యవహారాసక్తుఁడై మండలాంతరమున నుంటచే, విరూపాక్షరాయఁడు కొంతకాలము ప్రతినిధియై సింహాసనమునఁగల సామ్రాజ్యమంతయుఁ బాలించెను. చిక్కరాయఁ డస్తాచల ప్రాంతమునందలి 'అరగ' రాజ్యమునకుఁ బ్రభుఁడై యుండెను. బుక్కరాయఁడు తనవ్యవహారములు నన్నిఁటిని ముగించుకొనివచ్చి, శా. శ. ౧౩౨౮ (క్రీ. శ. ౧౪౦౬) వ విజయ సంవత్సర జ్యేష్ఠమాసమున సామ్రాజ్యాధిపత్యము వహించెను.

3. నగర శృంగారము

విద్యానగరము నిర్మింపఁబడినచోటు రాతినేల యగుటచే జలవసతి కనువైనదిగాదు. పౌరులు తమకు వలసిన మంచినీరు చాలదూరమునుండి తెచ్చికొనవలసి యుండెను. నగరమున నందందుఁ గొన్ని నీటిపట్టు

లున్నను నందలియుదకము పైరుల కుపయోగార్హముగ నుండలేదు. బుక్కరాయలు సుందరతమములగు నారామములను బెక్కింటిని వేయించి, విద్యానగరమును సర్వోత్కృష్టమైన పట్టణముగఁ జేయింపనెంచి, యాపురికిఁ బదునైదుమైళ్ళ కావల తుంగభద్రానది కొక గొప్ప యానకట్టకట్టించి, పదునేడుమైళ్ళు గుంటలచే నొక పెనుగుంటి సిద్ధించుకొనిపోయి నదికడ్డముగఁ ద్రోయింపఁగఁ, బ్రవాహము రాజాజ్ఞానుసారము పురములోనికిఁ బరుగిడెనఁట. అదియే 'తురుత్తు'కాలువ. దానినుండి పిల్లకాలువల మూలమున వలయు ప్రదేశములకు సమృద్ధిగ నీరు ప్రవహించుచుండెను. ఈ జలాధారములవలన నగరమునందంతటను వివిధములగు వృక్షవాటికలు-లతాకుంజములు-గులాబి వనములు-ద్రాక్షారామములు- నాకుఁదోఁటలు-నితరవిధములైన ఫలవృక్షములు-తామరతంపరగా నెసంగినవి. వ్యవసాయ మిందుచే మూఁడుపూవు లాఱుకాయలుకాఁగా, రాజునకు సాలుకు పదునాలుగులక్షల రూపాయల యాదాయము హెచ్చెనఁట. ఈప్రభుఁడు పట్టణమునఁ బెక్కుప్రాకారములను, గొత్తడములను, రమణీయములైన భవనములను వెలయించి, నగర శృంగారాభివృద్ధికై తనతండ్రి సంపాదించిన ధనమంతయు వెచ్చించి మిగులఁబాటుపడెను. ఈతని పరిపాలన మొక్క సంవత్సరముతోనే యంతరించినది.



మాల్యవంత రఘునాథాలయము.

౬

రెండవ దేవరాయఁడు క్రీ. శ. ౧౪౨౩-౧౪౪౬.

1. వీరవిజయరాయఁడు.

రెండవ బుక్కరాయనికిఁ బిమ్మట నాతని సోదరుఁడు దేవరాయఁడు భామినీసుల్తానులకుఁ బెదరక వారితో పదునాలు సంవత్సరములు విద్యానగరమును బాలించి ౧౪౨౨లో నస్తంగతుఁడయ్యెను. ఈ దేవరాయనికి విజయరాయఁడు హరిహరుఁడు మల్లన్న యను కుమారులు ముగ్గురుండిరి. ఆతనికి దేమాంబికవలనఁ గలిగిన పుత్త్రుఁడు వీరవిజయరాయఁడు. ఈ వీరవిజయరాయనికే విజయ బుక్కరాయఁడనియుఁ బేరు. తండ్రికిఁ దరువాత నీ వీరవిజయుఁడు క్రీ. శ. ౧౪౨౨ న రాజ్యాభిషిక్తుఁడయ్యెను. సామ్రాజ్యాభివృద్ధికిఁగాని, నగరాభివృద్ధికిఁగాని, యీనృపతి యే ఘనకార్యమును జేసినట్లు కాన్పింపదు. ఈతనికాలపు చరిత్ర యంతవిస్పష్టముగ లేదు. ఈప్రభుని పరిపాలనమునఁ బ్రధానులు లంచగొండులై, సామంతులకడఁ బారితోషికరూపమున విస్తారముగ ధనము గ్రహించుచు, సామ్రాజ్యమునందలి గొప్పగొప్ప రైతుల నేప్రొద్దు జలగలవలెఁ బీడించుచుండిరి. ఇందులకుఁ దోడుగఁ గాటకముసయితము

ప్రాపించుటవలన, జనులబాధ మరవిూఱెను. జీవిత మస్థిరముగుటచే రైతులు తమతమగృహములను పంట పొలంతులను విడిచి, దేశాంతరము పోఁజొచ్చిరి. పాలకుల యెడ భక్తివిశ్వాసములు నశించుటవలన, నాయకవృత్తుల వారు, తమకు నియోగింపఁబడిన కైంకర్యముల నొనర్ప మానుకొనిరి. వీరవిజయరాయఁ డిది తెలిసి, మంత్రుల నుండి యథానుష్ఠపద్ధతిని నిర్బంధముగను నితాంతముగను పాలించెను. ఇతఁడు ప్రజాపాలన మొనర్చినది యల్పకాలముమాత్రమే.

2. దేవరాయని బాల్యము.

వీరవిజయునితమ్ముఁడు హరిహరుఁడుఁగూడ నప్పుడప్పుడు విద్యానగరమును బాలించుచుండి, విస్తారముగ దానముల నొనర్చినట్లు, శాసనములు తెలుపుచున్నవి. విజయరాయఁడు కొన్ని నెలలుమాత్రము రాజ్యపాలనముచేసి, తన కుమారుఁడగు దేవరాయఁడు శైశవదశయందున్నట్లే గతించియుండెను. తమ్ముఁడగు హరిహరుఁడు పరాక్రమ ధురంధరుఁడును రాజ్యవ్యవహార విశారదుఁడును నగుటచే సోదరునియనంతరము తానే రాజ్యకార్యములు నిర్వహించియుండెను. ఆ సమయమున, దేవరాయఁడు బాలకుఁడై, తనపినతండ్రి పోషణమున నుండియుండెను. ఈదేవరాయనికిఁ బర్వతదేవరాయఁడను తమ్ముఁడును, హరమ్మ యను చెల్లెలును నుండిరి. పర్వతదేవరాయఁడు ౧౪౨౫ వ సంవత్సర

ప్రాంతమున విద్యానగరసామ్రాజ్యమునందలి 'తిరక్కనంబి' యను ఖండమునకు పాలకుఁడయ్యెను. హరిమ్మ చంద్రసంకాశాంగియను సాళువగోపరాజు పుత్త్రుండును మహావీరుండునగు సాళువ తిప్పరాజును చేపట్టెను.

3. నామాంతరములు-బిరుదములు.

రెండవ దేవరాయఁడు ౧౪౨౨ వ సంవత్సరమున సామ్రాజ్యభారము వహించెను. ఇతనికిఁ బ్రౌఢ దేవరాయఁడనియు - ఇమ్మడి దేవరాయఁడనియు - వీర దేవరాయఁడనియు - వీరప్రతాప దేవరాయఁడనియు - గజబెంటె దేవరాయఁడనియు - నామాంతరములు. 'గజబెంటెకారాయఁ'డనఁగా నేనుఁగులను వేటాడువాఁడని యర్థము. ఇతనికి 'చతుస్సముద్రాధీశుఁ' డను బిరుదమున్నట్లు కంచిప్రాంతమునందలి ౧౪౩౬ వ సంవత్సరపు శాసనము తెల్పుచున్నది. మొదటి దేవరాయని వలెనే యీతని మనుమఁడగు నీ రెండవ దేవరాయఁడు నయితము, విద్యానగరాభివృద్ధికిని-వ్యవసాయాభివృద్ధికిని సైనికబలాభివృద్ధికిని - నత్యుత్తమమైన సేవలొనరించి, తనయొక్కయు తన సామంతప్రభువులయొక్కయు పలుకుఁబడి, నాంధ్ర కర్ణాటాది రాష్ట్రములలోఁ జక్కఁగ వెలయించెను.

4. సేనానాయకులు.

రెండవ దేవరాయనికడ సంగ్రామ శూరులును, శత్రుసంహార కార్యదక్షులును, త్యాగశీలురును నగు

దండనాథులుండిరి. అందుముఖ్యుఁడు సోమస్వపాలుఁడు. ఈతఁడు శివభక్తుఁడనియు, సింహాసనప్రతాపుఁడనియు, శిష్ట జనరక్షకుఁడనియు, సామదానభేద దండోపాయములఁ జతురుఁడనియు, శాసనము లుగ్గడించుచున్నవి. మొదటి దేవరాయని కాలమున, బల్లరాజుచే హరిహర దేవునకుఁ శీఘ్రతరముగ నిర్మింపఁబడిన, 'హరిహర' యను స్థానక్షేత్ర భిన్నమై నిరుపయోగముగనుండఁగ, సింహాసనపాలుఁడు విస్తారధనము వెచ్చించి దానిని పునరుద్ధరించి, వ్యాసస్వామి భిన్నస్థితికి దోహదముఁ గల్పించెను.

5. ముసల్మానులతోడి యుద్ధము.

రెండవ దేవరాయఁడు ఫామునేసుల్తానులతోఁ జగాలు సిగ్రికించెను. మహమ్మదీయులను బహుప్రాశస్త్యముగ నోడించి, వారి ఘాతుక కర్మలకుఁ దగిన ప్రతీకారముఁ గావింప నెంచి కృతసంకల్పుఁడై, యుక్కు-కొంపు-లంబోలు మోక్షు రులఁ బెక్కురనుగూర్చుకొని, ఫిజాపుర రాష్ట్రముమీఁద దాడి వెడలెను. అనతికే విద్యానగరముపైఁ గత్తిసాధు చుండిన యావనప్రభుఁడిది తెలిసి, విస్తారమగు బలముతో రాయనిసేన నెదుర్కొనెను. విద్యానగర వీరులు దర్పోద్ధతులై పరిపంథివాహినిని జీరికిఁగొనక సాహసమునను బౌరుషమునను దాఁకి, యందలి యోధుల మస్తకములచే నాహవరంగమున నున్నత వేదికలను నిర్మించిరి. ముసల్మానుల నశ్వములు విఱిఁగి నలుదిక్కులకుఁ బాఱెను. హైందవ వీరులు కొండెకిఁపుఁగు మహమ్మదీయులపై నిత్య

లను వెన్నంటి యుచ్చకొలఁది పఱపుచు, సుల్తానుని నాతని రాజ్యములోనికిఁ దఱిమిరని ఫెరిస్తా వ్రాయుచున్నాఁడు. వారా రాష్ట్రమును గర్వితోడను నిష్ఠురతోడను ధ్వంసము చేసిరి. పెక్కు స్థానములను వశపఱచుకొనిరి. అనేక సంవత్సరములనుండి ధనధాన్యసమృద్ధిచేఁ దనరారుచుండిన విజాపురరాష్ట్రము సర్వశూన్యమయ్యెను. ఇట్టి దౌర్భాగ్యదశను గాంచి, ఫిరోజుషా యా విచారముతోడనే మృతి నొందెను.

6. సైనికబలాభివృద్ధి.

మహమ్మదీయసైన్యమునఁ బ్రశస్తమైన యాశ్వబలమును— రౌతులయు విలుకాండ్రయు దళములును— సమృద్ధిగనుండుటగమనించి, దేవరాయఁడు సజాతీయములైన యుత్తమాశ్వములసంఖ్య మిక్కిలివృద్ధినొందించెను. బలాఢ్యులును నేర్పరులును నగు ధానుష్కులను హెచ్చించు నుద్దేశమున మహమ్మదీయులలో నధికసంఖ్యాకుల నాంధ్రకర్ణాటకసైన్యమునఁ జేర్చుటకును, వారలకుఁ బ్రత్యేకముగ గ్రామములనొసంగుటకును, వారి యుపయోగార్థము విద్యానగరమునఁ బెక్కుమసీదులను గట్టించుటకును, మహమ్మదీయుల నెవ్వరు నేవిషయమునను బాధింపకుండుటకును నియమములఁగావింప నాప్రభుఁడు నాయకుల కాదేశించెను. సంస్థానాధీశులు, హిందూసైనికులలో దృఢాంగులగు ధనుర్ధారులను—గుఱ్ఱపురౌతులను— పలువురను సిద్ధముచేసిరి. అందుచే విద్యానగర రాజ్య

మునం గొంతకాలమునకే, లక్ష్యయుక్తులైన రెండువేల మంది మహామ్మదీయులును, పదునది వేల హిందువులును ధనుష్మంతులుగ నేర్పాటయ్యె. ఎనుబది వేలయాశ్వికులును పదాతులుగను రెండులక్షలయాంటుకాంపు సిబ్బందియును సంభవించినది.

7. రహస్యవిప్లవము.

దేవరాయని పరిపాలనాంతసమయమున క్రీ. శ. ౧౪౪౨ వ సంవత్సరము నవంబరునెలను ౧౪౪౩ వ యేటి ఏప్రిలునెలను మధ్యకాలములో, దేవరాయనితమ్ముఁడను తన యనుజుండుపుట్టైకే, యొకానొక యభిప్రాయ మగు తంత్రము నడిపెను. ఆసంవత్సరమున విద్యానగరమును సందర్శించుటకై వచ్చియుండిన 'అబ్దుల్ రజాక్' తన నోటులో బసచేసియుండె, యీ యాశ్చర్యకర చర్యనుగూర్చి విస్పష్టముగా వ్రాసి యున్నాఁడు.

౧. రచనాభిప్రాయము—దేవరాయఁడు క్రొత్తగను తనసోదరుఁడు కట్టిన ప్రాసాదయుక్తమగు గృహమునందు విందునకు రమ్మని యాహ్వానింపఁబడెను. ఆసోదరుఁడు శ్రీమహారాజా వారియొక్క ప్రముఖులను బిగువుగ నగరిలోనికి సాగింపవలసెను. రాయనితమ్ముఁడు క్రొత్త నాఁడు తన సమీపమందు నిర్వేశోత్సవసమయమున, రాజును నగరమునందలి ముఖ్యాధికారులను వారి నందరి కాఁపుల దోడ్కొనివచ్చుటకు సిద్ధమాయెను...

నించెను. తంత్రిజ్ఞులగు సంపలిగృహసేవకులు ద్వారముఖమున నిరీక్షించియుండి, యతిథుల నొక్కొక్కరినిగ భోజనశాలలోని నియమితస్థలములకుఁ బంపుచుండిరి. లోనికి వెళ్ళిన యొక్కొక్కయతిథియు సత్పురుషుని యోగింపఁబడియున్న తలవరుల కరవాలముల కెరయగుచుండెను. మందిరాంతర్భాగమున నడచెడు నిరహాస్యమూరతి వ్యాపార మొత్తిధ్వనిపూరాలమునసైన నించుకంతయు బయల్పడకుండుటకై, ద్వారపార్శ్వభాగముల భేరీభాంకార నినాదములకుఁ జక్కనియనువు గల్పింపఁబడి యుండెనది. ఆమహాఘోషమున లోన నేమి జరుగుచున్నదియు వెలుపల నున్నవారి కిసుమంతయును దెలియుచుండుటలేదు. ఈ విధమున రాజధానియందలి సామంతులు మహామాత్యులు దండనాథులు రాజమందిర రక్షకులు పురప్రముఖులు నొక్కరొక్కరుగ మందిరమునకేగి, యాకాలమునకును నను గుటకియగుచుండిరి.

౭. రాయనిగూల్చుట—రాయఁడెంత సేపటికిని రాకుండుటచేఁ దమ్ముఁడే దేవరాయనిసౌధమున కరిగి, తనసూతనభవనము నాతని చరణరజోలేశమునఁ బావన మొనర్చి, సవినయముగఁ బ్రార్థించెను. ఏహేతువు నైనఁగాని ప్రభుని నకస్మాత్తుగ ననుమానపిశాచము పీడింపఁజొచ్చెను. అందువలన నాతఁడు తానురాఁజాలమికి నేదియోయుక్తసాకుచెప్పి యుండమలక్షమింపవేఁడెను. తనప్రార్థన నిరాకరణమున భగ్నమగుటవలనోసి, తమ్ముఁ

దాగ్రహావిష్టుఁడై క్రూర విషమదృష్టులఁ బఱపుచు నన్నెపైఁబడి, యొకబల్లెమున రాయనిశరీరమంతయుఁ జిల్లులుపడునట్లు పొడిచెను. ఆతఁడు రాజమందిర రక్షక భటులను విందుఁగుడుపు నెపమున భోజనశాలకుఁ గొని పోయి యచటనే వధించియుంచుటచే, నిట రాయనికిఁ దోడుపడువారొక్కరును లేకపోయిరి. హఠాత్తుగ నింతటిప్రమాదము సంభవించునని రాయఁడు తలంచియుండ లేదు. తమ్ముని దారుణఘాతములవలన దేవరాయఁడు స్మృతితప్పి, తాఁగూరుచుండియుండిన గద్దెనుండి వెనుక కొరగి పడిపోయెను.

3. హంతకుని చిత్రవధ—ఇఁక రాయనిశిరస్సు ఛేదింపవలసినదని తన యనుచరున కాజ్ఞాపించి, యాతఁడు మరణించెననుసంతోసమున హంతకుఁడు రాజమందిరద్వార మంటపముఁ జేరి, యచ్చటనున్నవారికి దానుసల్పిన దుండగ మునుగూర్చి వెల్లడించి, యింకనుండి విద్యానగర సామ్రాజ్యనాథుఁడను నేనేయనుచు, సింహాసనము నధి ష్ఠించుతమకమున నేఁగెను. ఆతనిచే నియోగింపఁబడిన కింకరుఁడు రాయనిసమీపించి, యాప్రభుని యుత్తమాంగము నుత్తరించుటకై కత్తియెత్తునంత, దేవరాయఁడు సింహాసనము నండఁగొని లేచి, తన కృపాణముచే నొక్కవ్రేటున నాద్రోహి ప్రాణములఁ బాపెను. ఆ వఱకు భయమునఁబడకుచు సందొకమూలనణఁగియున్న నిజభృత్యుఁడు ప్రభుఁడు సురులతోనుంటఁగని, రక్షణ

సతీ స్మారక చిహ్నము.

ముసలమ్మ కట్ట: అనంతపురము.



తాడిపత్రి [అనంతపురము] దేవాలయము.

చింతలరాయని దేవాలయము.



రాజ తులాభారము.

(ఆధునిక దృశ్యము.)



విఠోబాలయము.



రాతి తేరు.

(ఆధునిక దృశ్యము.)

(ఈ పటముల స్వాతంత్ర్యము శ్రీయుత ఎ. రంగస్వామి సరస్వతిగారిది).

ముసుఁగై యాతనిఁ బొరసిల్లెను. రాయఁ డాసేవకునిఁ దోడుచేసికొని వేఱొకమార్గమున సభాగారముఁ జొచ్చి, యందు సింహాసనాసీనుఁడై యందున్నవారికి స్వీయ ప్రభుత్వ విధానమునుగూర్చి ప్రబోధించుచుండిన తన తమ్ముని చందముఁగాంచి, యచ్చటిపరిజనుల నా కలుషచిత్తునిఁ గడతేర్పుఁడని గభీరముగ నొక్కకేక వైచెను. అందుఁ గూడియుండినజనులు రేని యులివునాలించి, ప్రభుఁడు జీవములతోనుండుటగ్రహించి, సింహాసనస్థుఁడగు నా హీనమానవుని పైఁబడి, యాతనిమెడలుచెల్చి కడికండలు చేసివైచిరి.

౮. సర్వసేనాని యాగమము— అనంతరము రాయఁడు ధననాయకులను మంత్రులను మండలేశ్వరులను బంధువులను గొలువునకుఁదోడితేర భటుల కాజ్ఞాపించెను; కాని యెల్లరు నప్పటికే నవీనగృహమున మృతి నొందియుండిరి. ప్రభుఁ డీ భయానకకర్మమును గూర్చి విని, మిక్కిలి వెఱఁగును విషాదమును బొంది, యాఘోర మారణవ్యాపారముతో సంబంధముగల యొక్కొకని కుటుంబమును గూల్చెను. సింహాళముపై దాడివెడలి యున్నవాఁడగుటచే, నొక్క సర్వసేనానిమాత్రమే యీ గండమునుండి తప్పించుకొనఁ గల్గెను. అచ్చటినుండి వేగమరావలసినదిగ నా వాహినీపతికి సందేశపత్రము వెళ్లినది. ధననాయకుఁడు నగరప్రవేశ మొనర్చి, చక్రవర్తికి సాగిలపడి యాభయంకర గండమునుండి ప్రభునిఁ

దర్పించి యనుగ్రహించిన జగత్ప్రభునకు, మనఃపూర్వకమగు కృతజ్ఞతను సమర్పించెను.

౪. అల్లాయుద్దీనుతోడి వైరము.

దేవరాయఁడు క్షతగాత్రుఁడై యపాయకర స్థితిలో నుండుట భామినీరాజు కని, విద్యానగర కోశాగారమునుండి విశేషముగ ధనములాగుటకును నటులానిచో నగరమునఁగల సైన్యమును జాలవఱకు నాశముగావించుటకును నది తగినసమయమని తలఁచి తత్క్షణమే తన కేడు లక్షలవరహాలీయవలసినదనియు, లేకున్న నగరము ధ్వంసమొనర్చెదననియు రాయనికిఁ జెప్పెను. దేవరాయఁడు తీవ్రతమాఘాతమునకు వశుఁడయ్యు నించుకైన వెనుదీయక, సుల్తానునియుత్తరముఁదీర్చ నిరాకరించి, యాతని దర్పోద్ధతిరుచితమగువిధమున ధిక్కారపూర్వకమగు ప్రత్యుత్తరమంపుచు, యుద్ధమునకు సంసిద్ధుఁడయి యుండెను. అనంతరము రాయచూరుదుర్గమునొద్ద నుభయసేనలును డీకొనెననియు, రెండునెలలలో మూఁడుయుద్ధములు జరిగెననియు, నికమీఁద విద్యానగరమునకుఁ గీడుగల్గింపనిచో నేటేటఁ గప్పముంబంపుటకు దేవరాయఁ డంగీకరించెననియు, నానియమానుసార మిరువైపులవారికిని సంధి పొసఁగెననియు, ఫెరిష్టా వ్రాయుచున్నాఁడు. ఇందుచే సుల్తానునకు దేవరాయఁడు లోఁబడినటుల సిద్ధము; కాని యీ దండయాత్రనుగూర్చి సమక్షముచూచిన 'అబ్దురజాక్' ఇట్లు వ్రాసెను.

“విద్యానగరమున దేవరాయని నాశని నుంచి తేశ్వరులను మహాత్ములను హత్యగావించుటకై జరిగిన ప్రయత్నమును గూర్చియు, వంద సేనానులు పెక్కుమంది నిహతులగుటను గురించియు, కలుబరిగి రాజ్యపాలకుండగు సుల్తాన్ అల్లాఉద్దీన్ అహమ్మద్ షాని, తన సైన్యము, నాలు ప్రుతుకు మించినదానను లభించెనని సంతసించి, తోడనే దోపులక్షలవరా అంపవలసినదనియు, లేనిచో విద్యానగర రాజ్యమును భస్మము చేసెదననియు; హింటదావుల ముసేడ రూపుమాపెదననియుం దెలిపెను. సుల్తానుని గర్వోక్తులకు రాయలు కోపోద్రిక్తుడై యహమ్మద్ ముఖమునసే యహమ్మన్ నగరరాజ్యమును నాశనమొనర్చి నా వేటకాండ్రకొసంగెద’నని పలికి, రాయబారిని బహిష్కరించెను. ఉభయ సైన్యములును హొలిమేరల యందుం గలిసికొని పోరాడి దేశమును పాడొనర్చినవి. విద్యానగర సామ్రాజ్య సర్వసేనాని (ధనునాయకుడు) కలుబరిగిరాజ్యమునకుంబడిన ముఖ్యులగు సైనికులను జీవగ్రాహులనుగంగొని, విజయలక్ష్మితో విద్యానగరమునకు మరలివచ్చెన

ఈవాక్యములవలన దేవరాయనికే విజయము కలిగినట్లు వ్యక్తమగుచున్నది. ఖామిసీరాజ్యపు సేనలో నున్న ముఖ్యులను గొన్నిటిని హిందువులాక్రమించుకొనగా నానాసనములనుండి యల్లాయుద్దీనువారిని నిర్జించి, స్త్రీలను-శిశువులను-నిర్దాక్షిణ్యముగ వధించెననియు, సేతు

పై విద్యానగరవీరులు చెలరేఁగి, యాతని నేవిధముననైన సమయింపఁబ్రయత్నింప, పాదుషా యది తెలిసి కలుబరిగి నుండి పాఱిపోయి, దానికుత్తరమున నూఱుమైళ్ళ దూరముననున్న బెడందకోటను రాజధానిగఁ జేసికొనెననియు, నాంగ్లచరిత్రకారులు నుడువుచున్నారు.

౧. విదేశీయ విమర్శకులు.

రెండవ దేవరాయని కాలమున నిద్దఱు విదేశీయ విమర్శకు లాతనిసామ్రాజ్యముఁ జూడవచ్చిరి. ఇందుఁ బ్రథముఁడు ౧౪౨౦ వ సంవత్సరమున విచ్చేసిన నికోలో డెయికొంటియను నిటలీదేశస్థుఁడు. ద్వితీయుఁ డీవఱకే మనకుఁబరిచయుఁడైన 'కమాలుద్దీన్ అబ్దుర్ రజాక్' అను తురుష్కరాయబారి. ఈ యిరువురును విద్యానగర ప్రాభవవైభవాదులనుగూర్చి చక్కఁగ వివరించియున్నారు. అందలిముఖ్యాంశములు విద్యానగర జీర్ణభాగములను వర్ణించుటకుముందు సంగ్రహముగఁ దెలుపఁబడును. ఈ విమర్శకులలో నికోలో డెయికొంటి దివాలాతీయువారియాస్తి ఋణదాతలకుఁ జెందెడువిధమును సహగమనాచార విధానమును, మరణదండన మున్నగు విషయములనుగుఱించియు వ్యక్తపఱిచెను. అందు సంవత్సరాది దీపావళి కామదహనము నీపర్వత్రయము నాతఁడు చక్కఁగ వర్ణించియున్నాఁడు. రెండవవాఁడైన యబ్దుర్ రజాకు పారసీకదేశ వాస్తవ్యుఁడు. తన ప్రభుఁడగు 'షహారుఖు'ని యాదేశానుసారము హిందూస్థానమునకు

రాయబారముపూని, క్రీ. శ. ౧౪౪౧ (హిజరాశకము ౮౪౫)న సంవత్సరము జ్యేష్ఠమాసమున నొక పవిత్ర దినమున సముచితములగు కానుకలతోఁ బారసీకము నుండి హొర్మజురేవు విడిచి, దారిమధ్యమునఁ బెక్కు కడగండ్లకులోనై చివరకెట్లో కళ్ళికోట చేరికొని, రాజ సందర్శనార్థ మచ్చట నాఁగెను. ఈతఁ డీభారతభూమిని నడుగుపెట్టినది మొదలు తీదేశము విడిచిపోవునుక నిందలి వివిధభాగములను సందర్శించి, నాఁటి దేశపరిస్థితులు నాచారధర్మములు తా సంబంధముగనుఁగొనిన నానావిషయములు కనపరిభుక్తుల రాజ్యపాలనము మొదలగు వానిని యథాక్రమమున వర్ణించుచుఁ, బారసీకభాషలో నొక మహోత్తమమగు చరిత్రగ్రంథము వ్రాసెను. దాని పేరు

'మట్లా ఉస్సయిదేన్'

గ్రంథరాజమువలన విద్యానగరసామ్రాజ్యమున రెండవ దేవరాయని కాలమునాఁటి యనేకాపూర్వ విషయములు గ్రహింపవలగుచున్నది. ఆతఁ డందువివరించిన చరిత్రాంశములలో నీసందర్భమున నుచితములగు ముఖ్యవిషయములు మాత్రమే యిందు సంక్షేపించెదము.

౧. సామ్రాజ్య విస్తీర్ణము—ఒక్కొక్కమూలకు ప్రయాణమునల్పవలెనన్న మూఁడు నెలల కాలమునకుఁ దీసిని వైశాల్యముగల ప్రదేశము విద్యానగరసామ్రాజ్యము. మంగళూరు సింహళప్రాంతములు దాని దక్షిణపు మేరను సూచించు శుక్కెములు. ఉత్తరమునఁ గలుబరిగి

రాజ్యమువఱకు దీనివ్యాప్తి. ఏవంకఁజూచినను వేయి యోజనములదాఁక విస్తరించి యున్నట్లున్నది. పూర్వ పశ్చిమములయందు సముద్రములే దీనికిహద్దులు. తక్కి కోటకుకోటను సుప్రసిద్ధములైన మొాటపేర్లు మూఁడు మండలము విద్యానగర చక్రవర్తి యధీనములు. ఈ నౌకాశ్రయముల మూలమున ఖండాంతర మండలములతోఁ జక్కని వ్యాపార మీ సామ్రాజ్యమునకుఁగలదు. ఇంతటి విశాలప్రదేశ మంతయు వివిధవిధసస్య పరిశోభితము. సామ్రాజ్యమునందలి జనసంఖ్య గణనాతీతము. ఏజన సమూహముఁజూచినను ప్రజానముదాయముచేఁ గిటకిటలాడు చుండును.

౨. నౌకాశ్రయములు - తదధికారులు — విద్యానగర సామ్రాజ్యమునకుఁజెందిన సముద్రతీరము లన్నియు విశ్వసనీయులగు శుల్కాధికారులచేఁ బరిరక్షితములు. అన్యదేశపునావయే దేని తప్పిదారి తమ రేవులఁజేరుచో బాధ్యతగల యితరనావలవలెనే దానినిగూడ నిరపాయముగ సంరక్షించుట నౌకాశ్రయాధికారుల విధియగును. వెండియు నీయధికారు లాయాతీరములయందుఁబ్రోగగు వివిధవిధ వస్తుసంచయమును భద్రముగఁగాపాడి, వానిని యజమానుల కప్పగించువారు. విదేశములనుండి దిగుమతియగు సరకులలో విక్రయింపఁబడిన వస్తువుల వెలపై నూటికి రెండువంతున శుల్కముక్రింద గ్రహించుట దొరతనపు నియమ మయియున్నది.

3. సప్తప్రాకారములు— విద్యానగర మేడు కోటలచే నావృతమయిన దుర్గముగ నుండెను. ఈ సప్తప్రాకారములు దాటినఁగాని రాజమందిరము ప్రవేశించుటకుఁ గాదు. ఇందు మొదటికోట యున్న శిఖరాంతరమున వృత్తములగు గండశిలలచే వలయాకృతిని నిర్మింపఁబడియున్నది. దీనికి బలాఢ్యములగు సింహద్వారములు నాలుగుగలవు. అందు సుస్థిరక్షకులగు భటులు అహోరాత్రము లొక్కతెల్లగనులుగ్రి కావలికాయుచు, నాగంతుకులనుండి వాహ్నబకష్ణాఁ బ్రవేశపుల్కమును నోసమింపు వాడు. ఈ మొదటికోటయందలి ముంగిలినుండి దాని కభిముఖముగనున్న మూఁడవద్వారమువఱకుఁగల యంతరము రెండామడలు. మొదటి రెండు ప్రాకారముల నడుమ పుష్పోద్యానములు ఫలవృక్షములు బావులు నుండెను మనోజ్ఞములైన భవనములు గన్పట్టెను. ఈ ప్రాకారముల నడుమ నుత్తర దక్షిణద్వారముల మధ్యమున వనగజములను మచ్చికఁజేయుటకును మదేభముల సాధించుటకును ఏనుగుపిల్లలఁ బెంచుటకును ననువగు వసతులు కల్పింపఁబడినవి. మూఁడవకోట మొదలు ఏడవ ప్రాకారమువఱకు రాజమార్గముల కిరుపంకలఁ గ్రిక్కిరిసి యున్న గృహవాటికలు అంగడులు నారామములు వెలయును. ఏడవప్రాకారికి వెలుపల నేబదిగజముల పైశాల్యముగల విహారణరంగ మున్నది. ఈ కోటలోపలనే రాజసౌధములును సభారంగములును సుందర మందిర

ములును నొప్పారును. ఇంక సువిశాలములు సుమనోజ్ఞములు నైన నాల్గురాజమార్గములు లోఁతోఁటి కభిముఖముగ నగరివాకిటికెదురుగఁ గలిసికొనుచున్నవి.

౮. పాడలు - నర్తకము - నాణెములు—విద్యానగరమునందలి ప్రధానవీథులన్నియు మిగుల వెడల్పైనవి. అందిరుపక్కల నంగళ్ళును, వానిముందు పలురకముల సరకుల నుంచుకొనుటకై వర్తకులు నిర్మించుకొన్న చప్పడములును, నాచప్పరముల పురోభాగమున సుగంధద్రవ్యవిక్రేతయుఁ బుష్పలావికలయు వస్తుసంచయమును, వలయునంతస్థల మాక్రమించుకొనియున్నను, నడుమఁ బాదచారులు గుఱ్ఱపురౌతులు ఏనుఁగులు నందళములు నెడవిడకపోవునంత విశాలవంతములుగ నారాజమార్గము లొప్పారును. ఒక్కొక్కవాడ నొక్కొక్కరకపు సరకు మాత్రమే యమ్మఁబడును. ఇందమూల్యములైన రత్నములు ప్రవాళములు మేలుజాతిముత్తెములు వజ్రములు నడివీథులలో రాసులుపోసికొని, బహిరంగముగ విక్రయించుచుందురు. 'వరహా*' 'ప్రతాపము' 'పణము' అను త్రివిధములగు నిష్కములను 'తరము'లను వెండిటంకములును 'జత'లను రాగినాణెములును నిచ్చట చెల్లుబడి

* నాఁటినాణెములకు రమారమి క్రిందినిమూల్యము నుల్యమునఁదగును. జత. రెండుదమ్మిడీలు. తర మూఁడణా. పణము మూఁడణాలు. ప్రతాపము రూ. 1—14—0 వరా. రూ. 3—12—0 లు. వరాహమున నించుమించు నాల్గురూప్యములు.

వి ద్యా న గ రి



అంతఃపురపు ప్రహరి

యగును. ఇవెల్ల విద్యానగరరాజధానియందలి టంక సాలయందే ముద్రింపఁబడుచుండెను. మరియు పది లోకతరమునకును, సాలుతరము లోకవరాహమునకును, పదివరాహము లొక ప్రతాపమునకును, రెండుప్రతాపము లొకవరాహమునకు సమానము.

౨౫. పాతాళపుఁగొట్టులు — బంగారపు గట్టులు — రజితవిస్తృతనగర రాయలరాజ్యము ధనాఢ్యదేశముగఁ గనుఁ బ్రియమును గూర్చు క్రీడారామముగ నుండెనఁ దగును. విద్యానగర సామ్రాజ్యమునందలి పిన్నలు పెద్దలు నెల్లరు రత్నభూషణాద్యలంకారసంశోభితులుగ నుండిరఁట! రాయలధనాగారమునఁ బాతాళపుఁగొట్టు లెన్నియో యుండెను. వానిలో వెండి బంగారము గట్లు పోసియుంచుట యాచారముగనుండినది.

౨౬. నగరరక్షకులు — ఒక్క విద్యానగర సంరక్షణమునకు మాత్రమే పండ్రెండువేల భటులుండిరి. వీరి వేతనమునకై వేశ్యావాటికలనుండి దినమున కొలువందలవరాలు (౨౧౦౦౦ రూపాయలు) సుంకము వచ్చుచుండినది. రక్షకభటులు చాల మెలఁకువతో నగరముఁ గాపాడుచు, పుర వస్త్రప్రాకారముల నడుమ నెచ్చట నెప్పుడేమి నడచినను దక్షిణము నగరపాలకునకుఁ దెల్పుచు, నేరములుజరుగకుండఁ జూచుకొనుచుండిరి. ఏచోట నేపాటిసొమ్ముపోయినను, నాప్రాంతమునకు నియోగింపఁబడిన భటులు తమ చక్కనిపరిశోధనమువలన దానిఁ

గనికట్టి, బాగులేక యజమానునకా సొమ్ము చేర్పుచుండవలయును. లేనిచో దండవిధాయి విధించు నపరాధధన మచ్చుకొనవలసియుండుట భటులకువిధి.

౭. నగరపాలకుని కర్తవ్యము.— ఘన నాయకునిఁ గటకపాలుఁడనియు నగరపాలకుఁడనియు దళవాయియనియు దండనాధిపతియనియు నందురు. ఈతఁడే సర్వసేనానియు మంత్రియును. ఈతని యాస్థానమండపము టంకసాల కెదురుగా నుండును. ఇతఁడు దినదినము నియమితవేళ సభామందిరమునకరిగి, ప్రభుత్వోద్యోగులును చోపుదారులును బలసి కొలువ, నభియోగవిచారణలకుఁ గడంగును. అభియోక్త మండపప్రవేశ మొనర్చి, భక్తిభావపురస్సరముగ దండనాయకునకు సాగిలపడి లేచి, కొన్నయిడి, కృతాంజలిపుటుండయి, భయవినయములుదోఁప శిరము వంచి నిలుచుండును. తదుపరి దండనాధిపతి సముచితభంగి నపరాధవిచారణలుసల్పి తీర్పుచెప్పును. ఈతనితీర్పునకుఁ పైతీర్పు లేదు. ఇట్లు రాజకీయకార్యకలాపములు నిర్వర్తించుకొని, దండనాధిపతి కొలువుచాలించి, సభారంగమునుండి వెలువడును. వెంటనే మంగళరవంబు లెసంగును. సేవకులు వింతవింతవన్నెలుగల గొడుగుల నెడింటిసిఁబట్టి యధిపుని వెంబడింతురు. కొందఱు చామరములు వేయుచుందురు. చోపుదారు లిరుగడలఁ బరాకుఁదెల్పుచు ముందు నడతురు. వారి పురోభాగమున శంఖకాహళాది శోభనతూర్యములు మోయు

చుంచును. కటకసాలుఁ డింతటి వైభవముతో రాజమంది రమునఁ జేరునపుడు సప్తప్రాకారములు గడచును. ఒక్కొక ద్వారమున నొక్కొక్క ఛత్త్రమునంతునఁ జాలింపఁబడును. చివర దర్వాజయొక్కఁడుమాత్రమే నిరాడంబరవృత్తి నంతఃపురిఁ జొచ్చి, చక్రవర్తిసమ్ముఖమున నాఁటివృత్తాంతమునమస్తము నివేదించును. పిమ్మటఁ బ్రభునియాజ్ఞఁ జనఁదసి రాజనగరమునకు వెనుకనున్న నిజమందిరమునకుఁ దరలును.

౮. వేశ్యాజనసమాశ్రయము—నగర ప్రాములనడుమ నందంపు వేశ్యలవాడ లధికముగనుండెనను, టంకసాలసమీపమునందలి గణికాజన సమాశ్రయము మాత్రము, కడుంగడు రామణీయకముగ నుండెనఁట! ఆభాగమున వరుసలుదీర్చి సాలంకృతములుగ నిర్మింపఁబడిన హర్మ్యములు పుష్పలతాకుంజపరిశోభితములగు సౌధప్రాంగణములు సర్వజన హృదయాకర్షకములనియు, నామందిర పురోభాగములఁ జెలువొందు చంద్రకాంత శిలావేదికలపై సాయంసమయములయం దుపవసించెడు విలాసినుల యుటకసౌష్ఠవముఁగూర్చియు సౌందర్య విశేషములను గుఱించియు వర్ణించుట యశక్యమనియు, రజాక్ నుడివెను. అట్టివర్ణన కుపక్రమించుట మీఁదు మిక్కిలి తనమనశ్చాంచల్యమునకే కారణమని యాతఁడు వాక్రుచ్చెను.

౯. గజపోషణము—ఏనుఁగులవేట దేవరాయనికిఁ జాలఁ బ్రీతికరమగు నాటయయి యుండెఁగాఁబోలు.

నిరంతరము రాజు వన్యవారణ విహారప్రదేశములు చుట్టి, గజగ్రాహకులఁ గాలము వెదలించుచుండినయులు తోఁ చెకిన ఈ వన్యమదోత్కటములను మిగుల నేర్పున బంధింపఁగల చతురులగు మావటీం డ్రాతపకదమండిరి. రాయఁడు దీమాన్డమున సాధించిన పర్వతములఁబోలు మాతంగములు విద్యానగరమున వేలకొలఁదిగనుండినవి. అంత సమ్మత్తమములైన భద్రకుంజరములఁ గొన్నింటిని మాంత్రి మాపత్రిభుఁడు ప్రత్యేక గజశాలయందుంచి, వాని పోషణమున కుచితమగు వసతి నేలుగఁగల్పించియుండెను. మావటీం ద్రాలాగములను మిగుల హెచ్చరికతోఁ జెంపుచుండెడివారు. అనుదిన మఁదయాస్తమాన సమయాములయందు, కెండేసినుఁగులు భారముగల పాయసపు ముద్దలను నేతితో ముంచియెత్తి, యొక్కొక యేనుఁగునకును దినఁబెట్టుట, వారి నిత్యకృత్యములలో నత్యావశ్యకముగు నియమమయియుండెను. ఈయాహార మాయేనుంగుల నిమెచుట నే పచనము చేయుట వారికివిధి. అట్టిచో నందుఁ బదార్థములుపయోగించుటలో నేమాత్రము పొరపాటు జరిగినను కరులూరకొనక యాకింకరులఁ జంపదొరఁకొనునఁట. గజరక్షణమున నేభటుఁడైన నావంత ప్రమాదమున కెడమిచ్చినను రాయఁడు డాబంటునకుఁ గ్రూరశిక్ష విధింపక విడుచుచుండినవాఁడు కాఁడు. ఎవ్వఁడేని రాయనికాగ్రహము గల్గించునంతటి నేరముఁ గావించినచోఁ బ్రభుఁ డాయపరాధి నీమదవ్యాళముల పాలఁ

నోరియు నివారించుచుండెను. అది వానినిబట్టి నేలకుఁ ద్రొక్కి దంతములతోఁ గ్రుమ్మి తొండములతోఁ జీల్చి చమిరి వేయుచుండెనట. ఈ ప్రభేదములలో నొకటి దౌరాణతమువంటి తెల్లడియగు. మహానవమీ దినా జను నవరాత్రోత్సవపూర్వదినము ప్రభునిసన్నిధిఁ గాని పోస్ట్యము, శుభప్రాప్తికై ప్రభువు దానిని దర్శించుటయు సంభవమగుచుండెను.

౧౧. అంతఃపుర విశేషములు — రాణివాసాభ్యంతర మందిరములఁ బురుషప్రవేశమున కవకాశము లేకుండెను. పదేండ్లు యీడుదాటిన బాలుఁడు సయితమంతఃపురిఁ జూచుటకు వీలుండినదికాదు. రాయనికేడు వందలమంది భార్యలుగాక యుంపుడుకత్తెలును ప్రేమాస్పదలగు యువతులును నా యువరోధభవనమున నుండిరట. మఱియు దాసదాసీజనము లెందఱో యుండిరి. అంతఃపురస్త్రీజన మింతయున్నను నిర్వురు రాణులుగాని యుంపుడుకత్తెలుగాని యిద్దఱు యువతులుగాని రొుక గదిలో నివసించుచుండినది లేదట. ఒక్కొక్కరి యునికికిని బ్రత్యేక వసతు లేర్పడియుండినవి.

౧౨. శిల్పము — రజాకు కల్లికోటరాజగు 'సామూరి' మన్నన వడయలేదు. అతఁడచ్చట నాలుమాసములు కాలము గౌరవహీనముగు నిరుద్యోగవృత్తిలోఁ గడపి, యనంతరము విద్యానగరప్రభుని యాహ్వాన మందికొని, ౧౪౪౩వ సంవత్సరము మార్చి నెలలో నుంగ

షూరినుండి మొట్టదాఁకినిఁ బ్రయాణము సల్పుచు, విద్యానగర సామ్రాజ్యమునఁ దాఁజూచిన దేవనిలయములలో నుత్కృష్టములగు వానిని రెండింటిని వర్ణించి యున్నాఁడు. అందొకటి మంగళూరికి ముప్పదిమైళ్ల దూరమునను:డిన నాల్గుంతస్థులుగల కాంశ్యమయ దేవాలయము. ఇది పది గజముల చదరము నైదు గజముల యున్నతముఁగల్గి, ప్రపంచమునం దద్వితీయముగ నెలయుచుండెనని యాతఁడు వ్రాసెను. ఇందుఁ జివరయంతస్థున నిలువెత్తుగల స్వర్ణవిగ్రహ మొకటి యుండెననియు, నావిగ్రహములకుఁ బ్రకాశమానములైన కెంపులు నయనాకృతిని బొదుగఁబడి యుండెననియుఁ, గేవలము కంచుతోఁ జేయఁబడిన యీ దేవాలయమంతయు మిగుల రామణీయకమైన శిల్పకళలచేఁ జెలువారుచుండెననియు, నాతఁడు తెల్పుచున్నాఁడు. బేనూరి నగరమధ్యమున, నొకవిశాలమంజుల పుష్పోద్యానాంతరమునఁ జంద్రకాంత శిలామండప పూర్వకముగ నిర్మితమయి, యపూర్వ శిల్పవిన్యాసములచే సంశోభిల్లుచుండిన దైవమందిరము రెండవది. అఱువది యడుగుల వెడల్పును, తొంబది యడుగుల పొడవునుగల నాల్గేసి యంతస్థుల గోపురములు నాల్గు, ఈ యాలయమునకు నలుప్రక్కల నెలయునఁట. దాని మహోత్తర సౌందర్యగరిమ నభివర్ణించుట చాలఁగష్టమనియు, నా యాలయపు స్వాభావికస్థితి యున్నదున్నట్లు వర్ణించినను నతిశయోక్తి యగును

నిండను గుడికి బోవలసి వచ్చెననియు, రజాకు వ్రాసెను. ఆ నిలయము పురోభాగమునఁగల చంద్రకాంత శిలామండప మున రాళ్ళొకటితో నొకటి పొందించిన తీరు శ్లాఘ్యతర ముగ నుండెననియు, అట్టివాని నొండొంటితో సమర్చిన జాడ యేమాత్రము నగపడక మండపమంతయు నేకశిలా

యమను సంశయమునకు నయిత మనకొన

మీరాయముగల్గియుండెననియు నాతఁడు తెల్పెను. ఈమండప మధ్యమున నల్లరాళ్ళతో నొక దేవాలయము కట్టఁబడి యుండెననియు, నాలయకుడ్యములపై నొకటి దిగువ నొకటి మూఁడువరుసలుగఁ జెక్కఁబడిన మానవప్రతి మలనంటి యాకృతు లెంతటి సమర్థుఁడగు చిత్రకారుఁడైన బాగుతోనైనను గీయజాలఁడనియు, నాతఁడు నిర్వ చించెను.

౧౨. రాయబారుల సత్కారము—విజాతీయులును విమతస్థులునగు రాయబారులు దేశాంతరమునుండివచ్చి, యాస్థానమున రాయని సందర్శించునెడలఁ, గర్పూరతాంబూలాదులతో వారిని సత్కరించుట, సంస్థానపు మొదటి యాచారమయి యుండినది. ఆరాయబారులు విద్యానగరమునందుండఁదలఁచుచో వారు రాజధానియందుండు నంతకాలము సామ్రాజ్యగౌరవమునకుఁ దగినట్లు రాయబారుల గ్రాసవాసముల కనువేర్పఱచుట ప్రభుని ముఖ్యధర్మముగ నుండినవి. అబ్దుర్ రజాక్ తాను మొట్టమొదట చక్రవర్తిసందర్శనము చేసిన సందర్భమున,

నైదువందల పణములు — సుగంధద్రవ్యములు — నిరువది దీనారముల యెత్తు పచ్చకర్పూరము — రెండుకట్టల తమలపాకులు బంగరుపళ్లెరమున నునిచి యాతని కొసంగఁబడెనఁట. పిమ్మటఁ దాను రాజధానియందున్న దినములలో వారమునకు రెండుపర్యాయములు రాయని సందర్శనము చేయుచుండినట్లును, నాసందర్శనములలో నెల్లఁ బైవిధముగ సత్కారము తనకు జరిగినట్లును నాతఁడు తెల్పుచున్నాఁడు. రజాకు విద్యానగరమున వసించుచుండినయంతకాల మాతని దినవెచ్చమునకై యొకమేఁకయు నేయి—యొకమణుఁగు పంచదార — రెండుగోనెలు — నెనిమిదికోళ్ళు — రెండు వరాలు నను దినమాతని విడిదికిఁ బంపఁబడుచుండెనఁట. దేవరాయఁడు దయార్ద్రహృదయుఁడనియుఁ జాలని దారుఁడనియు, సుగుణములప్రుంజమనియు, గాంభీర్యదాక్షిణ్య సూచకములగు భాషణములను నెఱపు సదాత్తచిత్తుఁడనియు, రాజపరమేశ్వరుఁడనఁదగిన వ్యక్తియనియు రజాకు వర్ణించుచున్నాఁడు. అందుల కారాయ బారి నిదర్శనముల నెన్నింటినో చూపెను. ముఖ్యముగఁ జక్రవర్తి మహామ్మదీయులకు బద్ధవిద్వేషియయ్యు నా తెగకుఁ జెందిన తన మొదట నాకుఁడా నెందును గనివిని యెఱుంగనంతటి యనురాగప్రేమయే కనఁబఱిచెననియుఁ, దన దేశమునందలి యమరఖండము పి రాజు మొదలగు ప్రధాననగరవిశేషములఁగూర్చియు సుల్తానుని కుశలాదికములనుగుఱించియుఁ దఱుచుఁ బ్రశ్నించుచుండెననియు, నాతఁడు తెల్పెను.



రాజతులాభారము

విద్యానగరమున రజాకునకుఁ గల్గుచుండెను గౌరవాదరములఁగాంచి సైఁపనోపని, హోర్ముజునివాసులు కొందఱా తఁడు నిజముగ సుల్తానుషారూఖుని రాయబారికాఁడనియు వేషధారియనియుఁ బ్రకటించిరి. ఈవిషయములను దేవరాయఁడు ముఖ్యామాత్యునిమూలమున గ్రహించిన తరువాతను దఱుచు రాజమార్గమున నూరేఁగుతఱిని దానెదురగుచోఁ దోడనే మదావళమునాఁపి, రుచిరదరహాస చంద్రికలు ముఖమండలమున నటియింప, దయామృత దృష్టిఁగురియు వీక్షణముల నెఱపి, తన యోగక్షేమములను రాయఁడాకర్ణించుచుండెనని రజాకు తెల్పెను.

11. కఱవు-కప్పము.

సుల్తాను విద్యానగరమును దాఁకి తిరిగిపోయినప్పుడును, మఱుసటి సంవత్సరమునను, కలుబరిగెయందుఁ గఱవు పీడఁబెట్టి ప్రజల నలయించెనని, ఫెరిష్టా వ్రాయుచున్నాఁడు. దేవరాయఁడు భామినీరాజుల కైదుసంవత్సరముల కప్పమీయవలసియుండియు, నీయక తిరస్కరించినందున, నల్లాయుద్దీను తన సోదరుఁడగు మహమ్మదుఖానుని బలాఢ్యమగు సేనతోఁ విద్యానగరముపైకిఁ బంపెననియు, మహమ్మదుఖానుని సైన్యములు రాష్ట్రమున ఘాతుకకర్మముల నెన్నింటినో యొనర్చెననియు, నందుచే రాయఁడాతనికి రెండువందలమంది బానిసలను-ఏనుంగులను-విశేషధనమును-నిచ్చుటకియ్యకొని సంధిగావించుకొనెననియు, ఫెరిష్టా తెల్పుచున్నాఁడు. ఈతఁడు [illegible]

సంవత్సరము విద్యానగరమునకును గుల్బర్గాకును యుద్ధము పొసఁగెనని సూచించె నేకాని, తత్పూర్వము ౧౩౮ లోన సంవత్సరమునుండి యెంతవఱకు దాదాపు పదునారేండ్లకాలము విద్యానగర వ్యవహారములను గూర్చి యొక్కటి యును వ్రాయక మౌనముద్ర వహించెను.

12. క్షత్రియసామ్రాజ్యవృద్ధి.

౧. పరాక్రమస్ఫూర్తి: దేవరాయఁడు లక్షల కొలఁది వీరులకు వేతనములనొసఁగి, వారలను సంరక్షించుచుండెను. నాలుగువేలకుఁదక్కువగాని తురకవరు లెప్పుడు నితనికడ సిద్ధముగనుండిరి. చివరకీ సేన యేఁడులక్షల వఱకుఁ బెరిఁగినది. పంటమోలారెడ్డియుఁ దెనుఁగురాయఁడును సామంతులుగనుండ నీతఁడు వినుకొండ, కొండవీటిరాజ్యములను గెలిచి, రెడ్డిరాజులను బద్మనాయకవీరులను దనకంకితులనుగ నొనర్చుకొనెను. ప్రబలప్రతాపాఢ్యులగు రాజులు పెక్కం డ్రీప్రభువునకు శత్రువులగుటచేఁ జిరకాలమీతఁడు రణకేళియందే కడపి, యపారసేనా మహార్ణవమును సంక్షుభితమొనర్చుచుఁ బరరాష్ట్రపతులకు సింహస్వప్నముగనుండెను. కన్యాకుబ్జ కాంభోజ నేపాళ దేశముల ప్రభువు లీచక్రవర్తి కనుసన్నలలో మెలఁగుచుండిరి. క్విలన్ (తిరువాంకూరురాష్ట్రములోని మంచివర్తకస్థలము), సింహళము, పులికాట (పూర్వతీరమున నిప్పటి చెన్నపురికి సమీపముననుండిన నౌకాశ్రయస్థానము), తానేశ్వరము (ఢిల్లీనగరమున కుత్తరమున

యమునకును నర్మదకును మధ్యభాగమునఁ బ్రసిద్ధి నొందినది) మొదలగు రాష్ట్రపాలకులు, విద్యానగర సింహాసనమున కంకితులగుట కీరాజసింహుని యద్వితీయమగు పరాక్రమస్ఫూర్తియే కారణము.

2. శాసనవిశేషములు—"దేవరాయుఁడు యుద్ధముచేయుఁగా కన్యాకుబ్జదేశజులు ధైర్యముఁ దొలఁగిరి. కొంకణులు భీతిల్లిరి. తురుష్కులు కళావిహీనులైరి. కళింగులు విఱిఁగిరి. ఆంధ్రులు పరిసరపర్వతములకుఁబాఱిరి. అంగ వంగ కాంభోజ నేపాళ ప్రభువులాతనికి ఛత్రచామరములఁబట్టు కింకరులైరి. అంగవంగ కళింగ దేశాధిపులెల్లరు చివరకు నాతని బాహుబలము పైననే యాధారపడిరి." అని పెక్కుశాసనములు స్పష్టపఱచుచున్నవి.

3. కోశవృద్ధి—నిరంతరమిట్లు సమరార్జనమునఁ గ్రుంకులిడుచున్నను సుఖానుభవముమాత్ర మీప్రభుఁడు కోల్పోవలేదు. అంతఃపుర సౌధముల యలంకరణమునకును, రాణివాసస్త్రీల యమూల్యములగు వస్త్రాభరణాదికములకును, నీతఁడువినియోగించుచుండిన ద్రవ్య మపారము. సైన్యాభివృద్ధికై ధనము వెచ్చించినట్లే ప్రజాసౌఖ్యమునకుఁగూడ నిష్పపతనము ధనరాసులను విరివిగఁ గ్రుమ్మరించుచుండెను. ఇఁక నీతఁడొనర్చిన దానములకు లెక్కలేదు. ధనమిన్నివిధముల వెచ్చించినను నీ ఖజాని 266 కోట్లకు మించినదొక్కటే బొక్కసమున

నిలుపయుంచెను. పైఁగా రత్నములో యగణితములు. క్విలన్ సింహళము పులికోట మున్నగు దేశముల రాజులు కృష్ణ రీతిని జక్రవర్తిగ నంగీకరించి యేఁటేటఁ గప్పములంపుచు, నీ రాజేంద్రుని యాదేశములను శిరసావహించుచుండిరి.

౮. సామ్రాజ్య భాగములు.—విద్యానగర సామ్రాజ్యము, అరగడ-గోవాంగుత్తి-ముంగళూరు-బర్సూరు-తెరకనుంబి-అర్కాడు ననుమహాఖండములుగ విభజింపఁబడి, సమర్థులగు ప్రతినిధులపాలనమున నుంచఁబడియుండెను. ఇందుఁ గొన్నిటికి రాజేంద్రునిసోదరులే పాలకులుగ నుండిరని తెలిసెడిని.

13. సాహిత్యవిజ్ఞానము.

దేవరాయఁ డాంధ్రకవులను గాఢాభిమానమున నాదరించి యుచితరీతిని సత్కరించుచుండెను. ఈతనియాస్థానమునఁ బేరుగాంచిన విద్వాంసుఁ డరుణగిరినాథుఁడు. ఈతఁడు యోగానందప్రహసనాది గ్రంథములు రచించియు, వాదప్రౌఢిమ నద్వితీయుఁడయి వెలసియు, డిండిమమునార్జించి 'డిండిమకవిసార్వభౌమ' బిరుదముఁ బొందియుండెను. రాజసన్మానము గోరి వచ్చెడు పండితులందఱితోడ నీడిండిమకవి వాగ్యుద్ధమున కుపక్రమించి, తన వాక్ప్రత్యుత్పత్తిచేఁ బ్రతివాదుల నోడించిపంపుచు, మిగుల విఱ్ఱవీఁగుచుండెను. అట్టి సందర్భమున సకలవిద్యా సనాథుఁడను - కవికుల నాథుఁడను-

సరి శ్రీనాథుఁడు విద్యానగరమునకు రాఁ దటస్థించెను. రాయఁడు సింహాసనమధిష్ఠింప నాతఁ డిట్లు నుడివెనఁట.

సీ. వరరాజ్యగిరిదుర్గ♦పరవైభవ శ్రీలఁ
  గొనకొని కడునొప్పు♦కొండవీడు
పరిపంథిరాజన్య♦బలములఁ బంధించు
  కొమరుమించిన ప్రోలు♦కొండవీడు
ముగురురాజులకును♦మోహరంబుకుఁ బ్రధాను
  గుఱుతైన యుతిశాద్రి♦కొండవీడు
చటులవిక్రమకళా♦సాహసంబొనరించు
  కుటిలాత్ములకుఁ గాదు♦కొండవీడు.

జవనఘోటక సామంత♦సరస వీర
భటనటానేక హాటక♦ప్రకటగంధ
సింధురారావ మోహన♦శ్రీలఁ దనరు
కూర్మి నమరావతికిఁ దోడు♦కొండవీడు.

తదుపరి డిండిమకవిసార్వభౌమునకును శ్రీనాథునకును సాహిత్యచర్చ జరిగినది. ఆ యుద్దండవివాదమున పండితకవినాథుండగు శ్రీనాథుఁడు గెలిచెను. ప్రౌఢదేవరాయఁడు శ్రీనాథుని పాండిత్యగరిమకు మిగుల హర్షించి, యాతనికిఁ గనకముత్యాలశాలయందు నిండుకొల్వునఁ గనకాభిషేకముఁ గావించి, కవిసార్వభౌమ బిరుదమొసఁగి సత్కరించెను. శ్రీనాథుఁ డీ విజయస్ఫూర్తికై యరుణగిరినాథుని కంచుఢక్కఁ బగులఁగొట్టించెనఁట. ఈ కవిసార్వభౌముఁడు సర్వజ్ఞ సింగమభూపాలుని సభకు వెళ్ళుచు, సరస్వతి నిట్లు ధ్యానించెను.

సీ. దీనార టంకాల దీర్థమాడించితి
 దక్షిణాధీశు ముత్యాలశాల
పలుకుఁదోడై తాంధ్రభాషా మహాకావ్య
 నైషధగ్రంథ సందర్భమునకు
బగులఁగొట్టించి సముద్భట వివాదప్రౌఢి
 గౌడడిండిమభట్టు కంచుఢక్క
చంద్రభూషకక్రియాశక్తిరాయలయొద్దఁ
 బాదుకొల్పితి సార్వభౌమబిరుద

గీ. ఎటుల మెప్పించెదో నన్ను నింక మీఁద
రావుసింగమహీపాల ధీరపాల,
నిండుకొలువున నెలకొని యుండి నీవు
సకలసద్గుణనికురంబ! శారదాంబ!

ప్రౌఢదేవరాయభూపాలుఁడు సుకవిచంద్రులనిట్లు పోషించి, యాంధ్రసాహిత్యవిజ్ఞానము నంతయును వర్ధిల్లఁ జేయుట కాతనికులగురుఁడగు శ్రీచంద్రభూషక్రియాశక్తి యొడయలు మిక్కిలి సహకారిగనుండెనని తెలిసెడిని.

14. రాయని యోగ్యత - చరిత్రకారుల మతము.*

౧. రాయని ధైర్యౌదార్యములు — దేవరాయనికిఁ గల 'గజబేంటకార' యను బిరుదమువలనను, దక్షిణ శాసనాధారములవలనను, నీతఁడు లక్ష్యసమన్వితుఁడును — ధైర్యశాలియు — నగు యోధుఁడని తెలియుచున్నది. అసహాయదశలో సోదరుఁడు తన్నెదుర్కొనిన నపుడు నీరాజేంద్రుని మనస్థైర్యము వ్యక్తమైనది. దేవ

* The never to be forgotton Empire.

రాయని సోదరుడా తనికి జెనికిన సందర్భమునసే, గుల్బర్గా యందు సుల్తానుని సోదరుడగు ఖానుడు సుల్తాను నెదిరించి రాయని సోదరుడు పొందినఫలమే పొందెను. దేవ రాయని సైన్యాధిపతుల బలపరాక్రమము లన్యరాజుల గర్వమడంచి సామ్రాజ్యకీర్తిని సభివృద్ధి నొందింపగల్గి నవి. ఈ పారిశచందము(?)గను చేసినదానము లీతని సామ్రా జ్యము నందంతటను ముఖ్యముగ మధురకుమిగుల దక్షిణ భాగమునను నోర్తత్రిలింగముల యుత్తరప్రాంతముల యందును నగపడుచున్నవి.

౨. కప్పములగాథ — విద్యానగరరాజులు కలు బరిగి సుల్తానులకు కప్పము లిచ్చుచుండిరని వ్రాసిన ఫెరిస్తావ్రాతకును, నాటిప్రాంతమున్నట్లు చక్కగ విచా రించి గ్రహించివ్రాసిన, యబ్దుల్ రజాక్ న్యూనిజ్ పెయిస్ చరిత్రకారుల వ్రాతలకును, సంబంధమే లేదు; కనుక మొదటిది కేవల మూహాకల్పితమును నిరాధార మునయి యున్నది. భామినీసుల్తానులు యుద్ధము చేయుట సంభవించినప్పుడెల్ల, కప్పము లడిగియుండినను బలవంతులగు విద్యానగర ప్రభువు లంగీకరించియుండ రనుటకల్ల. విద్యానగరపాలకులు భామినీసుల్తానుల కేడు లక్షలవరహాలు కప్పముక్రింద చెల్లించియున్నట్లు ఫెరిస్తా తెల్పియున్నాడు. పరమదరిద్రులైన భామినీసుల్తాను లకును మహాధనాఢ్యులగు విద్యానగరచక్రవర్తులకును పోల్చిచూచినప్పుడు, వారెట్టికప్పమునైన భామినీసుల్తా

నుల కిచ్చియుండిరనుట తృణీకరింపఁబడగిన విషయము. కృష్ణానది మొదలు కన్యాకుమారి వఱకును, తూర్పుసముద్రమునుండి పడమటి సముద్రమువఱకును విస్తరించియున్న మహాసామ్రాజ్య మొక యల్పరాజ్యమునకుఁ గప్పము చెల్లించుచుండెననుటలో నర్థము లేదు. భారతప్రపంచమున బహుదూరముననున్న రాష్ట్రపాలకులు, విద్యానగరచక్రవర్తులకుఁ గప్పములు చెల్లించుచుండిరని నిర్వచించుటకు శాసనాధారములను, న్యూనిజ్ వ్రాఁతలు ధ్రువపఱుచుచున్నవి. రెండవ దేవరాయఁడు తన పొరుగుననున్న భామినీరాజ్యము నడఁచియుండిననేతప్ప, పరరాజులనుండి కప్పముఁగొనుట యాతనికి సుసాధ్యము గాదు. రాయఁడు తా నితరరాజులనుండి కప్పములు గ్రహించుట కపరిమితసేనాబలముఁ గలిగియుండుటయు కాక, యాతఁడు తనకును పొరుగురాజులగు భామినీసుల్తానులకును బొసఁగినయుద్ధములందు శత్రువుల కజేయుఁడై యుండియుండవలయును. హిందువులు జయముపొందినప్పుడెల్లను ఫెరిస్తా భామినీసుల్తానులకు విద్యానగరపాలకులు కప్పములు చెల్లించెడికథయే యెత్తుకొనుచున్నాఁడు. ఒకవేళ ఫెరిస్తా వ్రాసినట్లు భామినీసుల్తానులే జయసిద్ధిని బొందియుండిరేని, సంధినియమములన్నియు వేఱువిధముగ నుండెడివి. మహమ్మదీయులు విజయోపేతులై యుండినచో, సత్యశోధనధురంధరులగు సాముసరి తూనులు విద్యానగరపాలకులిచ్చిన దొమ్ములక్కులవరహాలు

పోయినచో తృప్తినొందియుండుననుట సత్యమునకు భిన్నము. తనరాజ్యమునకు పొరుగుననుండి బలాఢ్యమైన హిందూరా-జ్యము ఒకటియుండుటకిష్టపడని బహమనీసుల్తానులు కొన్నిటికిని బహిరంగకారణము లేకయే హిందూరాజ్యము పైదండయాత్రలు చేయుచుండిరి, హిందూరాజులు బహమనీసుల్తానులకుఁ గప్పములు చెల్లించియుండినచో; కాని సందర్భములందుఁ లేదు. అపారమైన హిందూసైన్యము నెదిరింపలేక, బహమనీసుల్తానులు నేటికాలమునఁ బరాజయమొందినవి కొన్ని యుద్ధములు సాక్ష్యమిచ్చుచున్నవి. నాటికి సంగ్రామ పరిస్థితులలో శత్రువుచే నపజయము పొందుట సాధారణ రాజ్యమునకు గొప్పయవమానముగ నుండెను. అప్పటి హిందూ సర్వస్వము విజయశాలిహస్తమునఁ జిక్కుటయే కాక, యూరోపునఁ గ్రొత్తగ వచ్చిన వారివలె, పాశ్చాత్యులకు ప్రతిఘటన లేకపోయెను. భామనీసుల్తానులు లెక్కలేనన్ని దండయాత్రలు చేసిరని, విద్యానగరము పై దండయాత్రలు ముగిసిన కారణము దేవరాయల దక్షిణ దిగ్విజయములే, నానా రాజ్యములు సర్వస్వము నిక్కినేయునట్లు వ్యూహము, నిరంతర యుద్ధములకు సిద్ధపరచియుండిన మహమ్మదీయుల ప్రయత్నము తనరాజ్యములోఁ జేర్చికొనియుండకపోవుట యథార్థ విషయము.

౧౫. నిర్యాణతిథి.

రెండవ దేవరాయలు ౧౪౪౬ వ సంవత్సరమున మరణించెనని సూవెల్ వ్రాయుచున్నాడు; ఆ సంవత్సర

మునకును దానికిఁబిమ్మట మల్లికార్జునుఁడు రాజ్యముచేయు చుండినట్లు తెల్పెదు ౧౪౪౭ వ సంవత్సరమునకును నడుమను, నెవ్వరు రాజ్యముచేసిరో తెలిసికొనుట కెట్టియాధారమును లేదు. ఈప్రభుఁడు ౧౪౪౬ వ యేఁట మేనెల ౨౪వ తేది స్వర్గస్థుఁడయ్యెనని కొందఱు వ్రాయుచున్నారు. అందులకు నాధారము లగపడదు.

16 తరువాతి రాజులు

ప్రౌఢదేవరాయని యనంతరము సాళువ వంశ రాజులచరిత్రయంత స్వారస్యమైనదికాదు. అతని తరువాత నతని కుమారులలో మల్లికార్జునుఁడు ౧౪౬౫ వఱకును, విరూపాక్షరాయఁడు ౧౪౮౫ వఱకును రాజ్యమేలిరి. మల్లికార్జునుఁడు యుద్ధప్రసక్తినిఁ బూర్తిగమాని సామ్రా-జ్యభాగములఁ గొన్నింటినిఁ గోల్పోయెను. రెండవ వాఁడు కేవలము భోగలాలసుఁడై రాజ్యవ్యవహారములఁ గాఁబట్టకుండెను. ఇతని కుమారులలోఁ బ్రథముఁడగు రాజశేఖరరాయఁడు జనకునిఁజంపి తాను రాజయ్యెను. రాజశేఖరరాయని తమ్ముఁడగు రెండవప్రౌఢదేవరాయఁడు సోదరుని హత్యయొనర్చి సింహాసనముఁ గొనెను. చంద్రగిరి నాథుఁడగు సాళువ నృసింహరాజు తుళువ నరసరాజు సాయమున రెండవ ప్రౌఢదేవరాయనిఁ దఱిమి విద్యానగర సామ్రాజ్యము నాక్రమించెను.

ఇది ప్రథమ భాగము.

విద్యానగర చరిత్రము.

అనగా

విజయనగర మహాసామ్రాజ్య చరిత్రము.

—(o)—

మ॥ [illegible]
[illegible]
[illegible] శ్రీకృష్ణరా
యలనాటి [illegible] యాంధ్రప్రపంచమునకా.

రామాయణ యుగమునుండి తళ్లికోట యుద్ధాంతము వఱకు నడచిన కిష్కింధ అనెగొంది విజయనగర మహాసామ్రాజ్యముల చరిత్రములును, మహావిద్యాపీఠముల [illegible] ప్రత్యేక శిలశాసనము [illegible] సంగ్రహముగ సుమనోజ్ఞముగ [illegible] వ్రాయబడినవి. సాక్షాత్ యాత్రికులకు మార్గదర్శకములగు 2 దేశపటములు 34 హాఫ్టోను చిత్రములు నిందు వెలయును. శ్రీకృష్ణదేవరాయని స్మృతి చిహ్నమగు మహాసామ్రాజ్య చరిత్రము [illegible]టచే, నాటని విహారరంగమైన యాంధ్రప్రపంచమునందలి ప్రతియొక్క స్త్రీ పురుషులుగాని పఠింపదగిన యత్యుత్తమ గ్రంథము.

వెల – రెండు రూపాయలు మాత్రము.

విలాసము: మేనేజరు, విజ్ఞానవల్లి గ్రంథమాల, అనంతపురము.